

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం f: fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 30, పేజీలు : 12 వెల : 6.50


**దేశంలో నిరుద్యోగం 7.45%కి పెరుగుదల**

**గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం, 36 మంది సజీవ దహనం**

5లో

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హబ్‌లు

- ఆస్పత్రులు ఏర్పాటుచేస్తే ఐదెకరాల స్థలం
- ప్రత్యేక వైద్యులకు స్థిర నివాసం
- ఆస్పత్రుల నిర్వహణకు ప్రత్యేకాధికారులు
- అందరికి అందుబాటులో వైద్యం: సిఎం జగన్



**విజయవాడ, మార్చి1, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అత్యాధునిక వైద్య, ఆరోగ్యసేవలు అందుబాటులోకి తీసుకుని రావడానికి ప్రతి జిల్లా కేంద్రంలోను, నగరాల్లో కచ్చితంగా ఒక హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. హబ్‌ల పరిధిలో సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రులు నిర్మించడానికి ముందుకువచ్చే వారికి ప్రభుత్వం అయిదు ఎకరాల స్థలాన్ని కేటాయిస్తుంది. సామాన్యులు, మధ్యతరగతి వర్గాలకు వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంది.

పొరుగు రాష్ట్రాల్లో ఉన్న ఆధ్యానిక ఆస్పత్రులన్నింటిని స్థానికంగా అందుబాటులోకి తీసుకుని వస్తామని సీఎం జగన్ స్పష్టం చేసారు. సూపర్ స్పెషాలిటీలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. గ్రామ వార్డుల నుంచి నగరాల వరకు ప్రతి కుటుంబానికి అత్యంత సమీపంలోవైద్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు చెపట్టారు. రాష్ట్రంలో హెల్త్ హబ్స్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చేందుకు వీలుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఎప్పటికప్పుడు అధికారులకు కీలకాదేశాలు జారీ చేస్తున్నారు. హెల్త్ హబ్‌లో ఆధునీక వైద్యశాలలు ఏర్పాటు చేసేవారికి స్థల వసతి కల్పించే విషయంలోను ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని అధికారులకు సూచనలు జారీ చేస్తున్నారు.

ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వైద్యసేవలను అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుంచి బోధనాస్పత్రి వరకు అనేక ఆధునీకసేవలను అందుబాటులోకి తీసుకుని వస్తోందన్నారు. ప్రైవేటు, కార్పోరేట్ ఆస్పత్రుల్లోలేని ఆధునిక వైద్య సదుపాయాలు, సాంకేతికంశాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. ఆస్పత్రుల నిర్వాహణ కోసం ప్రత్యేక అధికారులను నియమించామన్నారు, ఆస్పత్రుల కార్యనిర్వాహణ విషయంలో లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకున్నందు వలన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. ఏ విషయంలోను అవినీతి, అవకతవకలకు తావులేకుండా ప్రయోజనకరమైన రీతిలో రోగులకు వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రత్యేక అధికారులు బిల్డింగ్ సర్వీసులు, ఫెసిలిటి మేనేజ్‌మెంటు సర్వీసులు, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ సేవలను నిర్వహించాల్సి వుంటుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు నుంచి బోధనాస్పత్రుల వరకు ఆస్పత్రుల నిర్వాహణ కోసం అధికారులను నియమించేందుకు అనుమతినిచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఉత్తమ నిర్వాహణ పద్ధతులకు అనుగుణంగా కొత్తగా నిర్మిస్తోన్న ఆస్పత్రులు, బోధనాస్పత్రుల నిర్మాణాలు ఉండాలని అధికారులను ఆదేశించారు, ఆస్పత్రుల్లో బెడ్ల నిర్వహణ, బాత్రూమ్‌ల నిర్వహణ, పరిశుభ్రత విషయంలో అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. రోగులకు అందించే ఆహారంలో నాణ్యతతో పాటుగా, పోషక విలువలుండాలన్నారు. ఈ విషయంలో ఏ మాత్రం పారదర్శకత లోపించినా బాధ్యులపై కఠిన చర్యలుంటాయని తెలిపారు. అలాగే రోగుల విషయంలోగాని, ఇతరుల విషయంలోగాని ఆస్పత్రుల్లో రిసెప్షన్ విధానం ఉండాలన్నారు. అత్యుత్తమ నిర్వాహణ పద్ధతులను ప్రభుత్వాస్పత్రుల్లో పెట్టాలన్నారు. హెల్త్ కార్డుల్లో సంబంధిత వ్యక్తి ఆరోగ్య వివరాలన్ని కుడా క్యూఆర్‌కోడ్ చేయాలని సూచించారు. పరీక్షలు, వాటి ఫలితాలు చేయించుకుంటున్న చికిత్సలు వినియోగిస్తున్న మందులు, ఇలా ప్రతి వివరాలను ఆ వ్యక్తి డేటాలో భద్రపర్చాలన్నారు, రాష్ట్రంలో కరోనా థర్డ్‌వేవ్ వచ్చినా తట్టుకునే దిశలో అన్ని చర్యలను చేపడుతున్నట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం

≫2

## పెళ్లి కాదందని పొడిచి చంపాడు

### కాకినాడ యువతిపై బెంగళూరులో కత్తితో దాడి

### 16 సార్లు పొడిచిన 'సహోద్యోగి'

### ఆసుపత్రికి తరలిస్తుండగా యువతి మృతి



హత్యకు గురైన లీలా పవిత్ర (ఫైల్)



దివాకర్ (ఫైల్)

**బెంగళూరు, మార్చి 1:** కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి లీలా పవిత్ర (28) దారుణ హత్యకు గురయింది. తనను దూరం పెట్టి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధం అయిందన్న కోపంతో ఆమె ప్రియుడు అత్యంత కిరాతకంగా ఆమెను పొడిచి చంపేశాడు. బెంగళూరు నగరంలోని జీవనబీమా నగర పోలీసు స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి 7.45 గంటలకు ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. లీలాపవిత్ర స్వస్థలం కాకినాడ. ఉద్యోగ నిమిత్తం బెంగళూరు వెళ్లి దొమ్మ్లూర్‌లోని ఒక ప్రైవేటు ల్యాబ్‌లో పనిచేస్తోంది. అదే లేబ్‌లోపనిచేస్తున్న శ్రీకాకుళం జిల్లాకుచెందిన దివాకర్ అనే వ్యక్తితోఏర్పడిన పరిచయం ప్రేమకు దారితీసింది. ఐదేళ్లుగా వీరిద్దరూ ప్రేమించుకుంటున్నారు. వీరి బంధం గురించి లీలా తన ఇంట్లో వారికి చెపితే పెళ్లికి అంగీకరించలేదు.

≫2

## మళ్లీ భగ్గుమన్న గ్యాస్

### ఇళ్లకు రూ. 50, వాణిజ్యావసరాలకు రూ. 350.50 పెంపు



**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశంలోని చమురు కంపెనీలు సామాన్యుల నెత్తిన గ్యాస్ భారాన్ని మరోసారి పెంచాయి. మార్చి నెల మొదటి తారీఖున చమురు కంపెనీలు గృహ వినియోగదారులు వాడే ఎల్‌పిజి సిలిండర్‌పై రూ.50ని పెంచాయి. దీనికి తోడు వ్యాపారులు వినియోగించే కమర్షియల్ సిలిండర్ ధరలను కూడా రూ.350.50ను పెంచుతున్నట్లు చమురు కంపెనీలు ప్రకటించాయి. 2023 ప్రారంభంలో జనవరి నెలలో కమర్షియల్ సిలిండర్ల ధరను రూ.25 పెంచిన విషయం విదితమే. తాజా పెంపు తర్వాత గృహ వినియోగదారులు ఉపయో గించే 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్ల ధరలు ఢిల్లీలో రూ.1,103, ముంబైలో రూ.1,102.5, కోల్‌కతాలో రూ.1,129, చెన్నైలో రూ.1,118.5, హైదరాబాద్‌లో రూ.1,105కి చేరుకు న్నాయి. ఇక వాణిజ్య సిలిండర్ల ధరలు పెరిగిన తర్వాత ఢిల్లీలో

≫2

## ఈ సమ్మర్ మరింత వేడి!

### రాష్ట్రాలను అలర్ట్ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, మార్చి 1:** ఫిబ్రవరిలోనే దేశంలోని కొన్ని ప్రాంతాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవిచాలా హాట్‌గా ఉంటుందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతవారం రోజులుగా కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 11 డిగ్రీల సెల్సియస్ ఎక్కువగా నమోదయ్యాయి. దేశంలో 1877 తర్వాత ఈ ఫిబ్రవరిలోనే గరిష్ఠ సగటు ఉష్ణోగ్రతలు నమోదైనట్లు ఐఎండి వెల్లడించింది. దేశవ్యాప్తంగా ఈ యేడాది సగటు ఉష్ణోగ్రత 29.54 డిగ్రీలుగా నమోదయిందని గ్లోబల్ వార్మింగ్ కారణంగానే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలపై మార్చి 1 నుంచి రోజువారిగా నిఘా ఉంచాలని ఆదే

≫2

## రూ.2,2929 కోట్ల రుణానికి కేంద్రం అనుమతి

**విజయవాడ, మార్చి1, పభాతవార్త ప్రతినిధి:** విద్యుత్ సంస్కరణల అమలుకు అనుగుణంగా రాష్ట్రానికి కేంద్రం కొత్తగా రుణం తీసుకునేందుకు అనుమతి నిచ్చింది. రాష్ట్రంలో ప్రభుత్వం వ్యవసాయ అవసరాలకు విద్యుత్తును ఉచితంగానే అందిస్తుంది. విద్యుత్తు వినియోగానికి సంబంధించి రైతుల వ్యవసాయ భూములకు మోటార్లు బిగిస్తుంది. తదనుగుణంగా బిల్లు వచ్చినా ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ మొత్తాలను రైతుల ఖాతాల్లో జమ చేస్తుంది. ఈ విధానాన్ని మొదట పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసింది. రైతుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ ఆధారంగా రా ష్ట్రమంతటా అమలు చేయాలని నిర్ణయించింది. ఇలా విద్యుత్తు సంస్కరణలు అమలు చేసిన రాష్ట్రాలు తమ జీఎస్‌డీపీలో 0.5శాతం మేర అదనపు రుణం తీసుకునేందుకు కేంద్రం అనుమతినిచ్చింది. విద్యుత్తు సంస్కరణలు అమలుచేస్తున్న క్రమంలో వ్యవసాయ మోటార్లుకు ప్రభుత్వం మీటర్లు పెడుతుంది. ఇందుకు అవసరమైన డబ్బును రుణంగా పొందెందుకు కేంద్రం రాష్ట్రానికి రుణం తీసుకునే అవకాశం కల్పించింది. గత నెల్లో రెండవ విడుత 2,929 కోట్లును రుణంగా తీసుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ మొత్తంతో కలిపితే నడుస్తున్న ఆర్థిక సంవత్సరంలో రూ.55,718 కోట్లు బహిరంగ మార్కెట్ ద్వారా రుణాలు పొందేందుకు రాష్ట్రానికి కేంద్రం అనుమతిని ఇచ్చింది. ఇందులో ఫిబ్రవరిలోనే రూ.5,858 కోట్ల మేర రుణం తీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు సంస్కరణల అమలు నేపథ్యంలోనే కొత్త రుణంతీసుకునేందుకు కేంద్రం అనుమతించింది. ఇంధనశాఖ సిఫార్సు మేరకే రుణంతీసుకునేందుకు వీలు కల్పించింది. విద్యుత్తు మోటార్లకు మీటర్లును అమలు చేసే కార్యక్రమాన్ని క్రమంగా అమలు చేసింది.

## జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షల కోట్లు

5లో

## గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

### వెళ్లిపోతున్న కంపెనీలను వెనక్కి తెస్తాం

### చితూరు కేంద్రంగా క్రీడల వర్సిటి: విద్యార్థులతో నారాలోకేష్



**పాకాల/చంద్రగిరి, మార్చి 1 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రిగా నాడు నారా చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ జాబ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా వుండేదనీ, నేడు గంజాయి క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా మారిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తిరుపతి జిల్లా, పాకాల మండలం, గాదంకి టోల్‌ప్లాజా నుండి బుధవారం 31వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. పాకాల మండలం, ఇర్రంగారి పల్లిలో విద్యార్థులు, యువతతో ముఖాముఖీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం చేపట్టాక ఏటా జాబ్ నోటిఫికేషన్ ఇవ్వడంతో పాటు వంద రోజుల్లో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను తీసుకువస్తామన్నారు.

ప్రతి నియోజకవర్గంలో బిసి, ఎస్సీ, ఎస్టీ యువతకు ఇండస్ట్రియల్ క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు వెళ్లడించారు. విద్యార్థులకు కేజి నుండి పిజి వరకు పార్యాంశాల ప్రక్షాళన గావించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులకు మహిళల కష్టాలను వివరించి, వారిని గౌరవించే విధానం అలవరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ క్రమంలో అనీషా బి.టెక్ విద్యార్థిని రాష్ట్రం నుండి కంపెనీలు వెళ్ళిపోతున్నాయనీ, ఎటువంటి చర్యలతో తిరిగి కంపెనీలను తీసుకువస్తారని ప్రశ్నించింది. దీనిపై ఆయన స్పందిస్తూ చంద్రబాబు అంటేనే ఒక బ్రాండ్, ఆయనకు ఒక ప్రత్యేకమైన ట్రాక్ వుందన్నారు. లక్ష కోట్లు ప్రజాధనం దోచుకుని జైలుకు వెళ్లిన జగన్ పాలనలో పెట్టుబడులు ఎవరు పెట్టగలరని ఎద్దేవా చేశారు. విద్యార్థుల కష్టాలను తీర్చేందుకై ఆర్టీసి బస్సు చార్జీలు తగ్గించడంతో ఉన్నత విద్య చదివే వారికి ఉచితంగా బస్‌పాస్‌లు ఇస్తామన్నారు. అదేవిధంగా పాత ఫీజు రీయంబర్స్‌మెంట్ పథకం తీసుకువస్తామన్నారు. విదేశీ విద్య పథకం అమలు చేస్తామన్నారు.

"శ్రీధర్" ప్రశ్నకు సమాధానమిస్తూ అమరరాజా తెలంగాణకు తరలిపోవడంతో దాదాపు 20 వేల మంది యువత ఉపాధి కోల్పోయినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల సౌకర్యాలపై 'పవిత్ర' ప్రశ్నించడంతో ప్రస్తుతం మంగళగిరిలో ఎన్టీఆర్ సంజీవని అమలు చేస్తున్నామనీ, ఇందులో ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితిపై (హెల్త్ ప్రొఫైల్ స్టైడీ) అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయ

≫2

## వివేకా హత్యకేసు

## వైఎస్ భాస్కర్ రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

**కడప క్రైం, మార్చి 1, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసు దర్యాప్తు శరవేగంగా సాగుతోంది. ఈ కేసులో సిబిఐ అన్ని కోణాల్లో విచారణ ముమ్మరం చేసింది. తాజాగా వివేకా కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైఎస్.భాస్కర్‌రెడ్డికి సైతం సిబిఐ మరో మారు నోటీసులు ఇచ్చింది. ఈ నెల 12న కడపలో విచారణకు హాజరు కావాలని నోటీసులో పేర్కొన్నారు. పులివెందులలోని ఆయన ఇంటికి వెళ్లిన సిబిఐ అధికారులు భాస్కర్‌రెడ్డికి నోటీసులు అందజేశారు. 12వ తేదీ ఉదయం 10 గంటలకు కేంద్ర కారాగార అతిథి గృహానికి విచారణకు రావాలని పేర్కొన్నారు. ఇప్పటికే వివేకా హత్య కేసులో భాస్కర్‌రెడ్డి, ఆయన కుమారుడు కడప ఎంపీ వై.ఎస్.అవినాష్‌రెడ్డిలను హైదరాబాదులోని సిబిఐ కార్యాలయంలో 2 సార్లు ప్రశ్నించారు. తాజాగా వైఎస్‌భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి నోటీసులు అందజేశారు. వివేకా హత్య జరిగిన రోజు ఘటనా స్థలంలో సాక్షాధారాలు చెరిపివేయడంతో పాటు కేసులో బాంరీ కుట్ర కోణం దాగి ఉన్న అనుమానాలు నివృత్తి చేసుకోవడానికి భాస్కర్‌రెడ్డిని సిబిఐ విచారణకు పిలిచినట్లు సమాచారం. వివేకా హత్య జరగడానికి కొన్ని గంటల ముందు నిందితుడు సునీల్‌యాదవ్ భాస్కర్‌రెడ్డి ఇంట్లో ఉన్నట్లు సీబీఐ అధికారులు గూగుల్ టేక్ ఔట్ ద్వారా నిర్ధారణ చేసుకున్నారు. ఈ మేరకు భాస్కర్‌రెడ్డిని ప్రశ్నించడానికి ఈనెల 12న హాజరు కావాలన్నారు. గత నెల ఫిబ్రవరి 23న నోటీసులు జారీ చేయగా అప్పట్లో భాస్కర్‌రెడ్డి రాలేనని సమాధానం ఇచ్చారు. అయితే 2వ సారి విచారణకు రావాలనడం ఈ కేసులో ప్రాధాన్యత సంతరించుకుంది.

## హైదరాబాద్‌లో రాలిన మరో విద్యార్థి

### క్లాస్ రూమ్‌లోనే ఉరివేసుకుని ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



నార్సింగి శ్రీ చైతన్య కాలేజీలో ఘటన

న్యాయం చేయాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ఆందోళన

"అమ్మా నాన్న అన్న నేను ఈపనిచేస్తున్నందుకు నన్ను క్షమించండి. మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశ్యం నాకు లేదు. మీరు బాధపడితే నా ఆత్మ శాంతించదు..అన్నా అమ్మానాన్నలను నువ్వే బాగా చూసుకోవాలి. అన్నా నేనులేని లోటు అమ్మానాన్నలకు రానీయకు. ప్రిన్సిపల్ ఇంచార్జ్, లెక్చరర్ల వల్లే చనిపోతున్నా .కృష్ణారెడ్డి, ఆచార్య శోభన్, నరేష్ వేధింపులలు తట్టుకోలేక పోతున్నా ...ఈముగ్గురూ హాస్టల్‌లో విద్యార్థులకు నరకం చూపిస్తున్నారు. నన్ను వేధించిన ఈముగ్గురిపై చర్యలు తీసుకోండి .అమ్మా నాన్న లవ్ యూ, మిస్ యూ ఫ్రెండ్స్ "అంటూ ఇంటర్ విద్యార్థి సాత్విక్ రాసినసూసైడ్ నోట్.

**హైదరాబాద్ (నార్సింగి) మార్చి 1 ప్రభాతవార్త :** కార్పోరేట్ కళాశాల యాజమాన్యం ఒత్తిడికి ఎంతో భవిష్యత్తు ఉన్న మరో విద్యా కుసుమం రాలిపోయింది. తను నిత్యం చదువుకుంటున్న తరగతి గదిలోనే ఫ్యాన్‌కు ఉరేసుకొని ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి తనువు చాలించాడు. తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా నిర్లక్ష్యం చేయడంతో నిండుప్రాణం గాలిలో కలిసిపోయింది. స్నేహితులంతా కలిసి తలుపులు బద్దలు కొట్టి ఉరేసుకున్న విద్యార్థిని బయటకు తీసుకువచ్చినా యాజమాన్యం మానవత్వం చూపలేదు. ఆసుపత్రికి వెళ్లేందుకు వాహానాన్ని సమకూర్చలేదు. చేతులపై

≫2

## రాష్ట్రంలో పాలన ఉందా?

### కాంగ్రెస్ సీనియర్ నేత రేణుకా చౌదరి



**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పరిపాలన అనేది ఎక్కడ ఉందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు రేణుకా చౌదరి ఆరోపించారు. అమరావతి రైతులు ఎంతో క్రమశిక్షణగా ఎన్నో రోజుల నుంచి నిరసన తెలుపుతున్నప్పటికి, కనికరించలేని కఠిన మనస్సు సిఎం జగన్‌కు ఉందన్నారు. విజయవాడలో ఆమె కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో బుదవారం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రగతి అనేదే కనిపించని పరిస్థితి ఇవాళ ప్రజలను వేధిస్తూ, పేదలను వెక్కిరించేలా రోజుకో పథకం అంటున్నారు తప్ప, అభివృద్ధి మాత్రం ఒక్కటి లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని జగన్ మోహన్‌రెడ్డి దివాళా తీసే పరిస్థితికి తీసుకుని వచ్చారన్నారు. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని మహిళలు, రైతులు శాంతియుతంగా, క్రమశిక్షణతో నిరసన తెలియజేసినా వారికి న్యాయం చేయకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని దుయ్యబట్టారు. ఏమైనా అంటే కులాలను అడ్డం పెట్టుకుని మాట్లాడుతున్నారన్నారు. సీఎం జగన్ పాలన చూసి ప్రజలు అసహ్యించుకుంటు న్నారన్నారు. ఎపిలో శాంతి భద్రతల పరిస్థితులు దారుణంగా వున్నాయన్నారు. స్త్రీల, మాన ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఇంతటి దుర్మార్గపు పాలనను ఉహించలేదన్నారు. కాంగ్రెస్ ఎపిలో బలీయంగా ఉందన్నారు. కచ్చితంగా వచ్చే శాసన సభ ఎన్నికల్లో ఓటర్లపై గట్టి ప్రభావం చూపుతుందన్నారు. రాహుల్ గాంధీ భారత్ జోడో కాంగ్రెస్ క్యాడరులోనే కాక ప్రజల్లో మనకు ఒక భరోసా ఉందనే నమ్మకాన్ని కలిగించిందన్నారు. తెలంగాణలోను తమ పార్టీ ఈ పర్యాయం అధికారంలోకి వస్తుందన్నారు. నాయకులంతా సంఘటితంగానే పనిచేస్తామన్నారు.



బుధవారం బెంగళూరులోని దొడ్డగణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# జిల్లా కేంద్రాల్లో హెల్త్ హబ్‌లు

≫చేసారు. ఇందుకు అవసరమైన పూర్తి స్థాయిలో అధికార యంత్రాంగం సంసిద్ధమై ఉండాలన్నారు. ఈ వేవ్‌లో కరోనా పిల్లలపై తీవ్ర ప్రభావం చూపించే అవకాశాలున్నట్లుగా వైద్యాధికారులు, శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్న నేపధ్యంలో ఆ దిశలో అన్ని సహాయక చర్యలు చేపట్టాలన్నారు. పిల్లలకు కోవిడ్ వైద్య చికిత్స కోసం మూడు కోవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ అత్యుత్తమ సేవలు అందించే విధంగా ప్రణాళికను సిద్ధం చేసుకోవాలన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రాంతంలో ఒకటి, తిరుపతిలో ఒకటి, విశాఖలో ఒకటి ఉండే విధంగా పీడియాట్రిక్(పిల్లల)కోవిడ్ కేర్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఒక్కో సెంటరుకు రూ.180కోట్లు వ్యయంతో నిర్మాణ ప్రణాళికను సిద్ధం చేయనున్నారు. ఇవి అన్ని సమయాల్లోను ఇతర పిల్లల వైద్య సేవలు అందించే దిశలో పనిచేయాలన్నారు. బోధనాస్పత్రుల్లోను నాడు, నేడు పనులు మరింత వేగవంతంగా నిర్దిష్ట లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. మహిళలు, బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వేచ్ఛ కార్యక్రమం ద్వారా బాలికల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నారు. బాలికల ఆరోగ్య సంరక్షణ నెలకు ఒక్కసారి కార్యక్రమం పెడుతున్నామన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల నియామకంలో మహిళాడాక్టర్ ప్రాధాన్యతనివ్వా గ్రామీణ స్థాయి నుంచి ఇంటి ముంగిటనే వైద్యసదుపాయాలను ఏర్పాటు చేసే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టిందని ఏపి సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. వైద్యం కోసం నగరాలకు వెళ్లే పరిస్థితులు లేకుండా ప్రతి గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. ఇవి రిఫరల్ కేంద్రాలుగాను ఉంటాయన్నారు. ఆరోగ్యశ్రీపై గ్రామ, వార్డు సచివాలయాల్లో హోర్డింగ్‌లు పెట్టాలన్నారు. ఇందులో ఎమ్‌ప్యానెల్ ఆస్పత్రులు, ఆరోగ్యమిత్రల ఫోన్‌నెంబర్లు ఉండాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటుచేస్తున్న 16వైద్యకళాశాల నిర్మాణంలో కొన్నింటి పురోగతి, స్థలాల సేకరణ, ఇతర సాంకేతికంశాలపై ఆయన అధికారులనుంచి తాజా సమాచార నివేదికలు తీసుకున్నారు. కొత్త మెడికల్ కాలేజీల విషయంలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాలు జారీ చేసారు. రాష్ట్రంలో ఆరోగ్యవంతమైన వ్యవస్థను ఏర్పాటుచేసే దిశలో వైద్యరంగంలో ఖర్చులకు వెనుకంజవేయకుండా పలు కీలక మార్పులను తీసుకుని వస్తున్నట్లు స్పష్టం చేసారు. వైద్యం అందక ఇబ్బంది పడ్డామనే పేదవారు లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు అనుగుణంగా వైద్య, ఆరోగ్యరంగంలో అనేక సంస్కరణలను చేపట్టామన్నారు. క్షేత్ర స్థాయిలో మౌలిక వైద్య సదుపాయాలను కల్పించడంతో పాటుగా ప్రతి జిల్లా కేంద్రంలో హెల్త్ హబ్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటితో పాటుగా రాష్ట్రంలోని నగరపాలక సంస్థల పరిధిలో హెల్త్‌హబ్‌లు అందుబాటులోకి వస్తాయన్నారు. 258 మండలాల్లో ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులోకి తీసుకుని వస్తున్నామన్నారు. క్రమంగా రాష్ట్రమంతా పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో కనీసం నెలకు రెండు సార్లు 104 ద్వారా సంచార వైద్యసేవలు ఉండే విధంగా విధి విధానాలు రూపొందించుకోవాల న్నారు. వీటిలో నిర్దేశిత వైద్య సిబ్బందితో పాటుగా రోగుల అవసరాలకు అనుగుణంగా అన్ని మందులు అందుబాటులో ఉండాలన్నారు. జనాభాను దృష్టిలో ఉంచుకుని, తదనుగుణంగా 104 వైద్య సర్వీసుల వినియోగం జరగాలన్నారు. నూతన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల నిర్మాణాలు కూడా వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. విలేజ్ క్లినిక్లు విధి విధానాలను ఖరారు చేస్తూ ఎస్‌ఓపీలు సిద్ధం చేయాలన్నారు. ఆరోగ్య బీమా కంపెనీలు చెల్లిస్తున్న చార్జీలతో పోలిస్తే ఆరోగ్యశ్రీ కింద చెల్లిస్తున్న చార్జీలు చాలా మెరుగ్గానే ఉన్నారు. ఎవరు ఎక్కువ బెడ్లను ఆరోగ్యశ్రీకి కేటాయిస్తే వారికి హెల్త్ హబ్‌లో ప్రాధాన్యత ఇచ్చేలా చూడాలన్నారు. ప్రత్యేక నిపుణతలు గల మన రాష్ట్రానికి చెందిన డాక్టర్లు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే స్థిరపడి మంచి వైద్యసేవలను అందించే అవకాశం హెల్త్ హబ్స్ ద్వారా నేరవేరుతుందన్నారు. అవయవ మార్పిడి చికిత్సలు చేసే ఆస్పత్రుల ఏర్పాటుపై హెల్త్ హబ్స్‌లో ప్రత్యేక దృష్టిని పెట్టాలన్నారు. హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటయ్యే ఆస్పత్రుల్లో కనీసం యాభైశాతం బెడ్లను ఆరోగ్యశ్రీ రోగులకు కేటాయించాలన్నారు. వైద్యం కోసం ప్రజలు ఇతర రాష్ట్రాలకు వెళ్లే అవసరం లేకుండా హబ్స్‌లో ఆస్పత్రులు ఉండాలన్నారు.



బుధవారం న్యూఢిల్లీలో 'జన్‌ఔషధి రథ్'ను జెండా ఊపి ప్రారంభిస్తున్న కుటుంబ సంక్షేమ మంత్రి మన్సుఖ్ మాండవీయ

## జి20కూటమిలో తొలిసారిగా విదేశాంగమంత్రుల సదస్సు

**న్యూఢిల్లీ,మార్చి 1:** జి20 దేశాల కూటమి చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా భారీ ఎత్తున విదేశాంగ మంత్రులతో సమావేశం నిర్వహిస్తోంది. జి20 కూటమికి అధ్యక్ష స్థానంలో ఉన్న భారత్ గురువారం ఈసమావేశాన్ని రాష్ట్రపతిభవన్ సాంస్కృతిక కేంద్రంలోనిర్వహిస్తోంది. సుమారు 40 ప్రతినిధిబృందాలు ఈ సమావేశంలో పాల్గొంటున్నాయి. అలాగే 30కిపైగా అంతర్జాతీయ సంస్థలు కూడా ఈ సమావేశంలో పాల్గొంటున్నట్లు విదేశాంగశాఖ కార్యదర్శి వినయ్‌క్వాత్రా తెలిపారు. జపాన్ విదేశాంగమంత్రి యోషిమాసా హయాషి కూడా ఈసమావేశానికిరావడంలేదన్నారు. భారత జపాన్ రెండుదేశాలమధ్య దౌత్యబంధాలు, ద్వైపాక్షిక వాణిజ్య బంధాలు పటిష్టంగా ఉన్నాయన్నారు. అలాగే భారత విదేశాంగమంత్రి డా.జైశంకర్ తన చైనా విదేశాంగ మంత్రి క్విన్ గాంగ్‌తో భేటీ అవుతారు. ఇప్పటికే విదేశాంగమంత్రి వివిధ దేశాల తన శాఖల మంత్రులతో సంప్రదింపులు చర్చలుపూర్తిచేసింది. రెండోరోజుకూడా జైశంకర్ మరికొందరు మంత్రులను కలుసుకుంటారు. ఉక్రెయిన్‌రష్యా మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఖచ్చితంగా జి20 విదేశాంగమంత్రుల సమావేశంలో ఇదొక అంశంగా చర్చకు వస్తుందన్నారు. అలాగే యుద్ధం వల్ల ఆహార ప్రభావం, అభివృద్ధిపై ప్రభావం వంటి వాటిపైనా చర్చలుజరుపుతారు. ఈ చర్చల్లో బ్రెజిల్,మర్రిషస్, ఆస్ట్రేలియా, నైజీరియా, మెక్సికో వంటి దేశాలకు చెందిన మంత్రులు ఇప్పటికే హాజరయ్యారు. ఇక విదేశాంగ మంత్రుల సమావేశంపరంగా భారత మంత్రి రెండు సెషన్లకు అధ్యక్షత వహిస్తారు. మొదటి సెషన్‌లో ఆహారభద్రత, ఇంధన సంరక్షణ, భద్రత అంశాలుంటాయి.

# గిరిజనుల రిజర్వేషన్లు ఎత్తివేసేందుకు కేంద్ర కుట్ర

## కార్పోరేట్ల చేతుల్లోనే దేశ సంపద: ఎంపి బృందాకరత్

**మిర్యాలగూడ క్రైం,మార్చి 1 ప్రభాతవార్త:** కార్మికులు, కర్షకుల శ్రమించి వచ్చిన ఆదాయంతో ఆదాని, మోదీ ద్వయం దేశ సంపదను కొల్లగొట్టి కార్పోరేట్లకు దారాదత్తం చేస్తుందని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం జీవిఐఎల ప్రవేశపెట్టిన బడ్జెట్లో సంక్షేమరంగానికి గాలికి వదిలేసిందని మాజీ ఎంపి, ఆదివాసి అధికార్ మంచ్ జాతీయ నాయకురాలు బృందాకరత్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో నిర్వహిస్తున్న గిరిజన సంఘం రాష్ట్ర మూడో మహాసభ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ మోదీ బుల్డోజర్ రాజకీయాన్ని అడ్డుకుంటామని, మోదీ పతనం మిర్యాలగూడ సభ నుండి ప్రారంభమైందన్నారు. గిరిజన సంక్షేమం కోసం విధిలో గిరిజనుల సంక్షేమం కొరకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారు. దేశ జనాభాలో 8.6 శాతం ఉన్న గిరిజనులకు కేవలం 2.7శాతం నిధులు మాత్రమే బడ్జెట్లో ప్రవేశపెట్టడం, గిరిజన ఉపప్రణాళికను తొలగించేందుకు ప్రయత్నిస్తుందన్నారు. పేదలకు పనులు కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చేందుకు కేంద్ర కుట్ర చేస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ఎత్తివేసేందుకు కుట్రచేస్తుందని, అందులో భాగంగానే ఇన్సూరెన్స్ కంపెనీల్లో అదాని కంపెనీల షేర్లతో అర్థిక వ్యవస్థ నీరుగారి పోయిందన్నారు. దేశంలో ధరలు అకాశాన్నంటా యని, వాటిని తగ్గించకపోవడంతో కనీసం నిత్యావసర సరుకులు, గ్యాస్‌ను కూడా వినియోగించుకోలేని పరిస్థితి నెలకొందన్నారు. మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ పేదలకు రాయితీపై ఆహార పదార్థాలు అందించే రేషన్‌షాపులను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీల అమలులో విఫలమయ్యారని, అటవీ హక్కుల్లో భాగంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూమిని అర్హులైన రైతులకు అందిస్తామన్న ప్రకటన వాస్తవవిరుద్ధంగా ఉందని, అందుకు అనిరుద్ధ సాక్ష్యం 11.5లక్షల ఎకరాలకు మాత్రమే పట్టాలు ఇస్తామనడం కోతవిధిస్తున్నారు. గిరిజన యూనివర్సిటీని సాధించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, గిరిజనుల రిజర్వేషన్ పెంపు రాష్ట్ర పరిధిలోనిదే కానప్పటికీ వారిని మభ్యపెట్టేందుకు జీవిఐఎల నాటకం ఆడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో గిరిజనులు పార్టీకి అండగా ఉండాలని, ప్రజా సమస్యలపై పోరాటం చేపడుతున్న సమరశీల ఉద్యమాలకు బాటసగా నిలువాలన్నారు. మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు మాటాడుతూ గిరిజనులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్‌కుగా చూస్తున్నాయని, గిరిజనుల అభ్యున్నతికి అయా ప్రభుత్వాలు ఎలాంటిచర్యలు తీసుకోవడం లేదన్నారు.

# పొడిచి చంపాడు

≫ దీనితో గడచిన రెండునెలలనుంచి లీలా దివాకర్‌ను దూరంపెడుతూ వస్తోంది. ఇటీవలే ఆమెకు మరో వ్యక్తితో వివాహం నిశ్చమైందని తెలుసుకున్న ప్రియుడు ఆమెపై పగపెంచుకున్నాడు. రాత్రి విధులు ముగించుకుని బయటకు వచ్చిన లీలాపై ఆఫీసు బయటే కత్తితో దాడి చేసాడు. సహోద్యోగులు చూస్తుండగానే పలుమార్లు విచక్షణారహితంగా పొడిచాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని దివాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. తీవ్రంగా గాయపడిన లీలాను సమీపంలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె ఒంటిపై 16 చోట్ల కత్తితో పొడిచిన గాయాలున్నట్లు తెలిపారు. ఘటనపై కేసునమోదుచేసి దర్యాప్తుచేపట్టినట్లు బెంగళూరు పోలీసులు తెలిపారు.

# గంజాయి కేపిటల్‌గా మారిన ఎపి

≫నున్నట్లు తెలిపారు. 'గోపి' ప్రశ్నకు చిత్తూరు కేంద్రంగా స్పోర్ట్స్ యూనివర్శిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానం ఇచ్చిన ఆయన యువత జీవితాలు బాగుపడాలంటే బాబు సిఎం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు అనిత, మాజీ మంత్రి అమర్‌నాధ్ రెడ్డి, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పులివర్తి నాని, పులివర్తి సుధా రెడ్డి, యువజన నాయకుడు పులివర్తి వినీల్, టిడిపి నాగరాజు నాయుడు, ప్రధాన కార్యదర్శి ఫల్గుణ, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సావిత్రమ్మ, మాజీ జడ్పీటిసిలు సురేష్ చౌదరి, విజయలక్ష్మి, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు వెంకటేష్, నాయకులు డేవిడ్ సురేష్, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:01/03/23

| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 972418 | 1st Prize Rs.100000/- 386257 |
| 2nd Prize Rs.7000/- 32599 | 2nd Prize Rs.7000/- 72473 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13906 20162 34172 49546 50863 | 15847 18460 23503 46262 59336 |
| 61901 64136 68549 86076 95757 | 67625 72147 72346 83727 85918 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0675 1028 1101 1361 1908 2648 3200 | 0646 1307 2453 3363 3499 3737 4957 |
| 6197 7160 7898 | 5042 5895 8727 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0011 1204 2222 3841 4776 5929 6777 | 0224 3631 3819 4483 4853 5306 6857 |
| 7520 7942 8598 | 6913 8240 9568 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0202 1756 3307 4612 6194 7382 9131 | 0247 2516 3404 4818 5971 7863 8942 |
| 0360 1841 3349 4657 6268 7423 9147 | 0432 2557 3411 4879 6254 7917 8973 |
| 0399 1888 3510 4887 6294 7464 9268 | 0450 2604 3465 4961 6264 7939 8988 |
| 0408 2094 3550 4915 6355 7812 9304 | 0726 2653 3483 5030 6377 8086 9207 |
| 0612 2328 3941 4957 6377 7833 9342 | 0758 2686 3638 5043 6522 8266 9316 |
| 0660 2430 3972 5054 6383 7903 9354 | 0909 2713 3644 5199 6603 8292 9338 |
| 0668 2604 3988 5211 6409 8070 9361 | 0971 2994 3693 5573 6799 8330 9452 |
| 0802 2661 3994 5232 6521 8176 9592 | 1369 3028 3778 5585 7015 8343 9686 |
| 1068 2672 4263 5243 6542 8229 9627 | 1523 3062 3876 5586 7024 8430 9722 |
| 1077 2691 4285 5541 6556 8434 9889 | 1778 3182 3997 5624 7114 8482 9853 |
| 1431 2810 4344 5808 6645 8481 | 1887 3253 4265 5665 7232 8556 |
| 1550 2850 4430 5845 6720 8726 | 2041 3254 4463 5796 7289 8619 |
| 1645 2883 4442 6088 7073 8789 | 2390 3255 4468 5802 7532 8636 |
| 1671 3098 4448 6098 7131 8991 | 2421 3317 4607 5815 7781 8693 |
| 1755 3250 4583 6119 7326 9105 | 2475 3323 4816 5880 7822 8885 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:01/03/23

| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 457539 | 1st Prize Rs.100000/- 236186 |
| 2nd Prize Rs.7000/- 93850 | 2nd Prize Rs.7000/- 97232 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00167 16934 26939 29073 29986 | 27001 27078 42108 42681 53245 |
| 37317 43162 51071 70581 71546 | 62792 76200 79171 81016 97346 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3647 5569 5760 6497 6722 7098 8696 | 0332 1117 1706 2713 4468 5540 5745 |
| 8812 8850 9383 | 6621 8897 9119 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0496 0905 3349 4104 4180 5734 5841 | 1240 2399 2591 3115 3432 4770 5226 |
| 6260 6324 7937 | 6320 9199 9758 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0103 1751 3504 5385 6854 7781 8785 | 0137 1472 2857 4192 6303 7359 9087 |
| 0166 1953 3699 5480 6861 7787 8790 | 0165 1510 3032 4363 6523 7467 9254 |
| 0336 2245 3771 5536 6864 7828 8997 | 0270 1635 3043 4423 6538 7470 9314 |
| 0393 2328 3796 5591 6913 7957 9101 | 0521 1729 3063 4494 6670 7526 9497 |
| 0414 2405 3864 5715 6957 8083 9171 | 0558 1861 3084 4512 6723 7720 9646 |
| 0718 2440 3892 5801 7017 8245 9398 | 0605 1870 3098 4522 6877 7843 9651 |
| 0765 2455 3927 5837 7120 8262 9406 | 0621 1902 3116 4769 6999 7978 9819 |
| 0859 2531 4084 5922 7168 8289 9622 | 0632 2341 3174 4906 7058 8021 9931 |
| 1146 2549 4528 5928 7233 8527 9698 | 0732 2412 3184 5043 7061 8234 9932 |
| 1345 2955 4869 5939 7359 8600 9964 | 0902 2424 3235 5594 7146 8256 9936 |
| 1385 2997 4874 5941 7400 8602 | 0973 2507 3321 5721 7163 8409 |
| 1551 3169 4907 6006 7685 8662 | 1040 2538 3648 5850 7183 8539 |
| 1616 3212 5080 6205 7713 8663 | 1167 2583 3683 5876 7197 8821 |
| 1618 3220 5227 6568 7751 8697 | 1192 2620 3708 5877 7219 8915 |
| 1647 3261 5240 6622 7776 8752 | 1469 2780 3776 5959 7288 8981 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:01/03/23

| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.100000/- 718162 | 1st Prize Rs.50000/- 612345 |
| 2nd Prize Rs.7000/- 30253 | 2nd Prize Rs.7000/- 61106 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12032 12316 22216 31213 40624 | 01244 28862 33606 41529 41775 |
| 62202 79183 80879 90362 99190 | 43110 50755 52401 68405 75602 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0977 1102 1135 3761 4089 5869 6374 | 0993 2222 3232 3247 4729 4972 6841 |
| 8288 9070 9205 | 7359 7776 8886 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0273 0642 2172 2758 3045 3141 6197 | 0133 0918 1327 1461 2655 2813 2896 |
| 7779 7946 9482 | 8131 8168 9747 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0139 1656 3030 5101 6916 7753 9021 | 0114 1069 2502 4155 5736 7362 8699 |
| 0255 1686 3142 5417 7017 7799 9089 | 0147 1070 2641 4350 6013 7435 8742 |
| 0338 1697 3168 5502 7052 7978 9303 | 0153 1151 2642 4405 6047 7446 9058 |
| 0347 1745 3408 5533 7085 8092 9398 | 0156 1199 2699 4494 6403 7472 9168 |
| 0369 2001 3523 5587 7168 8199 9435 | 0423 1249 2772 4602 6793 7516 9170 |
| 0508 2105 3589 5753 7209 8422 9451 | 0498 1296 2778 4738 6844 7549 9235 |
| 0583 2144 3647 5762 7237 8530 9611 | 0528 1422 2789 4921 6863 7787 9340 |
| 0680 2322 3724 5969 7241 8642 9877 | 0560 1571 2925 5015 6904 7793 9529 |
| 0712 2343 3756 6218 7325 8645 9912 | 0619 1614 3087 5117 6989 7878 9584 |
| 0753 2411 3840 6308 7424 8652 9955 | 0811 1789 3163 5222 7000 7896 9727 |
| 1105 2455 3846 6359 7482 8677 | 0829 1843 3219 5278 7083 7965 |
| 1207 2571 3921 6383 7490 8688 | 0844 1858 3299 5312 7097 8309 |
| 1395 2750 4026 6461 7506 8707 | 0864 2200 3367 5324 7124 8358 |
| 1458 2763 4113 6776 7644 8933 | 0898 2332 3564 5429 7147 8498 |
| 1471 3000 4543 6865 7716 8939 | 1057 2438 3904 5513 7336 8538 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:01/03/23

| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 398426 | 1st Prize Rs.50000/- 439633 |
| 2nd Prize Rs.7000/- 95687 | 2nd Prize Rs.7000/- 94611 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11198 15372 19266 35875 37245 | 01633 04906 11413 16401 16771 |
| 53489 64635 84249 95354 99284 | 35883 62406 77054 88559 91000 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0853 2889 3490 3992 4589 4813 6222 | 0473 1508 2567 4108 4421 5821 6331 |
| 7116 7178 8548 | 6575 7557 8238 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1297 3383 3737 3764 3835 3838 6546 | 1717 2352 2615 3847 5572 8158 8848 |
| 6737 6766 7367 | 9275 9383 9952 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 2312 3354 4232 5651 6867 8787 | 0068 1431 3296 4776 6088 7809 9212 |
| 0041 2324 3421 4321 5654 7273 8828 | 0076 1604 3370 4833 6135 7937 9257 |
| 0100 2437 3423 4354 5656 7376 8898 | 0166 1780 3424 4841 6397 8212 9413 |
| 0291 2526 3432 4534 5657 7388 8925 | 0587 1905 3429 4890 6403 8246 9438 |
| 0351 2792 3537 4654 5769 7585 8951 | 0630 2111 3704 4896 6455 8271 9485 |
| 0381 2827 3546 4659 5799 7828 8976 | 0669 2126 3759 4929 6471 8332 9570 |
| 0531 2829 3547 4825 5846 7980 8978 | 0724 2341 3884 4933 6678 8394 9640 |
| 0927 3028 3735 5107 5912 7989 9202 | 0728 2392 3996 5071 6683 8534 9751 |
| 1322 3106 3738 5341 5989 8079 9625 | 0737 2500 4055 5288 6916 8603 9855 |
| 1434 3213 3792 5432 6345 8182 9798 | 0865 2549 4211 5570 6958 8774 9858 |
| 1759 3230 3831 5434 6547 8202 | 0895 2593 4336 5586 6959 8946 |
| 1817 3231 3836 5464 6576 8292 | 1034 2721 4357 5631 7230 8984 |
| 1963 3232 3837 5465 6747 8363 | 1119 2865 4368 5647 7338 9053 |
| 1982 3238 3938 5467 6756 8388 | 1135 3261 4495 5804 7395 9127 |
| 2190 3242 3939 5634 6778 8721 | 1331 3262 4712 5941 7522 9164 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:01/03/23

| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.50000/- 126314 | 1st Prize Rs.50000/- 838413 |
| 2nd Prize Rs.7000/- 45445 | 2nd Prize Rs.7000/- 62529 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00046 19424 37071 40118 41057 | 02359 06013 14997 18178 39819 |
| 46761 59824 89170 90724 92557 | 64475 68824 73598 89211 92862 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3139 4464 5176 5938 6382 7080 7854 | 0339 0572 1392 2790 6235 7164 7447 |
| 8369 9026 9886 | 7622 8682 9305 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0064 1879 3666 4542 5032 5283 7232 | 1279 1760 2670 3548 4382 4477 5673 |
| 7399 7714 8632 | 6066 6448 9134 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0070 1130 2907 4214 5883 7122 8669 | 0041 1519 3168 4177 5579 7403 9230 |
| 0111 1206 2928 4307 5967 7407 8722 | 0087 1566 3432 4266 5677 7497 9262 |
| 0182 1262 2941 4440 5971 7428 9082 | 0291 1681 3443 4317 5759 7952 9346 |
| 0208 1445 2944 4565 6010 7479 9275 | 0386 1708 3500 4376 5897 8044 9517 |
| 0225 1583 2945 4621 6043 7589 9304 | 0513 1803 3519 4588 6003 8125 9647 |
| 0296 1652 2955 5051 6082 7628 9648 | 0599 1939 3558 4636 6182 8381 9706 |
| 0401 1866 2985 5073 6088 7633 9685 | 0636 2028 3559 4732 6323 8498 9724 |
| 0426 1992 2990 5085 6240 7674 9754 | 0772 2160 3656 4797 6432 8528 9727 |
| 0450 2168 2991 5086 6482 7703 9806 | 0829 2396 3738 4839 6638 8569 9816 |
| 0610 2424 3012 5169 6540 7811 9847 | 1017 2526 3761 4888 6808 8894 9881 |
| 0623 2466 3114 5401 6764 7998 | 1069 2587 3850 4941 6862 8902 |
| 0692 2611 3159 5553 6792 8144 | 1082 2843 3963 4949 7005 8961 |
| 0737 2682 3164 5602 6805 8220 | 1134 2973 3975 5093 7114 8988 |
| 0796 2773 3551 5650 6851 8278 | 1297 2993 4029 5150 7197 9180 |
| 0933 2836 4119 5658 7095 8382 | 1473 3159 4053 5168 7287 9184 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:01/03/23

| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 546842 | 1st Prize Rs.50000/- 612103 |
| 2nd Prize Rs.7000/- 79800 | 2nd Prize Rs.7000/- 45784 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13809 24702 35716 46508 57281 | 12576 23667 34604 45210 56703 |
| 57723 68335 79210 81967 92531 | 67537 78183 78521 89442 91522 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0576 1953 2205 2375 2581 5624 7767 | 0364 0808 1357 2551 4610 4734 6223 |
| 8447 8779 9694 | 9307 9445 9548 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0086 1038 1186 2078 4284 5691 5868 | 0327 0545 0772 1519 2160 2648 3793 |
| 7586 8003 9982 | 7504 7818 8243 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0003 1962 3413 4694 6197 7720 8533 | 0106 1727 2994 4359 6000 7527 8442 |
| 0089 2070 3431 5056 6239 7841 8555 | 0220 1728 3200 4369 6019 7747 8499 |
| 0226 2114 3503 5192 6299 7874 9081 | 0330 1812 3257 4582 6031 7790 8573 |
| 0695 2309 3525 5342 6354 7890 9175 | 0500 1987 3550 4608 6209 7801 8669 |
| 0815 2320 3600 5439 6504 7969 9273 | 0507 2134 3575 4609 6346 7809 8795 |
| 0824 2405 3607 5523 6566 8023 9534 | 0867 2302 3675 4643 6447 7887 8951 |
| 0885 2454 3921 5590 6668 8060 9666 | 0991 2407 3839 4804 6551 7899 9263 |
| 0956 2731 4059 5696 6871 8073 9671 | 1095 2417 3855 4878 6559 7914 9313 |
| 1024 2788 4089 5784 6881 8098 9796 | 1226 2418 3860 5002 6589 8026 9574 |
| 1082 2812 4185 5898 7184 8114 9898 | 1294 2619 3947 5126 6768 8063 9588 |
| 1113 2907 4218 5999 7212 8247 | 1409 2688 4013 5214 7000 8079 |
| 1230 3183 4275 6009 7298 8267 | 1424 2727 4143 5269 7037 8122 |
| 1277 3347 4369 6045 7315 8336 | 1612 2819 4181 5375 7128 8155 |
| 1619 3375 4522 6052 7478 8445 | 1614 2827 4294 5462 7225 8266 |
| 1841 3408 4672 6102 7704 8459 | 1644 2964 4322 5733 7245 8272 |

# ఈ సమ్మర్ మరింత వేడి!

≫ శించింది. ఈ మేరకు కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్ర ప్రభుత్వాలకు లేఖ రాశారు. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్‌నత కింద అన్ని జిల్లాల్లోనూ సమీకృత ఆరోగ్య సమాచార వేదిక ఏర్పాటు చేయాలి. వడగాల్పులకు గురైన వారి వివరాలు, మరణాలకు నిబంధనల ప్రకారం రూపొందించాలి. నేషనల్ ప్రోగ్రాం ఆన్ క్లైమేట్ ఛేంజ్ అండ్ హ్యూమన్ హెల్త్, నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ జారీ చేసే వడగాల్పుల తీవ్ర వివరాలను ఎప్పటికప్పుడు జిల్లా స్థాయి ఆసుపత్రులకు అందజేయాలి. అనారోగ్య సమస్యలను ఎదుర్కొనేందుకు రాష్ట్ర, జిల్లా, నగరస్థాయి వైద్య ఆరోగ్య విభాగాలు ప్రణాళికలు రూపొందించాలి. వైద్యాధికారులు, వైద్యసిబ్బంది, క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందికి వడగాల్పుల వల్ల తలెత్తే అనారోగ్య సమస్యల తీవ్రత గురించి అవగాహన కల్పించాలి.

# రాలిన మరో విద్యార్థి

≫ రోడ్డుపైకి తీసుకువచ్చి 'లిఫ్ట్' అడిగి ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు ధృవీకరించారు. దీంతో విద్యార్థులంతా నిర్ఘాంతపోయారు. ఈ దుర్ఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలోని నార్సింగి శ్రీచైతన్య కళాశాలలో సోమవారం రాత్రి జరిగింది. విద్యార్థి తల్లిదండ్రులు, విద్యార్థులు, పోలీసులు తెలపిన వివరాల ప్రకారం... రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ప్రాంతానికి చెందిన సాత్విక్(16) ఈ విద్యా సంవత్సరమే నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరాడు. రెండు నెలల క్రితం కూడా తనను ప్రిన్సిపాల్, అడ్మిన్, వార్డెన్, క్లాస్ టీచర్ తీవ్రంగా అవమానిస్తున్నారని, కడుపులో తన్నారని, ఇష్టం వచ్చినట్లు కొట్టారని సాత్విక్ తల్లిదండ్రులకు తన బాధను వెళ్లబుచ్చుకున్నాడు. దీంతో నీ భవిష్యత్తు కోసమే, నీవు చదువాలని ఉపాధ్యాయులు కొట్టి ఉంటారని తమ బిడ్డకు సర్ది చెప్పుకొని తిరిగి కళాశాలలో చేర్పిచామని తల్లిదండ్రులు తెలిపారు. మంగళవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో సాత్విక్ సూసైడ్ నోట్ రాసిపెట్టి తోటి స్నేహితులతో చెప్పకుండా ముభావంగా తరగతి గది వైపుకు వెళ్లాడు. అతడిని గమనిస్తుండాలని తోటి విద్యార్థులు వాచ్‌మెన్‌ను అప్రమత్తం చేసినా ఆయన పట్టించుకోలేదు. పది నిమిషాలైనా సాత్విక్ తిరిగి రాకపోవడంతో తోటి విద్యార్థులంతా తరగతికి వెళ్లి చూడగా ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తలుపులు బద్దలు కొట్టుకొని వెళ్లి కిందకు దించారు. విషయాన్ని అక్కడున్న వాచ్‌మెన్, వార్డెన్‌లకు తెలిపారు. వాహనాన్ని రప్పించాలని ఆసుపత్రికి తీసుకెళ్తామని ఎంత అడిగినా స్పందించలేదని, తామే చేతులపై బయటకు తీసుకువచ్చి ఇతరుల వాహనాన్ని "లిఫ్ట్" అడిగి అసుపత్రికి తీసుకెళ్లామని, అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు స్పష్టం చేశారని వివరించారు. ఇంత జరిగినా ఈ విషయాన్ని తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లకుండా కళాశాలకు సెలువులు ఇచ్చామని, అందరూ ఉదయం లేవగానే మీ ఊర్లకు వెళ్లాలని ఆదేశించారని విద్యార్థులు తెలిపారు. తామే సాత్విక్ తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చామని విద్యార్థులు తెలిపారు. సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు కేసు నమోదు చేసుకొని, విద్యార్థి మృతదేహంను ఉస్మానియా మార్చురీకి తరలించారు.

బుధవారం ఉదయం కళాశాలకు వచ్చిన తల్లిదండ్రులు, బంధువులు, విద్యార్థులు అందరూ కలిసి న్యాయం చేయాలని, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంపై కఠినమైన చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేస్తూ నార్సింగిలోని ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి అతి కష్టంగా ధర్నాను విరమింపచేశారు. నా బిడ్డను నాకు ఇవ్వాలని, సదువుల కోసం పంపిస్తే... సంపేస్తారా... అంటూ సాత్విక్ తల్లి గుండెలవిసేలా రోధించిన తీరు అక్కడి వారందరిని కంట తడి పెట్టించింది. మేమిచ్చే పైసలపై ఉన్న ప్రేమ, మా బిడ్డల ప్రాణాలపై ఉండదా? అంటూ ప్రశ్నించారు. మార్కులు తగ్గితే కులం పేరుతో దూషించడం, వాచ్‌మెన్లకు కూడా పనికి రారని, ఇష్టం వచ్చినట్లు తన్నడం, గుద్దడం దారుణమని, అల్లారు ముద్దుగా పెంచుకున్న మా బిడ్డలను పశువుల కన్నా హీనంగా కొట్టడం జరిగిందన్నారు. సార్లు కొడుతున్నారని కళాశాలకు వెళ్లనని మా బిడ్డ చెప్పినా నీ భవిష్యత్తు కోసమేనని, వచ్చే సంవత్సరం కళాశాల మారుస్తామని సర్ది చెప్పి పంపామని, ఇప్పుడు నా బిడ్డ ప్రాణాలే తీసుకున్నారని ఆ తల్లిదండ్రులు చేసిన ఆర్తనాదాలు అరణ్య రోదనలయ్యాయి.

**రూ.50.లక్షల నష్ట పరిహారం ఇవ్వాలి :**

మృతుడి కుటుంబానికి కళాశాల యాజమాన్యం రూ.50.లక్షల నష్టపరిమారం ఇవ్వాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఎన్ని డబ్బులిచ్చినా ఆ తల్లిదండ్రులకు సాత్విక్‌ను తిరిగి తెచ్చి ఇవ్వలేమని పేర్కొన్నారు. కార్పోరేట్ కళాశాలలకు కేవలం ర్యాంకులు, మార్కులే కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని విద్యా సంఘాల ప్రతినిధులు సాత్విక్ దుర్మరణంపై కళాశాల యాజమాన్యం తీరుపై మండి పడుతున్నాయి. ఉజ్వలమైన భవిషత్తు ఉన్న విద్యార్థులు మధ్యలోనే ఉసురు తీసుకోవడానికి కార్పోరేట్ కళాశాలల ర్యాంకులు, మార్కుల దాహమే కారణమని మండి పడ్డారు. కళాశాల యాజమాన్యం ఇప్పటి వరకు సాత్విక్ మృతిపై స్పందించకపోవడం దారుణమని పేర్కొన్నారు.

**ఐపిసి 305 సెక్షన్ కింద కేసు నమోదు చేశాము : ఎసిపి**

నార్సింగిలోని శ్రీచైతన్య కళాశాలలో ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి సాత్విక్ మృతికి ఒత్తిడే కారణమని తెలుస్తుందని ఎసిపి రమణాగౌడ్ తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కళాశాల యాజమాన్యంతో పాటు మరో ముగ్గురు ఉద్యోగులపై 305.సెక్షన్ కింద కేసులు నమోదు చేశామని వివరించారు. మంగళవారం రాత్రి మాకు ఈ సమాచారం అందగానే ఇక్కడికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూశామన్నారు. ఈ కళాశాలకు చెందిన ముగ్గురు ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నామని ఎసిపి రమణాగౌడ్ స్పష్టం చేశారు.

# మళ్లీ భగ్గుమన్న గ్యాస్

≫రూ.2,119.5, కోల్‌కతాలో రూ.2,221.5, ముంబైలో రూ.2,071.5, చెన్నైలో రూ.2,268, హైదరాబాద్‌లో రూ.2,234గా ఉన్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సామాన్యులకు గ్యాస్ సిలిండర్ ప్రస్తుతం ఉన్న ధరలో దాదాపు సగం ధరకే లభించేది. ప్రస్తుతం రెండు సిలిండర్ల ధరకు ఒక సిలిండర్ లభించటే స్థాయికి ధరలు పెరగడంపై సామాన్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో వస్తువులు, ఉత్పత్తుల ధరలు పెరిగనంత వేగంగా తమ ఆదాయాలు పెరగడం లేదని వారు వాపోతున్నారు. ఆదాయం పెరగకున్నా ఇంటి ఖర్చులు పెరిగిపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

## వారం - వర్జ్యం

**2-3-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తె శతభిషం

దశమి ఉ.07-50; ఆరుద్ర మ.01-53

వర్జ్యం 03-05 ల 04-50

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వ్యాపారులకు సామాన్యంగా ఉంటుంది. కుటుంబంలో సమస్యలు.

**వృషభం:** ఆకస్మిక ధన ప్రాప్తి. బంధు, మిత్రులతో మనస్పర్థలుంటాయి.

**మిథునం:** వృధా ఖర్చులుంటాయి. ప్రారంభించిన పనుల్లో విజయం.

**కర్కాటకం:** బంధువుల రాక సంతోషం కలిగిస్తుంది. సంతానాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** విలువైన వస్తువులు కొనుగోలు. విదేశీ ప్రయాణ సూచన.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వస్తువుల కొనుగోలు-అమ్మకాలు సామాన్యం.

**తుల:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. పనుల్లో ఆటంకాలు.

**మకరం:** ముఖ్యమైన పనుల్లో విజయం. స్వల్ప ధన లాభసూచనలున్నాయి.

**కుంభం:** మానసిక చింతనకు లోనవుతారు. కుటుంబంలో కలతలు.

**మీనం:** వ్యాపారులకు ఆర్థికంగా బాగుంటుంది.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# అంచనాకు తగ్గని వెంకన్న హుండీ ఆదాయం!

## ఫిబ్రవరి నెల కానుకలు రూ.114.19కోట్లు



**ప్రభాతవార్త ప్రతినిధి-తిరుమల:** నూతన ఆంగ్ల సంవత్సరం(2023) ఆరంభంలోనూ కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి హుండీ కానుకల రాబడి వందకోట్లరూపాయలకు తగ్గలేదు. 2023 జనవరినెలకు సంబంధించి 20.78లక్షల మంది భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకోగా, మొక్కుల ద్వారా కానుకల రూపంలో హుండీకి 123.07కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది. తాజాగా ఫిబ్రవరినెలలో 28రోజులే అయినప్పటికీ వెంకన్నకు కానుకల రూపంలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం ఏమాత్రం తగ్గలేదు. టిటిడి రికార్డుల అంచనాకు తగ్గకుండా ఫిబ్రవరినెలకు 114.19కోట్ల రూపాయలు హుండీ ఆదాయం లభించింది.

నెలరోజులు 17,50,467 మంది భక్తులు తిరుమలేశుని దర్శనం చేసుకున్నారు. 2023 నూతన ఆంగ్ల సంవత్సరంలోనూ టిటిడి ఆదాయం భారీగానే రావచ్చని అంచనా వేస్తున్నారు. ఆపదమొక్కులవాడు, అనాథరక్షకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామిని కోట్లాదిమంది హిందు భక్తులు దేశ విదేశాల్లో స్థిరపడి వున్నవాళ్లంతా తిరుమలకు చేరుకుని తమ ఇష్టదైవాన్ని దర్శించుకోవడానికి ఉవ్విళ్లూరుతుంటారు. ఇక గత ఏడాది మార్చిలో వెంకన్న హుండీకి 128కోట్లు రూపాయలు ఆదాయం లభించగా, ఏప్రిల్‌లో 127.50కోట్లు, మేనెలలో 130.5కోట్లు, జూన్‌నెలలో 123.76కోట్లు రూపాయలు, జులైనెలలో 139.45కోట్లు రూపాయలు,గత ఆగస్టునెలలోనూ హుండీకి 140.14కోట్లు ఆదాయం లభించింది.ప్రస్తుతం ఫిబ్రవరి నెల 28రోజుల హుండీ ఆదాయమే 114.19కోట్లరూపాయలు చేరుకోవడం రికార్డుగా టిటిడి వర్గాలు పేర్కొంటున్నాయి. ఫిబ్రవరి నెలకు సంబంధించి హుండీ ఆదాయం గణాంకాలు పరిశీలిస్తే ఫిబ్రవరి 27వతేదీ హుండీ ఆదాయం 5.71కోట్లు రూపాయలు, ఫిబ్రవరి 6వతేదీ హుండీ ద్వారా 5.33కోట్లు రూపాయలు, 8వతేదీ 5.07కోట్లు రూపాయలు, 4న 4.74కోట్లు, 19న 4.44కోట్లు వరకు ఆదాయం లభించింది.ఇక మిగిలిన రోజుల్లో వరుసగా సరాసరి 3.50కోట్ల రూపాయల నుంచి 4.20కోట్ల రూపాయలపైగానే ఆదాయం చేకూరింది.

ఫిబ్రవరినెలలో తిరుమలకు చేరుకున్న భక్తుల సంఖ్య సరాసరి 17.50లక్షలమంది వరకు ఉన్నారు. ఫిబ్రవరి 26వతేదీ ఆదివారం 81,170మంది భక్తులు స్వామివారిని దర్శనం చేసుకున్నారు. 25న 76,736మందిభక్తులు, 19న 79,555మంది భక్తులు, 12వతేదీ 80,969మంది భక్తులకు, 13న,18న రెండు రోజులు 71వేల మందిపైగా భక్తులు, ఫిబ్రవరి 5వతేదీ 78,340 మంది భక్తులకు దర్శనం కల్పించారు. పెరిగిన భక్తులతో బాటు శ్రీవారికి సమర్పించుకున్న మొక్కుల ద్వారా వడ్డీకాసులవాడి ఖజానాకు కాసుల వరద వెల్లువెత్తుతోంది.

## రేపు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'



**తిరుమల, మార్చి 1 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు 3వతేదీ(రేపు) శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఒ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్లకు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## సద్దుమణిగిన జిఒ 22ఎ

### పరిష్కారదిశగా ప్రభుత్వం చొరవ

**తిరుపతి,మార్చి 1ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని కొన్ని ప్రాంతాల్లో భూముల రిజిస్ట్రేషన్ నిషేధిత జాబితా విడుదలపై ఎట్టకేలకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి చొరవ తీసుకుని వివాదాన్ని పరిష్కరించారు. దీంతో తిరుపతి నగరంలోని తాళ్ళపాక అన్నమాచార్యుల వారి, టిటిడికి సంబంధించిన 75ఎకరాల భూముల రిజిస్ట్రేషన్‌లు యధావిధిగా చేసుకునేలా ఐజి రిజిస్ట్రేషన్స్, స్టాంప్స్‌కు లేఖరాశారు. అంతేగాక టిటిడి ఇచ్చిన నిషేధిత జాబితాను నిలుపుదలచేయాలని లేఖలో పేర్కొన్నారు. ఏళ్లతరబడి తిరుపతిలో పలు ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు జిఒ 22ఎ ఉపసంహరణతో ఊరటలభించింది.



## రేపటి నుంచి తిరుమల దేవుని తెప్పోత్సవాలు

### పలు ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 1ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల తెప్పోత్సవాలు మార్చి 3వతేదీ నుండి 7వతేదీ వరకు ఐదురోజుల పాటు వేడుకగా నిర్వహించనున్నారు. ఇందుకోసం వెంకన్న ఆలయానికి పక్కనే ఉన్న పవిత్ర స్వామి వారి పుష్కరిణిలో ఏర్పాట్లుచేశారు. ప్రతిరోజు రాత్రి 7గంటల నుండి 8గంటల వరకు ఈ తెప్పోత్సవాలు జరుగుతాయి.ఐదురోజులు జరిగే తెప్పోత్సవాల్లో తొలిరోజు మార్చి 3వతేదీ సాయంత్రం శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయసమేత శ్రీరామచంద్రమూర్తి అవతారంలో స్వామివారు తెప్పలపై మూడుచుట్లు విహరిస్తారు. రెండవరోజు 4వతేదీ రుక్మిణీసమేత శ్రీకృష్ణస్వామి అవతారంలో మూడుచుట్లు, మూడవ రోజు 5వతేదీ శ్రీదేవి భూదేవిసమేతంగా మలయప్ప స్వామి మూడుచుట్లు పుష్కరిణిలోచుట్టి భక్తులను అనుగ్రహిస్తారు. నాల్గవ రోజు ఉభయ దేవేరులతో కలసి ఐదుచుట్లు, ఐదవరోజు ఏడుచుట్లు తెప్పపై పుష్కరిణిలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఈ సందర్భంగా ఐదురోజులు ఆలయంలో జరిగే ఆర్జితసేవల్లో 3,4 తేదీల్లో తోమాలసేవ, అర్చన, సహస్రదీపాలంకారసేవ, 5,6తేదీల్లో తోమాలసేవ, అర్చన,ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవ, 7వతేదీ ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేసింది.

## యుద్ధప్రాతిపదికన అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్‌పనులు

### రూ.15కోట్లతో మొదటిదశ ప్రారంభం



**శ్రీకాళహస్తి,మార్చి1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం అభివృద్ధే అజెండా పరిపాలన అందిస్తున్న శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఒప్పించి పథకాలకు నిధులు సాధిస్తున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నో సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో రథోత్సవం సందర్భంగా విద్యుత్ శాఖ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాంతో ఇక్కడ భూగర్భ విద్యుత్ కేబుల్‌ను ఏర్పాటు చేయాలని 2 సంవత్సరాల క్రితం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలసందర్భంగా జరిగిన సమావేశంలో విద్యుత్ అధికారులతో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి చర్చించారు. అప్పటిలో మొదట రూ.4కోట్లతో తరువాత సంవత్సరం రూ.7కోట్లతో అంటూ అంచనాలు వేసుకున్నారు. అయితే ప్రస్తుతం రూ.15కోట్లతో పనులు చేపట్టారు. ముఖ్యంగా మొదటిదశలో నాలుగుమాడవీధుల్లో పనులు ప్రయోగాత్మకంగా చేపట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు గతానుభవం ఉన్న కంపెనీకి టెండర్ ఇచ్చారు.

**యుద్ధ ప్రాతిపదికపై పనులు:**

మహాశివరాత్రికి 50రోజుల ముందు పనులు చేపట్టారు. మహాశివరాత్రికి పనులు పూర్తి చేయాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి పనులు చేపట్టిన కంపెనీని కోరారు. ఈ మేరకు వారు పనులుచేపట్టారు. అయితే నాలుగు మాడావీధుల్లో ఒక్క నగరి వీధిలో మాత్రం రెండువైపులా పనులు పూర్తి చేయగల్గినారు. నెహ్రూవీధిలో ఒక వైపు తేరువీధిలో ఒక వైపు మాత్రం పూర్తి చేయగల్గినారు. అయితే పనుల నిర్వహణలో ప్రత్యేకంగా పర్యవేక్షణకు నియమించిన ఎఇఇ పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలన్నా అభ్యంతరాలు ఎదురయ్యాయి. ఇక శాఖా పరంగా కూడా వివిధ శాఖల సహకారం లభించలేదు. మున్సిపల్, పోలీసులు సహకరించటం లేదు. పోలీసులు పగలు పనులు చేయటానికి వీలులేదని పేచీపెట్టారు. ప్రస్తుతం తేరు వీధిలో పనులు వేగంగా చేపట్టారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల సమీక్షలో శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విద్యుత్ అధికారులకు ఉత్సవాలు పూర్తి అయిన వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కోరారు.ఈ మేరకు పనులు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తి అయితే ఇక నాలుగుమాడావీధుల్లో బయటకు విద్యుత్ లైన్లే కనబడవు.

**ఓం నమఃశివాయ: విద్యుత్‌లైట్లు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఓంకార నాదం వినిపించటమే కాకుండా రాత్ర వేళల్లో విద్యుత్ దీపాలు కూడా పంచాక్షరిని తలపించే విధంగా ఉండాలని ఎంఎల్‌ఏ సూచించారు.ఈ మేరకు విద్యుత్ లైట్లను ఏర్పాటు చేయాలని సూచించారు. దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చర్యలు తీసుకుంటున్నారు.నాలుగుమాడావీధుల్లో మొదటి దశలో కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేయాలని పరిశీలిస్తున్నారు.

## తొలిరోజే దాదాపు 92శాతం మందికి పెన్షన్ కానుక పంపిణీ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో డాక్టర్ వైఎస్‌రాజశేఖరరెడ్డి పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ఉదయం వేకువ జామునే ప్రారంభించారు.సాయంత్రానికి సుమారు 92శాతం మంది లబ్దిదారులకు పెన్షన్ అందిస్తున్నారు. ఏపీ ప్రభుత్వం జనవరి నుంచి వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు ఇతరులకు రూ.2500 పెన్షన్ మొత్తాన్ని 2750కి పెంచి అందిస్తున్నది.బుధవారం ఈ ఏడాది ఆరంభం నుంచి పెన్షన్లు పంపిణీకి సంబంధించి ఆరంభించిన ఆనవాయితీ ప్రకారం రోజు ప్రారంభం తొలిగంటల్లోనే పెన్షన్లు పంపిణీని ఆరంభించారు.

ఇలా చేయడం వలన అందుబాటులో వున్న పెన్షన్‌దారులకు తెల్లవారే సరికే పెన్షన్ కానుక చేతిలో ఉంటుంది.. రాష్ట్ర వ్యాప్తంగా 63,87,275(వీరిలో రెండు లక్షలకుపైగా కొత్తవారు) మంది లబ్దిదారులకు వీరిలో దివ్యాంగులు,దీర్ఘ కాలిక, వ్యాధిగ్రస్తులు,వివిధ రకాల వృత్తిదారులు ఉన్నారు. మొత్తం లబ్దిదారులకు రూ.1,759,99 కోట్లు పంపిణీ చేయతలపెట్టారు.వివిధ రకాల లబ్దిదారులకు పెన్షన్ అందించారు.

అవ్వతాతలు, వితంతు, ఒంటరి మహిళ, చేనేత,కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు,ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల ఇళ్ళలో సంతోషం వెల్లివిరిసింది.లబించిన సమాచారాన్ని అనుసరించి బుధవారం ఉదయం ఆరుగంటల సమయానికి 50శాతం మందికిపైగా లబ్దిదారులకు పెన్షన్ అందింది. సాయంత్రానికి 90శాతం మంది పెన్షన్ అందజేసారు.వివిధ కారాణాల వలన అందుబాటులో లేని లబ్దిదారులకు వరుస అయిదు రోజుల్లో పెన్షన్ అందిస్తారు.తగిన కారణాలుంటే ఆ తరువాత ఒకటి,రెండు దినాల్లోను పెన్షన్‌ను అందజేస్తారు.

## మురుగునీటి శద్ధి, వినియోగంలో ఎపి ముందంజ

**విజయవాడ,మార్చి1,ప్రభాతవార్తప్రతినిధి:** మురుగునీటి శుద్ధి, వినియోగంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న చర్యలు కారణంగా రాష్ట్రం జాతీయ స్థాయిలో ముందంజన నిలిచింది. నేషనల్ హైడ్రాలాజీ ప్రాజెక్టు వెలువరించిన తాజా నివేదికలో వివరించిందిమురుగునీటిని వృదా చేయకుండా శుద్ధి చేసి,పరిశ్రమల వినియోగానికి ఇతరత్రా వినియోగించే దిశలో ఎపి ప్రభుత్వం క్రియాశీలకంగా వ్యవహరిస్తోంది.14 పట్టణాలు,కొన్ని నగరాల్లో మురుగునీటి శుద్ధి ప్లాంట్లును ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది.శుద్ధి చేసిన నీటిని తిరిగి వినియోగించడాన్ని ఏపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.ఇలా శుద్ధి చేసిన నీటిని ఆక్వాకల్చర్‌కు అంటే చేపలు. రొయ్యల చేరువుల, పశుగ్రాసంసాగుకు. భూగర్భజలాల రీచార్చికి వినియోగిస్తున్నట్లు హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో 15శాతం మేర మురుగు నీటి శుద్ధి చేస్తున్నారు. అందులో 22శాతాన్ని తిరిగి ఉపయోగిస్తున్నారని హైడ్రాలాజీ ప్రాజెక్టు వెల్లడించింది.దేశవ్యాప్తంగా మురుగునీటి శుద్ధి 21శాతంగా ఉంది,అందులో 9శాతం మాత్రమే తిరిగి వినియోగిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో శుద్ధిచేసిన మురుగునీటిలో 22శాతం వినియోగిస్తున్నారు.15పట్టణాలు,నగరాల్లో రోజుకు 535.45 మిలియన్ లీటర్లు శుద్ధి సామర్ధ్యం ఉంది.ఇందులో రోజుకు 119.96 మిలియన్ లీటర్లుగా ఉందని హైడ్రాలాజీ ప్రాజెక్టు తెలిపింది.ఏపీలో మురుగునీటి సమస్యను పరిష్కరించే దిశలో మురుగునీటి శుద్ధి కేంద్రాలను విరివిగా వినియోగించాలని సిఎం జగన్ ఆదేశించారు. విజయవాడతో పలు నగరాల్లో పంటకాల్వపై నిర్దేశిత ప్రదేశాల్లో మురుగునీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు.భవిష్యత్తు అవసరాల్లో శుద్ధిచేసిన మురుగునీటి పరిశ్రమల్లోను వినియోగించాలని ఆదేశించారు.ఈ నీటిని స్టీల్‌ప్లాంట్‌తో సహా పలు భారీ పరిశ్రమలకు నీటి అవసరాలకు వినియోగించే అవకాశం ఉంది.

## వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణానికి శ్రీకారం



ప్రసన్న వరదరాజస్వామి ఆలయంలో వెలసిన గరుత్మంతుని విగ్రహాన్ని తొలగిస్తున్న పరిశీలిస్తున్న ఆలయ చైర్మెన్, అధికారులు

**శ్రీకాళహస్తి,మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న పురాతన మైన ఆలయం ప్రసన్న వరదరాజస్వామి ఆలయం జీర్ణోద్ధారణ పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. ఇక్కడి ఆలయ జీర్ణోద్ధారణకు సంబం దించి సుమారు పది నెలల క్రితం టెండర్లు పిలిచారు.కానీ పనులు ప్రారంభించ లేదు. దాంతో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికా రులను నిలదీసారు. అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం వల్ల పాలకులు మాట పడాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.సుమారు రూ.4 కోట్లతో ప్రసన్న వరదరాజస్వామి ఆలయాన్ని కొత్తది నిర్మించుటకు నిర్ణయిం చారు. వేల సంవత్సరాల క్రితం నిర్మించిన రాతి కట్టడ ఆలయం రోజు రోజుకు శిధిలావస్థకు చేరుకుంది. ఈ ఆలయాన్ని గుర్తించిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధన రెడ్డి వెంటనే పునర్నిర్మాణానికి ఆదేశించారు. ఈనేపథ్యంలో ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవాదాయశాఖ ఉన్నతాధి కారులకు చర్చించిన మీదట దేవాదాయశాఖ స్థపతి ఇక్కడ ఆలయ స్థితి గతులను పరిశీలించి ఆలయాన్ని పూర్తిగా పడగొట్టి కొత్త ఆలయాన్ని నిర్మించా లని సూచించారు.ఈ మేరకు సుమారు ఏడాది క్రితం ఆలయాన్ని పడగొట్టడానికి సుమూహూర్తంగా నిర్ణయించారు. రూ.4కోట్లతో కొత్త ఆలయ నిర్మాణానికి టెండర్లు పిలిచారు. అయితే ఏ కారణాల చేతనో పనులు ముందుకు సాగలేదు.

**ఇంజనీరింగ్ అధికారులతో పరిశీలనలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ పనుల్లో జాప్యం జరుగుతుంది. శివరాత్రి బ్రహ్మోత్సవాల పనుల్లో రెండు నెలల పాటు బిజీగా ఉన్న పాలకమండలి నాయకులు బుధవారం ఇంజనీరింగ్ అదికారులతో వరదరాజస్వామి ఆలయాన్ని పరిశీలించారు. వెంటనే ఆలయాన్ని పడగొట్టే పనులను చేపట్టారు. మొదట ధ్వజస్థంభం వద్ద తొలగిం పునకు శ్రీకారంచుట్టారు. నవంబర్‌లో జరిగేబ్రహ్మోత్సవాలను కొత్త ఆలయంలో నిర్వహించేలా పనులు జరగాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధికా రులను ఆదేశించారు. నిధులుండి కూడా ఇలా జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. అధి కారుల ఉదాసీనతా? కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా? అని ప్రశ్నిం చారు. పనులు వెంటనే చేపట్టి యుద్ధ ప్రాతిపదికపై పూర్తి చేయాలని దిశ దెశ నిర్దేశం చేసారు. బుధవారం ఆలయంలోని మూలవిరాట్టు మినహాయించి జయ విజయులు, గరుత్మంతుడు, హనుమంతు విగ్రహాలతోపాటు ధ్వజస్థంభం తొలగింపుకు పంచనామా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు రెవెన్యూ,పోలీస్ అధికారులు హాజరయ్యారు. ఆలయాధికారులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సమక్షంతో విగ్రహాల తొలగింపు ప్రారంభించారు. కాగా అంతర్గత పనులు పూర్తి అయిన తరువాత మూలవిరాట్టు పనులు చేసేలా చైర్మెన్ సూచించారు.ఈ కార్యక్రమాల్లో ఆలయ ఎఇఒలు సతీస్‌మాలిక్, ప్రసాద్, లోకేష్‌రెడ్డి ఆలయ ఇఇ మురళీధర్‌రెడ్డి, ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.



శ్రీసిటీలో శ్రీలంక అధికారులతో రవీంద్ర సన్నారెడ్డి

## శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయండి

### ఆహ్వానించిన శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్

**తడ, మార్చి 1 ప్రభాతవార్త:** శ్రీలంకలో శ్రీసిటీ తరహా పారిశ్రామికవాడ ఏర్పాటు చేయాలని అక్కడి ఉన్నతాధికారులు బుధవారం కోరారు. తడకు సమీపంలోని శ్రీసిటీ సెజ్‌ను శ్రీలంక డిప్యూటి హైకమిషనర్ డాక్టర్ డి.వెంకటేశ్వరన్ సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డితో ఆయన ముఖాముఖి చర్చలు జరిపారు. చెన్నైలోని శ్రీలంక డిప్యూటి హైకమిషనర్‌తో పాటు వచ్చిన బృందం శ్రీసిటీ మౌలిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణాన్ని నేరుగా పరిశీలించి ప్రశంసించారు. శ్రీలంకకు చెందిన ఎవర్టెన్ టి పరిశ్రమను సందర్శించారు. అక్కడి టీ ఉత్పత్తులు కార్మికుల పని తీరును స్వయంగా తెలుసుకున్నారు. మేకిన్ ఇండియా తరహాలో మేకిన్ శ్రీలంక అభివృద్ధికి తమ ప్రభుత్వం ముందుకు వెళుతోందని వెంకటేశ్వరన్ ఈ సందర్భంగా చెప్పారు. శ్రీలంకలో పెట్టుబడి అవకాశాలు, ఇతర ప్రయోజనాల గురించి వివరించారు. ఏళ్ల తరబడి భారత్‌తో తమకున్న బలమైన అనుబంధాన్ని ప్రస్తావిస్తూ ఇరు దేశాల వ్యాపార బంధం మరింత పటిష్టం చేసుకోవడానికి పరస్పర సహకారం ఎంతైనా అవసరమన్నారు. శ్రీలంకలో శ్రీసిటీ మోడల్ ఇండస్ట్రియల్ సిటీని ఏర్పాటు చేయాలంటూ శ్రీసిటీ ఎండీకి ఆయన ఆహ్వానం పలికారు. శ్రీసిటీ సందర్శనకు వచ్చినందుకు శ్రీలంక అధికారులకు రవీంద్ర సన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపి దీనిని తామెంతో గౌరవప్రదంగా భావిస్తున్నామన్నారు. ఈ పర్యటన ఫలితంగా ఇరు దేశాల వ్యాపార సంబంధాలు మరింత పటిష్ట మవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డిప్యూటి హైకమిషనర్‌కు శ్రీసిటీ తరపున జ్ఞాపికను అందజేశారు.

## గణనాధుని దర్శించిన ట్రావెన్‌కోర్ రాజమాత



రాజమాతకు స్వామివారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే బాబు,చైర్మన్, ఇఒలు. చిత్రంలో గజల్ శ్రీనివాస్

**కాణిపాకం, మార్చి 1 ప్రభాతవార్త:** కేరళ రాష్ట్రం తిరువనంతపురం ట్రావెన్‌కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీబాయి బుధవారం రాత్రి సత్య ప్రమాణాలకు నెలవైన కాణిపాకం శ్రీవర సిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. దేవాలయాల జీర్ణోద్ధరణ, సనాతన ధర్మం విషయంపై విశేష కృషి చేసిన ట్రావెన్‌కోర్ రాజమాతను గురువారం తిరుపతిలో సేవ్ టెంపుల్స్ భారత్ సంస్థ ఆధ్వర్యంలో సనాతన ధర్మ భారతి పురస్కారంతో సత్కరించనున్నారు. ఈసందర్భంగా తిరుపతి విచ్చేసిన రాజమాత బుధవారం రాత్రి కాణిపాకం చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రాజమాతకు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్. బాబు ఆధ్వర్యంలో ఆలయ పాలకమండలి చైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ ఎ.వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి దర్శనఏర్పాట్లుచేశారు. అనంతరం రాజమాత ఆలయంలో స్వామివారి సేవలో పాల్గొన్నారు. అలాగే శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా రాజమాత గౌరీ లక్ష్మీ బాయి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆమెకు వేద మండపంలో వేదాశీర్వచనం చేయగా ఎమ్మెల్యే బాబు, ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఈఓ వెంక టేశులు స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి, సేవ్ టెంపుల్ సభ్యులు, ప్రముఖ గాయకుడు గజల్ శ్రీనివాస్, ఆలయ ఎఇఒ విద్యాసాగర్‌రెడ్డి,సూపరెండెంట్‌లు శ్రీనివాస్, కోదండపాణి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

**ఆలయానికి గజరాజుని అందించేందుకు కృషిచేస్తా: రాజమాత**

కాణిపాకం దేవస్థానంకు గజరాజుని అందించేందుకు తనవంతు కృషి చేస్తానని తిరువనంతపురం ట్రావెన్ కోర్ రాజమాత అశ్వతి తిరుణళ్ శ్రీరాణీ గౌరీ లక్ష్మీ బాయి హామీఇచ్చారు. ఆలయానికి గజరాజును అందించాలని ఆలయ దర్శనార్థం విచ్చేసిన రాజమాతకు ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, ఇఒ వెంకటేశులు స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్‌బాబు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరువనంతపురం పద్మనాభ స్వామి ఆలయానికి కూడా అస్సాం రాష్ట్రం నుండి గజరాజును తెప్పించినట్లు తెలిపారు.


**తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్**
5-10-193, 2వ అంతస్తు, "HACA భవన్", పబ్లిక్ గార్డెన్స్ ఎదుట, హైదరాబాద్- 500 004.
CIN:UO1407TG2015SGC097542

నెం.SSDC/QC05/ డిస్పోజల్ ఆఫ్ నాన్-సీడ్/2022-23 సంక్షిప్త టెండరు ప్రకటన తేదీ:01.03.2023

TSSDCL, హైదరాబాద్ వారు బెంగాల్‌గ్రామ్ నాన్-సీడ్ స్టాకుల విక్రయానికి ఇ-టెండర్లు ఆహ్వానించుచున్నారు. సవివరమైన నియమ నిబంధనలతో కూడిన షెడ్యూల్ వెబ్‌సైటు https://tender.telangana.gov.in పై లభ్యంగా గలదు. ఇ-పోర్టల్ యొక్క సాంకేతిక హెల్ప్‌డెస్క్: 7337445545/6309339690, 7337445546/ 9912756216. సపోర్ట్ ఇ-మెయిల్ ఐడి: tseprocsupport@ vupadhi.com. విచారణ కోసం సంప్రదించండి TSSDCL:040-23236088/tssdcqualitycontrol@gmail.com.

DIPR.No.12933-PP/CL/Advt/1/2022-23 తేదీ: 01.03.2023 సం/-మేనేజింగ్ డైరెక్టర్, (డా.కే.కేశవులు)



**isfc ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రై లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయం యూనిట్ నం. 8-2-269/2/52, ప్లాట్ నం.52, సాగర్ సొసైటీ, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034

**డిమాండు నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్టు యాక్ట్, 2002 ("చట్టం") విభాగము 13(2) క్రింద సెక్యూరిటీ ఇంట్రెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్") ద్వారా చదువదగు రూల్ 3 క్రింద జారీ చేయదగునది.

దిగువ సంతకందారు తెలుపబడిన చట్టం క్రింద ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేటు లిమిటెడ్ (ISFC) యొక్క అధీకృత అధికారి అయినందున చట్టం యొక్క విభాగము 13(12) యందు రూల్ 3 ప్రకారం ఇవ్వబడిన అధికారములను వినియోగిస్తూ చట్టపు విభాగము 13(2) క్రింద దిగువ తెలుపబడిన తేదీన రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారులకు సవివరమైన డిమాండ్ నోటీసును ఈపాటికే జారీ చేసియున్నారు. (అందరూ ఒక్కొక్కరుగా లేదా ఏకమొత్తంగా "ఆబ్లిగేటర్లు"/వారసులు/చట్టరీత్యా ప్రతినిధు(లు)గా ఈ క్రింద లిస్టు చేయబడిన వారందరూ, పేర్కొనబడిన డిమాండ్ నోటీసులో తెలుపబడిన మొత్తాన్ని 60 రోజులలోపు చెల్లించాల్సిందిగా డిమాండ్ చేయబడినారు. ఇట్టి నోటీసులు రిజిస్టర్డు పోస్టు A.D. ద్వారా పంపబడినవి మరియు దిగువ సంతకందారు వద్ద లభ్యంగా గలవు. మరియు తెలుపబడిన ఆబ్లిగేటర్(లు)/ వారసులు/చట్టబద్ద ప్రతినిధులు, ఒకవేళ ప్రతిని సేకరించదలచినచో దిగువ సంతకందారు నుండి అన్ని పనిదినాలలో సాధారణ కార్యాలయ వేళలందు సేకరించవచ్చును.

పై సంబంధములో, మరొకసారి తెలుపబడిన ఆబ్లిగేటర్లు/చట్టబద్ధవారసులు/చట్టబద్ద ప్రతినిధులకు ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోపు (ISFC) వారికి ఈ దిగువ పేర్కొనబడిన పేర్లకు ఎదుటి మొత్తాన్ని చెల్లించాల్సిందిగా తెలుపబడుచున్నారు. కాలమ్(డి)యందు తెలుపబడిన మొత్తాన్ని వాపసు చేసేంత వరకు రుణ ఒప్పందాలు మరియు ఇతర పత్రాలు ఒకవేళ ఉన్నట్లయితే వాటి ప్రకారం తదుపరి వడ్డీతో సహా చెల్లించాల్సి ఉంటుంది. రుణ మొత్తాన్ని వాపసు చెల్లించేందుకుగాను, రుణగ్రహీతల ద్వారా (ISFC) వద్ద దిగువ తెలుపబడిన ఆస్తులు తనఖా పెట్టబడినవి.

| రుణ ఖాతా నం. | రుణగ్రహీత పేరు/హామీదారులు | తేదీ నాటికి బకాయి మొత్తం | 13(2) నోటీసు తేదీ మరియు NPA తేదీ |
|---|---|---|---|
| 109138000002 & 109137000003 | 1. కొల్లుమల్ల వీరమణి సత్యనారాయణ 2. కొల్లుమల్ల వీరమణి 3. శ్రీ సూర్య ఎడ్యుకేషనల్ సొసైటీ | మొత్తం బకాయి రూ.63,07,623/- (రూపాయలు అరవై మూడు లక్షల, ఏడువేల, ఆరువందల మరియు ఇరవై మూడు మాత్రమే) 13.02.2023 వరకు వడ్డీతో సహా మరియు తిరిగి చెల్లింపు వరకు భవిష్యత్ వడ్డీతో | 13(2) నోటీసు తేదీ: 23.02.2023 NPA యొక్క తేది 31.08.2022 |

**సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టబడిన ఆస్తుల వివరములు**

తూర్పు గోదావరి జిల్లా, ఏలేశ్వరం మండలం, ఎర్రవరం గ్రామ & పంచాయత్ వద్ద వున్న ఎక. 0.53 సెంట్లు లేదా 0.214 హెక్టార్ల విస్తీర్ణం, సర్వే నెం. 163/4 లోని ఓపెన్ ప్లాట్ మొత్తం అంతా. **సరిహద్దులు: తూర్పు:** బుద్దన్న మరియు వీరన్న వగైరా చెందిన భూమి. **పడమర:** ఏలేరు కాల్వ. **ఉత్తరం:** గొర్లా వీరభద్రాచార్య మరియు ఇతరులకు చెందిన భూమి. **దక్షిణం:** బుద్దన్న మరియు ఇతరులకు చెందిన భూమి.

* రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు తేదీ వరకు సంభవించు ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, చార్జీలు వగైరా, పైన పేర్కొన తేదీలలో ఆయా డిమాండు నోటీసులలో పేర్కొన్న రేటు వద్ద అదనపు వడ్డీ, తదుపరి వడ్డీతో. పైన తెలిపిన విధంగా ISFC కి చెల్లించుటలో సదరు ఆబ్లిగేటర్స్ విఫలమైనచో, అపుడు సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద స్థిరాస్తులు/పై సెక్యూర్డ్‌ఆస్తులపై ISFC ప్రొసీడ్‌అగును మరియు పరిణామాలు మరియు ధరలకు అనుగుణంగా సదరు ఆబ్లిగేటర్స్ /చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు వర్తించు నిబంధనలను అన్నింటినీ భరించవలసి ఉంటుంది.

ISFC యొక్క ముందస్తు లిఖితపూర్వక అనుమతి లేకుండా లేదా అమ్మకం, లీజు రూపంలో పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తి/స్థిరాస్తులను బదిలీ చేయుటకు సదరు చట్టం క్రింద సదరు ఆబ్లిగేటర్స్ /చట్టపరమైన వారసులు/చట్టపరమైన ప్రతినిధులు నిషేధించబడినారు. నిబంధనలు లేదా చట్టం యొక్క ఏర్పాట్లను అతిక్రమించిన లేదా అతిక్రమించే ఏవ్యక్తికి అయినా చట్టం క్రింద ఏర్పాటు చేసిన విధంగా జరిమానా లేదా/మరియు జైలుశిక్ష విధించు అవకాశంకలదు.

ప్రదేశం : తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేదీ : 02.03.2023 ఇండియన్ స్కూల్ ఫైనాన్స్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

వార్త

అర్హత లేనివారే పొగడ్తలంటే అత్యాశ పడతారు.

-ప్లూటార్క్

# కల్తీకి 'కాపలా'దారులెవరు?

ధర్మాధర్మాలు తెలియవని కాదు, మొదటిది ఒంటబట్టడం లేదు, రెండోది విడిచిపెట్టడం లేదన్నట్లుగా ఉంది కల్తీ విషయంలో పాలకపెద్దలు అనుసరిస్తున్న తీరు. ప్రజాసంక్షేమమని పదేపదే చెప్పుకునే పెద్దలకు కల్తీవల్ల జరుగుతున్న అరిష్టాలు, అనర్థాలు, నష్టాలు గూర్చి తెలియంది కాదు. దేశవ్యాప్తంగా కల్తీ కారణంగానే కోట్లాది మంది రోగపీడితులవుతున్నారు. లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. మరికొందరు యేళ్లతరబడి మంచానికే పరిమితమై కృంగికృశించి ప్రాణాలు వీడుస్తున్నారు. ఈ కల్తీ పొగమంచులా విస్తరించిపోతున్నది. తినే పప్పులో కల్తీ, నూనెలో కల్తీ, కారంలో కల్తీ, చివరకు ప్రాణాపాయ స్థితినుండి కాపాడే అత్యవసర మందుల్లో కల్తీ. అంతే కాదు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసి పిల్లల నుంచి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అదీ అనకుండా అంతా కల్తీమయంగా మారిపోతున్నది. రానురాను ఈ కల్తీ మనిషి మనుగడకే ప్రమాదం వాటిల్లే సూచనలు కన్పిస్తున్నాయి. తాజాగా హైదరాబాద్ నగర శివారులో పిల్లలు తినేచాక్లెట్లు, బిస్కెట్లేకాక కాలం చెల్లిన మందులు, సబ్బులు, షాంపోలు వంటివాటిని రీప్యాకింగ్ చేసి ఎక్స్‌పయిరీ డేట్‌లు మార్చి అమ్ముకుంటున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. సాధారణంగా ఎక్స్‌పైరీ అయిన వస్తువులను ధ్వంసంచేయడానికి కంపెనీలకు ఒక ప్రక్రియ ఉంటుంది. కొన్ని సంస్థలు వాటిని చెత్తగా మార్చివేయడమో లేక దగ్ధం చేయడమో చేస్తాయి. ఇంకొన్ని పేరుమోసిన కంపెనీలు కాలంచెల్లిన వస్తువులను ధ్వంసం చేయడానికి ప్రత్యేకంగా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను ఏర్పాటు చేసుకుంటాయి. ఇలా కాలంచెల్లిన వస్తువులను కొందరు దళారులు ధ్వంసం చేయకుండా దారిమళ్లించి ఈ నకిలీ వ్యాపారు లకు ఒక వ్యూహం ప్రకారం అందచేస్తున్నారు. నగర శివారులోని బోడుప్పల్‌లో ఒక భవనాన్ని అద్దెకు తీసుకొని రహస్యంగా ఈ నకిలీదందా గత రెండేళ్లుగా సాగిస్తున్నట్లు తెలిసింది. ఎక్స్‌పయిరీ అయిన వస్తువులను అవి ఏ దశలో ఉన్నా కొత్తగా రీప్యాకింగ్ చేసి తాజాగా ఎక్స్‌పయిరీ తేదీలతో లేబుల్స్ అంటించి మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. ఇలావీరు దాదాపు రెండువందలకు పైగా వస్తువులను ఈ నకిలీ వ్యాపారం ద్వారా మార్కెట్లోకి పంపినట్లు ప్రాథమిక దర్యాప్తును బట్టి తెలుస్తున్నది. ఈ కల్తీ,కాలం చెల్లిన తినుబండారాలు, మందుల ద్వారా ఎన్ని లక్షల మంది వ్యాధులబారిన పడ్డారో చెప్పలేం. పోలీసులకు సమాచారం అందడంతో మంగళవారం ఆకస్మికంగా దాడి చేసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అయితే ఈ కల్తీని అరికట్టేందుకు నెలనెలా వేలాది రూపాయలు జీతభత్యాల రూపేణా ప్రజాధనాన్ని తీసుకుంటున్న సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారో అర్థంకాదు. కల్తీ,నాసిరకం వస్తువులు ఇంత ప్రమాదకరంగా మారుతున్నా అంతటా వ్యాపిస్తున్నా అడిగేవారు, అడ్డగించే వారు కరవైపోయారేమోననిపిస్తున్నది. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి, కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. ఒకటి విడిచి మరొకటి ఉండదు. అందుకే పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. మరోకపక్క దీన్ని అరికట్టేందుకు పటిష్టమైన చట్టాలే చేశారు. కల్తీ, నాసిరకాన్ని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకునేందుకు కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి దేశవ్యాప్తంగా వేలసంఖ్యలో అధికారులను నియమించారు. సదరు చట్టాలు కానీ, ఆ అధికారులు కానీ ఈ కల్తీని నిరోధించలేకపోతున్నారు. అప్పుడప్పుడు జనం కన్నీళ్లు తుడవడానికి తమ ఉనికిని గుర్తు చేయడానికి మొక్కుబడిగా దాడులు చేస్తున్నారేతప్ప ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటున్న కల్తీని నిరోధించేందుకు నిర్మాణాత్మక, పటిష్టమైన చర్యలు చేపట్టి పునరావృతం కాకుండా చేయలేకపోతున్నారు. ఈ కల్తీ ఎక్కడో మూడోకంటికి తెలియకుండా ప్రజలకు చేరుకుంటున్నదంటే అదేమీ లేదు. ఇందులో రహస్యమేమీలేదు. పరిశోధించి, పరిశీలించి రాత్రింబవళ్లు శ్రమించి మాటువేసి పట్టుకోవాల్సిన పని అంతకంటే లేదు. కల్తీ తయారీ రహస్యమేమోకానీ అమ్మకాలు మాత్రం బహిరంగంగానే జరుగుతున్నాయి. ఇదెక్కడో మారుమూల గ్రామాల్లో జరగడం లేదు. పబ్లిక్‌గా ప్రదర్శించి అమ్ముకుంటున్నారు. ఇక్కడా, అక్కడా అని తేడా లేకుండా దేశంలోని అన్ని పట్టణాల్లో చివరకు కేంద్ర మంత్రులు, ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, సీనియర్ అధికారులు కొలువై ఉండే రాజధాని నగరాల్లో సైతం ఈ కల్తీ వ్యాపారం నిరాటంకంగా జరుగుతున్నది. అమాయక ప్రజలు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ప్రస్తుతం దొరికిన ముఠా కూడా హైదరాబాద్ నగర శివారులో బోడుప్పల్‌లో పట్టుబడడం గమనార్హం. ఇక నూనెల్లో జరుగుతున్న కల్తీ కోట్లాది మంది ఆరోగ్యాన్ని కాటువేస్తున్నది. పాలల్లో కల్తీ మానవ జీవనాన్నే ప్రశ్నార్థకం చేస్తున్నది. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి పాలను తయారు చేసి అమ్ముతున్నారంటే పరిస్థితి ఏస్థాయి వరకు వెళ్లిందో అర్థం చేసుకోవచ్చు. చివరకు ప్రాణభిక్షపెట్టే మందులు అటూ ఇటూ అయినా ప్రాణాలను కబళిస్తాయని తెలిసి కూడా కాలం చెల్లిన వాటిని మార్కెట్లోకి పంపుతున్నారంటే ఏమనుకోవాలి? ఇవన్నీ పాలకులకు తెలియందికావు. కొందరు అవినీతి అధికారులే ఈకల్తీ సామ్రాజ్యానికి కాపలాదారులుగా వ్యవహరించడం దురదృష్టకరం.ఇప్పటికైనా పాలకులు కల్తీవిషయంలో పటిష్టమైన చర్యలు తీసుకోకపోతే మనిషి మనుగడకే ప్రమాదకరంగా మారే అవకాశాలున్నాయి.

పేరుపోతే తిరిగి సంపాదించడం కష్టం జీవితానికి అత్యంత విలువైన ఆభరణాలలో ఒకటైన ప్రవర్తనను కోల్పోవడం అంటే సర్వస్వాన్ని కోల్పోవడమే.



జె.హావెస్

మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో మంచివాళ్లు అని, నచ్చనివాళ్లు దేనిలోనూ మంచివారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు.



హాలిఫాక్స్

## ప్రజావాక్కు

### రైతులు సంతోషంగా లేరు!

రాష్ట్రంలోగతనాలుగేళ్లుగా కరవుమాట లేదంటూ ముఖ్యమంత్రి అదేదో తన గొప్పతనంగా చెప్పుకోవడం సిగ్గుచేటు. విస్తారంగా వర్షాలు కురిసినమాట యదార్థం.ఒక్క మనరాష్ట్రంలోనే కాదు, వర్షాలు దేశమంతా సమృద్ధిగా కురిశాయి. అయినా రాష్ట్రంలో రైతుల రుణభారం పెరిగింది. రైతుల ఆత్మహత్యలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగిపోయాయి. గిట్టుబాటు ధరలు లేక రైతులు భూములు బీడు పెడుతున్నారు. పండించిన ధాన్యం కొనే నాథుడు లేక కల్లాల్లోనే ఉండిపోయింది. ఉల్లి రైతులకు కన్నీరు మిగిలింది. పత్తి, మిర్చి వంటి పంటలు అధిక వర్షాలకు పూర్తిగాదెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గిపోయాయి. సాగునీటి వనరులు సరైన నిర్వహణ లేక శిథిలావస్థకు చేరుకున్నాయి.రాయలసీమ రైతులపరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వ్యవసాయ పంప్‌సెట్లకు విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలు ఎండిపోతున్న వార్తలు వస్తున్నాయి. అయినా ముఖ్యమంత్రి బడాయి కబుర్లు చెప్పడం సిగ్గుచేటు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నిర్లక్ష్య ధోరణి

మెడికో విద్యార్థి మరణం లక్షలాది గిరిజన కుటుంబాల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా ఉంది. మా పట్ల ఇంత వివక్ష ఎందుకు అని అశేష గిరిజన విద్యార్థినీ విద్యార్థులు ఆవేదన చెందుతున్న దురదృష్టకర పరిణామాలు ఇప్పుడు మనదేశంలో తలెత్తడం బాధాకరం. మన 21వ శతాబ్దంలో పయనిస్తూ అశేష శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోభివృద్ధి సాధిస్తున్నా, దళితులు, మైనార్టీలు, గిరిజనుల పట్ల వివక్షతా భావం నుండి బయటపడలేకపోవడం నిజంగా సిగ్గుచేటు. సీనియర్ వైద్య విద్యార్థి వేధింపులుభరించలేక మెడికోవిద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డ పరిస్థితులు, కన్నవారి మానసిక వేదన గురించి తెలుసుకొంటే హృదయం ద్రవిస్తోంది. తమబిడ్డను వేధిస్తున్నారని తల్లిదండ్రులు ఫిర్యాదు చేసిన వెంటనే కాలేజీ యాజమాన్యం సరైనరీతిలో స్పందించి ఉంటే ఇటువంటి దురదృష్టకర పరిస్థితి వచ్చేది కాదన్నది విస్పష్టం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### వికలాంగుల కాలనీలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు గృహ వసతి కోసం ప్రభుత్వ స్థలాలలో ప్రభుత్వ ఆర్థిక సహాయంతో వికలాంగుల కోసం కాలనీలు ఏర్పాటు చేయాలి. వారికి ఆ కాలనీలలో తగిన వసతిసౌకర్యాలుకల్పించాలి. వికలాంగుల గృహవసతి కోసం తెలంగాణ ప్రభుత్వంకృషి చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఆరిపోతున్న విద్యా దీపాలు

ఉజ్వల భవితకు బాటలు వేసుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాల్సిన విద్యాదీపాలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాల్సిన భావిపౌరుల బలవన్మరణాలకు పాల్పడుతూ కన్నవారి కలలను చిదిమేస్తుండడం ఆందోళన కలిగిస్తుంది.మానసికఒత్తిళ్లు,అభద్రతాభావం ఆత్మనూన్యత, వ్యసనాలు, తోటివిద్యార్థుల హేళనలతో కుంగిపోతూ క్షణికావేశానికి గురై విలువైన జీవితాలను తృణప్రాయంగా పోగొట్టుకుంటున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే ఒత్తిడిని తట్టుకునేలా తమ పిల్లలను తీర్చిదిద్దాలి. మార్కులు, ర్యాంకుల లక్ష్యాలను నిర్దేశించకూడదు. పాఠ్యప్రణాళికలో క్రీడలు, యోగ, సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి చేయాలి. వీటి ద్వారా విద్యార్థులకు చదువులఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. విద్యాలయాలలో కౌన్సిలింగ్ కేంద్రాల ఏర్పాటుతో బలవన్మరణాలు నివారించవచ్చు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### విషసంస్కృతి

మానవ సమాజంలో అతిజుగుప్సాకరమైన,హేయమైన తెగులు ఒకటి ప్రవేశించింది. అది విషపూరితమైన కలుపు మొక్కలా మొలకెత్తింది.దానినుండి ఉత్పత్తి అయ్యే విషవాయువులు గగనతలం నుండి భూమిపైకి దూసుకురావడం దిగ్భ్రాంతికి కలుగచేస్తుంది. సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తోంది. తోటి స్త్రీ ప్రయాణికురాలిపై మదమెక్కినమగజాతికి చెందిన దుష్టులు, దుర్మార్గులు నీచాతినీచంగా మూత్రవిసర్జన చేయడం నైతికంగా సమాజం ఎంత భ్రష్టుపట్టిపోయిందో సూచించింది. ఆ నీచున్ని నేరగాళ్లను తక్షణం కఠినంగా శిక్షించకుడా ప్రభుత్వాలు తమ అసమర్థతను కప్పిపుచ్చుకుంటూ అలసత్వాన్ని ప్రదర్శిస్తూ ఆ నేరాలు మద్యం మత్తులో జరిగినవేనంటూ చెప్పడం అత్యంత దురదృష్టకరం. ఇలాంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకుంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లే అవుతుంది.

-బి.ఎన్. సత్యనారాయణ, హైదరాబాద్

### మనోహర్ వ్యాఖ్యలు సరికాదు!

ముఖ్యమంత్రి తాడేపల్లి నుంచి తెనాలికి హెలికాప్టర్‌లో ప్రయాణించడాన్ని జనసేననేత నాదెండ్ల మనోహర్ తప్పు పట్టడం సరికాదు. ఎందుకంటే రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉంది. ముఖ్యమంత్రికి నడుం నొప్పివంటి ఆరోగ్య సమస్యలుఉండి ఉండవచ్చు.ఆపైన కాన్వాయికి కిరాయి వాహనాల సమస్య కూడా ఉంది. భద్రతా కారణాలు మరో సమస్య. దారి పొడవునా చెట్లన్నీ నరకాలన్నా పెద్దపని. ఈ కారణాలతో వారు హెలికాప్టర్‌లో ప్రయాణం చేయడమే ఉత్తమం.

-జి.ఆర్. కృష్ణ, ఏలూరు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామీణ నిరుద్యోగాన్ని నివారించలేరా?

**గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరి గిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదా యక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధా నంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధ మైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.**

డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి

భారతదేశంలో గ్రామీణ జీవన విధానం, సంస్కృతి సంప్రదాయాలు ఆచారా వ్యవహారాలు పూర్వకాలం నుండి ఆనవాయితీగా వస్తున్న విధానమే! భారతీయ గ్రామీణ జీవన విధానం స్వయం పోషక ఆర్థిక వ్యవస్థతో కూడుకున్న జీవన విధానంగా పేర్కొనబడిన విషయాన్ని ఒకసారి చరిత్ర పుటలు తిరిగేస్తే బట్టబయలు అవుతుంది. గ్రామీణ ప్రాంతాలలోని కుటుంబాలకు యేడాదికి వంద రోజుల పని కల్పించడం ద్వారా సామాజిక ఆహార భద్రతను పెంపొందించడం వంటి సమున్నత లక్ష్యాలతో మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రారంభమైంది. దీన్ని క్రమంగా నీరుగార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఉపాధి హామీ పథకం కింద దేశంలో గత ఆరేళ్లుగా కూలీలకు యేటా సగటున 50 రోజుల కంటే తక్కువగా పని దక్కుతుంది. ఈ సమాచారాన్ని ఇటీవల పార్లమెంటు సమావేశంలో ప్రభుత్వమే వెల్లడించింది. దీన్ని బట్టి దేశంలో ఈపథకం అమలు ఎలాఉందో అర్థం అవుతుంది.దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అత్యంత ప్రభావిత పథకాల్లో ఒకటిగా ఉపాధి హామీకి లభించింది. క్రితం అమల్లోకి వచ్చిన ఈ పథకం ద్వారా యేటా దాదాపు 16 కోట్ల మందికిపైగా ఉపాధి పొందుతున్నారు. పథకం పరిధి, విస్తరించడం వల్ల బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్లు ప్రతి సంవత్సరం వినిపిస్తున్నాయి. ఈ పథకం అమలు తర్వాత గ్రామీణ భారతంలో గణనీయమైన మార్పువచ్చింది. లబ్ధిదారుల్లో 90 శాతానికిపైగా షెడ్యూలు కులాలు,షెడ్యూల్ తెగలు, వెనుకబడిన వర్గాల వారున్నారు. అయితే గ్రామీణ పేదలకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంపై ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రామీణ ప్రాంత వాసులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తే ప్రమాదం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వం 2022-23 వార్షిక బడ్జెట్లో పథకానికి రూ.73వేల కోట్లను కేటాయించింది. సవరించిన అంచనాల్లో అది 89 కోట్లకు దాటింది. అంతకుముందు బడ్జెట్లో రూ.73వేల కోట్లు ప్రకటించారు. ఈ సంవత్సరం వార్షిక బడ్జెట్లో నెరటితో పోలిస్తే నిధులను బారుగా తగ్గించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో రైతుల సౌలభ్యం కోసం రూ.151 కోట్లతో ధాన్యం ఆరబోతకు కల్లాలను నిర్మించింది. దానికి కేంద్రం అనుమతించలేదు. ఈ నిధులను తెలంగాణ నుంచి రికవరీ చేయాలని నోటీసులు కూడా ఇచ్చింది. దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. వాస్తవానికి ఉపాధి హామీ పథకం కింద తీర ప్రాంతాల్లో చేపలను ఆరబెట్టేందుకు కల్లాలు నిర్మాణాలు జరుగుతాయి. కేంద్రం వాటిని వ్యతిరేకించడం విమర్శలకు దారితీసింది. ఎన్డీయే ప్రభుత్వం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత యూపిఏ సర్కారు అమలు పరిచిన పథకాల ప్రాధాన్యతను తగ్గిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా ఉపాధి హామీ పథకంలో తనదైన ముద్రను చాటేందుకు మార్పులు, చేర్పులు చేపట్టే కొత్త కొత్త నిబంధనలు తెస్తున్నట్లు నిపుణులు విమర్శిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఈ పథకం 100 రోజుల పనులను కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నప్పటికీ 2021-22లో సగటున 50 రోజులు, 2021లో 52 రోజులు మాత్రమే పని దక్కింది. దీన్ని బట్టి చూస్తే భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత మరింత పెరిగే ప్రమాదం లేకపోలేదు. గ్రామీణ నిరుద్యోగం రేటు 9.6 శాతం కాగా పట్టణ ప్రాంత నిరుద్యోగం రేటు 7.7 శాతం, భారతదేశంలో నిరుద్యోగం రేటు ఎనిమిది శాతానికి చేరుకుంది. యేడేళ్ల కాలంలో యువత సగటు నిరుద్యోగం 42.6 శాతం. ప్రస్తుతం యువతలో నిరుద్యోగం రేటు 34 శాతం ఉన్నట్లు



సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ ధృవీకరించింది. తను కూర్చున్న చోటనే తిండి దొరకాలని ఆలోచనతో ఆధునిక సమాజం ఉంది.అయితే కూర్చుని తింటే కొండలైనా కరిగిపోతాయి అన్నది సామెత కాదు అక్షరాల నిజం. ఎందుకంటే ఒకసారి భారతీయ జీవన విధానాన్ని ముఖ్యంగా గ్రామీణ ఆర్థికవ్యవస్థ కుప్పకూ పోవడానికి కారణం వెతుక్కోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి. సాంప్రదాయక జీవన వ్యవస్థ, స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుండి పారిశ్రామిక, ఆధునిక పనిముట్లు గ్రామీణ ప్రాంతాలకు చేరడం గ్రామీణ ప్రాంతాలలో తరతరాలుగా నమ్ముకొని జీవనం సాగిస్తున్న కులవృత్తులు కనుమరుగైపోతున్నాయి. కాబట్టి గ్రామీణ యువత సాంప్రదాయక విధానాలను వీడి ఆధునిక జీవన విధానానికి అలవాటుపడడంతో ఉద్యోగఅవకాశాల కోసం వెతుకులాట మొదలయింది. భారతీయ జనభా 135 కోట్లకు చేరిందని ప్రభుత్వ లెక్కలు ధ్రువీకరిస్తున్నాయి. ఇందుకు అనుగుణంగా ప్రతి సంవత్సరం సాంప్రదాయక, సాంకేతిక, వైద్యవిద్యను అభ్యసించి డిగ్రీలు చేత్తో పట్టుకొని బయటకి వస్తున్న లక్షలాది నిరుద్యోగ యువతను ఉద్యోగాలవైపు మళ్లించడానికి ప్రభుత్వం వద్ద మంత్రదండం లేదని చెప్పుంది. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రభుత్వరంగ సంస్థలు,ప్రైవేటురంగ సంస్థలు, కార్పొరేట్ సెక్టార్లో ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువత ఎగబాకడం గమనించదగ్గ విషయం. చరిత్ర నుండి పాఠాలు నేర్చుకోవాల్సిన ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా అడుగులు వేయకపోవడం గ్రామీణ నిరుద్యోగం, ఆర్థిక కష్టాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. స్వయం పోషణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థనువిచ్చిన్నం చేసే విధంగా పెట్టుబడిదారీ పారిశ్రామిక విధానం ముందుకు వచ్చిన తర్వాత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతినిందనే చెప్పాలి.ఒక్కమాటల్లో చెప్పాలంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా వ్యవసాయం రంగంతో ముడిపడి ఉంటుంది. వ్యవసాయంతో కుటీర పరిశ్రమలు, కులవృత్తులు, వారి జీవనాధారం ముడిపడి ఉంటుంది. అయితే గ్రామాలలో వ్యవసాయరంగం పూర్తిగా విచ్చిన్న మైపోయిందని చెప్పాలి. ఇందుకు ప్రధానమైన కారణం ఏమిటంటే పట్టణాలకు ఇరువైపుల ఉన్న భూములలో స్థిరాస్థి పెట్టుబడిదారులు వ్యవసాయ భూములను స్థిరాస్తి భూములుగా మార్చడం వల్ల లక్షలాది గ్రామీణ యువత ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్లాడుతున్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిరుద్యోగ యువతకు ఉపాధికల్పించే విధంగా తగుచర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు ఇందుకు అనుగుణంగా తగు ప్రణాళికలు రూపొందించడం లేదు.పెరుగుతున్న నిరుద్యోగం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు చీమకుట్టినట్లు కూడా ఆలోచించక పోవడం దురదృష్టకరం.ఇప్పటికే చాలామంది యువకులు పట్టణాలలో రోజూ కూలికోసం అడ్డాల మీదకిపోయి పనికోసం ఎదురు చూస్తున్న విషయాన్ని ఒకసారి గమనించాలి. వీరందరూ గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన నిరుద్యోగులని స్పష్టమవుతుంది. 2019లో సంభవించిన కొవిడ్‌కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైంది.పెట్టుబడిదారీ వ్యవస్థ ఒక్కసారిగా తమ పరిశ్రమలను, వాణిజ్య కార్యక్రమాలను మూసివేయడంతో కోట్లాది జనం నిరుద్యోగంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ సమయంలో ఆదుకున్నరంగం ఏదైనా ఉన్నదంటే అది ఒక వ్యవసాయ రంగం మాత్రమేనని చెప్పడానికి అవకాశం ఉంది. కానీ వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యంచేసే దిశగా ప్రభుత్వాలు ల్యాండ్ పూలింగ్ పేరిట వేలాదిఎకరాలను స్థిరాస్తి (రియల్ ఎస్టేట్) భూములుగా మార్చడానికి ప్రణాళిక రూపొందించి అమలు చేస్తుంది. అసలే దేశవ్యాప్తంగా వ్యవసాయరంగం కుంటుపడుతుంది. పండించిన పంటకు గిట్టుబాటు ధరలేదు. గ్రామీణ నిరుద్యోగం రోజురోజుకూ పెరిగిపోతోంది. భవిష్యత్తులో ఆర్థిక సంక్షోభం, ఆహార భద్రతకు పెద్ద విఘాతం కలిగించే ప్రమాదం లేకపోలేదు. ఒక్కసారి భారతదేశానికి పక్కనే శ్రీలంకను గమనిస్తే అక్కడ జరిగిన పరిణామాలు వ్యవసాయరంగం,పారిశ్రామికవిధానం, ప్రభుత్వ రంగసంస్థలు వాటి అమలుతీరు విధానాన్ని తెలుసుకుంటే అక్కడ జరిగిన పరిణామాలు భవిష్యత్తులో భారతదేశంలో జరగవు అని నమ్మకంలేదు. ఎందుకంటే ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్థికంగా పూర్తిగా దెబ్బతింది. గ్రామీణ వ్యవసాయరంగం దెబ్బతినడంతో సాంప్రదాయక గ్రామీణ జీవన విధానం రోడ్డున పడ్డది. పెట్టుబడిదారీ విధానంతో గ్రామీణ జీవనం నుండి పట్టణానికి వలసవచ్చి బతుకు దెరువు కోసం ఎదురుచూస్తున్నారు.ప్రభుత్వాలు ఒక ప్రణాళికాబద్ధమైన వ్యవసాయ విధానాన్ని, గ్రామీణ ఆర్థికవ్యవస్థ పెంపొందించే దిశగా తగిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ●

# విద్యుత్ కోతలతో రైతులకు కష్టాలు!

ఆళవందార్ వేణు మాధవ్

రానున్న నెలల్లో యూనిట్‌కు 50 రూపాయలకు విద్యుత్ అమ్ముకునే స్వతంత్రం కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ఇచ్చింది. దిగుమతి చేసుకున్న బొగ్గు, సహజవాయువు లేదా నాఫ్తా ఉపయోగించి విద్యుత్‌ఉత్పత్తి చేసే కంపెనీలు యూనిట్‌కు 50 రూపాయల వరకు విద్యుత్‌ను విక్రయించడానికి అనుమతించబడ్డాయి. గతేడాది మాదిరిగానే ఈ యేడాది కూడా వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో కరెంటు కష్టాలు తప్పడం లేదు. పంజాబ్‌లోని రైతులు తమ పొలాలకు నీరందచడానికి తమకు కావలసిన కరెంటు రావడం లేదని ఇప్పటికే ఫిర్యాదు చేస్తున్నారు.ఏప్రిల్ 2023 నాటికి విద్యుత్ అవసరాలు దాదాపు 200,000 మెగావాట్ల నుండి 230000 మెగావాట్లకు 15పెరుగుతాయని ప్రభుత్వ సొంత అంచనాలుచూపిస్తున్నాయి. వేసవిలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి లోటు లేకుండా చూసేందుకు మార్చి 16 నుంచి జూన్ 15వరకు పూర్తి సామర్థ్యంతో నడపాలని విద్యుత్ మంత్రిత్వశాఖ ఇప్పటికే 15దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్లను కోరింది. ఈ ప్లాంట్లు చాలా తక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దిగుమతి చేసుకున్న బొగ్గు అధిక ధరకారణంగా ఉత్పత్తికి అధిక వ్యయం కారణమవుతుంది. ప్రభుత్వ యాజమాన్యంలోని పంపిణీ సంస్థలతో దీర్ఘకాలిక స్థిరధరల సరఫరా ఒప్పందాలను కుదుర్చుకున్నందున వారు పూర్తిసామర్థ్యంతో అమలు చేయడానికి నిరాకరించారు. గత యేడాది కరెంటు కొరత ఏర్పడినప్పుడు విద్యుత్‌ను ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్‌లో యూనిట్‌కు రూ.20 కొనుగోలు చేశారు.ఐఇఎక్స్ అనేది ప్రతిరోజూ శక్తిని విక్రయించే, కొనుగోలు చేసే వేదిక. సరఫరా, డిమాండ్ ఆధారంగా ధరలు నిర్ణయించబడతాయి. విద్యుత్ సంస్థల లాభదాయకతకు వ్యతిరేకంగా ప్రభుత్వం ఇఐఎక్స్‌లో విక్రయించే గరిష్టధర విద్యుత్‌ను రూ.12గా నిర్ణయించవలసి వచ్చింది. ఇప్పుడు ధరల పరిమితిని రూ.50కి పెంచడం ద్వారా విద్యుత్ కొరతను పూర్తిగా ఉపయోగించుకోవడానికి, వినియోగదారునికి లాభదాయకుడిని దోపిడీ చేయడానికి ఈ విద్యుత్ కంపెనీలకు ప్రభుత్వం స్వేచ్ఛనిచ్చినట్లయింది. అలాగే విద్యుత్ మంత్రిత్వశాఖ కూడా ప్రభుత్వ యాజమాన్యంలోని అలాగే ప్రైవేట్ థర్మల్‌పవర్ ప్లాంట్‌లకు బొగ్గు కొరతను తీర్చడానికి దేశీయ బొగ్గుతో ఆరుశాతం చొప్పున కలపడానికి బొగ్గును దిగుమతి చేసుకోవాలని ఆదేశించింది.ఇది ఇతర దేశాల్లో బొగ్గు గనులను కలిగి ఉన్న కార్పొరేట్ గ్రూపులకు మళ్లీ ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద బొగ్గు నిల్వలు భారత్‌లో ఉన్నప్పుడు విద్యుత్ ఉత్పత్తికి యేటా బొగ్గు కొరత ఎందుకు ఏర్పడాలి? దేశంలో అత్యధికంగా బొగ్గును రెండు ప్రభుత్వరంగ సంస్థలు కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేస్తున్నాయి. కొత్త బొగ్గు గనులను ఉత్పత్తి చేయడం, బొగ్గు ఉత్పత్తి చేయడంలో ఈ రెండు కంపెనీలకు గొప్ప అనుభవం ఉంది. వారిని ప్రోత్సహించి, వారి ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి వనరులను అందించడానికి బదులుగా ప్రభుత్వాలు ప్రైవేట్ బొగ్గు గనుల అభివృద్ధి, ఉత్పత్తిపై దృష్టి సారించాయి. కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్ రెండూ తమ బొగ్గు బ్లాకులను ప్రైవేట్ మైనింగ్ కోసం అప్పగించాలని, కొత్త బొగ్గు గనులను అభివృద్ధి చేయడం, దాని బొగ్గు ఉత్పత్తిని వేగంగా పెంపొందించడంలో పెట్టుబడి పెట్టడానికి బదులుగా ఎరువుల ఉత్పత్తి, పునరుత్పాదక ఇంధన అభివృద్ధిలో పెట్టుబడి పెట్టాలని కోల్ ఇండియాను కోరింది. గనుల నుంచి విద్యుత్ ప్లాంట్లకు బొగ్గు రవాణా చేసే సామర్థ్యాన్ని కూడా రైల్వేలు పెంచుకోవాలి. రైల్వేల విషయంలో కూడా సరుకు రవాణాతోసహా వివిధ కార్యకలాపాలను ప్రైవేటీకరించే మార్గాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది. పెరిగిన విద్యుత్ రేట్ల ద్వారా ప్రైవేటీకరణ విధానం వల్ల దేశ ప్రజలు ఇప్పటికే మూల్యం చెల్లించుకుంటున్నారు. ప్రైవేటీకరణ విధానాన్ని ప్రజలు వ్యతిరేకించకపోతే రాబోయే సంవత్సరాల్లో ఈ భారం మరింత పెరుగుతుంది. ●

# ఆంధ్రకు పెట్టుబడుల 'మార్గాలు' పుష్కలం

కైలసాని శివ ప్రసాద్

ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నంలో మార్చి నెలలో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తూ ఉండడం గొప్ప పరిణామం. పర్యాటక రంగం, విద్య, వైద్య, పారిశ్రామిక, పెట్రోలియం, వ్యవసాయ, ఆహార తయారీ పునరుత్పాదక శక్తి, రక్షణ, అంతరిక్ష, లాజిస్టిక్, ఆటోమొబైల్ లాంటి పదమూడు రంగాలలో పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా కోల్‌కత్తా, అహ్మదాబాద్, ముంబాయి, బెంగళూరు, త్రివేంద్రం, చెన్నై, హైదరాబాద్ నగరాలలో స్థానిక పెట్టుబడిదారులతో సదస్సులు నిర్వహించి రాష్ట్రంలో ఉన్న వనరులు, పెట్టుబడులు పెట్టిన వారికి కలిగే ప్రయోజనాలు వివరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించింది. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సువిశాల తీరప్రాంతం ఉండడం ఆంధ్రప్రదేశ్ పాలిట కల్పతరువుగా భావింపవచ్చు. దేశంలో ఉన్న మొత్తం తీర ప్రాంతంలో 12 శాతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉంది. పర్యాటక, పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తీరప్రాంతం అక్షయపాత్రగా పేర్కొనవచ్చు. విశాఖపట్నం లాంటి ప్రధాన ఓడరేవుతోపాటు రాష్ట్రంలో 10 ఓడరేవులు ఉండడం ఆంధ్రప్రదేశ్‌కు అదనపు బలం. అందులో అయిదు ఓడరేవులలో కార్యకలాపాలు జరుగుతుండగా అయిదు ఓడరేవులు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో నిర్మాణ ప్రక్రియ కొనసాగుతుండడం గమనార్హం. విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి విమానాశ్రయాలు ఇప్పటికే అంతర్జాతీయ విమానాశ్రయాలుగా గుర్తింపు పొందాయి. చెన్నై, హైదరాబాద్ విమానాశ్రయాలకు దీటుగా వీటిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడం విశేషం. 26 జిల్లాలోని ప్రతి జిల్లా కేంద్రంలో విమానాశ్రయం నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించారు. పలు జిల్లాల్లో ఇప్పటికే విమానాశ్రయాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి ప్రకటన ప్రకారం ఇతర జిల్లాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రంలో 650 రైల్వేస్టేషన్లు ఉన్నాయి. దేశవ్యాప్తంగా రైళ్లలో ప్రయాణించే వారిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అయిదవ స్థానంలో ఉంది. ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలను కలుపుతూ రాష్ట్రంలో సుమారు 6600 కిలోమీటర్లతో 38 జాతీయ రహదారులు నిర్మించి ఉండడం గొప్ప పరిణామం. ప్రపంచ ప్రసిద్ధి చెందిన బెరైటీస్, ఆజబెస్టాస్, గ్రానైట్ లాంటి అనేక రకాల భూగర్భ ఖనిజ నిక్షేపాలకు,అనేక రకాల వ్యవసాయ, ఉద్యానవన పంటలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రసిద్ధి చెందింది. ఇవన్నీ అనేక దశాబ్దాలుగా దేశీయంగా,అంతర్జాతీయంగా ఎగుమతి



చేయబడుతున్నాయి. అదేవిధంగా ఆధ్యాత్మిక, పర్యాటక రంగాలకు పుట్టినిల్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఇటువంటి అనేక సానుకూల అంశాలతోపాటు సమర్థవంతమైన, యువ ముఖ్యమంత్రి స్నేహపూర్వక నాయకత్వం కూడా పెట్టుబడిదారులకు అందివచ్చే అవకాశంగా పేర్కొనవచ్చు. ఈ విషయాన్ని అసోసియేట్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు సుమంత్ సిన్హా పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జిడిపి 50 బిలియన్ డాలర్లకుపైగా దేశంలో 8వ స్థానంలోఉంది. గత మూడుసంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో రాష్ట్రం మొదటిస్థానం ఆక్రమించడం విశేషం. లైఫ్‌సైన్స్, ఎన్నోబుల్ ఎనర్జీ రంగాలలో కూడా రాష్ట్రం ముందంజలో ఉంది. కరోనా కల్లోలపు కష్టాలను అధిగమించి రాష్ట్రం పారిశ్రామిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్నట్లు సంబంధిత అధికారుల గణాంకాలు సుస్పష్టం చేస్తున్నాయి. సంబంధిత అధికారుల గణాంకాల ప్రకారం కేవలం ఈ తొమ్మిది నెలల కాలంలోనే 47,491 కోట్ల రూపాయలతో 96 మెగా పరిశ్రమలు, 29వేల సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు స్థాపించగా వాటి ద్వారా రెండు లక్షల యాభైవేల మంది ఉపాధి పొందారు. అదేవిధంగా లక్షాడెబ్బై ఒక్కవేల కోట్ల పెట్టుబడులతో 61 మెగా పరిశ్రమలు నిర్మాణదశలో ఉన్నాయి. అవి పూర్తి అయితే సుమారు లక్షా అరవై వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉంది. 1300 కోట్ల రూపాయల పెట్టుబడులతో అయిదు పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి అయి ఉత్పత్తి దశలో ఉన్నాయి. దేశంలో ఉక్కు పరిశ్రమలలో ఖ్యాతి గడించిన జిందాల్ గ్రూపు 8800 కోట్ల రూపాయల పెట్టుబడితో రెండు విడతలలో నిర్మించనున్న ఉక్కుపరిశ్రమతో 25వేల మందికిపైగా ఉపాధి లభించే అవకాశంఉంది. వీటితోపాటు ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని అనేకఅంశాలు రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించే అవకాశం అధికంగా ఉంది. రాష్ట్రానికి ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు విశాఖపట్నం నుంచి చెన్నై వరకు సుమారు 800 కిలోమీటర్లలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని విభజనచట్టంలోని సెక్షన్ 93ప్రకారం 13వ షెడ్యూల్‌లో సుస్పష్టంగా పొందుపరిచారు. అందులోనే స్టీల్ అథారిటీ ఇండియా లిమిటెడ్ ద్వారా కడపలో స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేర్కొనబడింది. గత ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరాన్ని తామే నిర్మిస్తామని, ప్రత్యేక హోదా స్థానంలో ప్యాకేజీ ఇవ్వండని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఇదే ఆంధ్రప్రదేశ్ పాలిట శాపమై కూర్చొంది. చంద్రబాబు నాయుడు ఇచ్చిన చనువుతో విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావాల్సిన అంశాలను కేంద్రప్రభుత్వం అటకెక్కించడం దురదృష్టకరం. పాలకులు తీసుకునే తప్పుడు, స్వార్థపూరిత నిర్ణయాలకు ప్రజలను బలిపశువులను చేయడం కేంద్రప్రభుత్వానికి భావ్యంకాదు. కనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జరుప తలపెట్టిన ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు 2023 సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తన సంపూర్ణ సహకారం అందించి విభజన చట్టం ప్రకారం రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై అధికంగా ఉంది. ●




అంధుల
సమస్యలపై
వినతిపత్రం
6 లో..



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# మత్తుతో చిత్తవుతున్న యువత, విద్యార్థులు





## గుట్టుగా గంజాయి విక్రయాలు

అయినవిల్లి, మార్చి 1 ( ప్రభాత వార్త ) :

యువతను మత్తు చిత్తు చేస్తోంది. విద్యార్థి వయస్సులోనే గంజాయికి బానిసలవుతున్నారు. డబ్బు కోసం తోటి విద్యార్థులను ఈ మత్తులోకి దించుతున్నారు. రాష్ట్ర సరిహద్దు నుంచి గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని తీసుకొచ్చి అధిక ధరకు విక్రయిస్తూ ఉపాధిగా మార్చుకుంటున్నారు. మత్తు పదార్థాలకు బానిసలుగా మారి డబ్బులు కోసం నేరాలకు పాల్పడుతున్నారు. ఇటీవల కోనసీమలో సంచలనం సృష్టించిన గ్యాంగ్ వార్ ఘటనలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది గంజాయి తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల తనిఖీల్లో విద్యార్థులు, యువకులు గంజాయి సరఫరా చేస్తూ పట్టుబడుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

**యువత మత్తులో జోగుతుంది..** ఊహాలోకం కోసం విలువైన భవిష్యత్తును నాశనం చేసుకుంటుంది యువత. సరదాగా అలవాటు చేసుకుని గంజాయికి బానిసలవుతున్నారు. గంజాయి తాగేందుకు అలవాటు పడిన విద్యార్థులు తమ తోటి వారికి అలవాటు చేస్తున్నారు. అనంతరం వారికి సరఫరా చేస్తూ ఉపాధి పొందుతున్నారు. కుటుంబ, ఆర్థిక పరిస్థితులు, ప్రేమ విఫలం వంటివి కారణాలతోనే గంజాయికి అలవాటు పడుతున్నారని పోలీసులు చెబుతున్నారు. తల్లిదండ్రుల నిఘా లేకపోవటం వల్ల యువత గాడి తప్పుతున్నట్లు పోలీసులు తెలిపారు.

**మత్తుకు బానిసలై నేరాలు..** మద్యం, గంజాయి అలవాటైన యువత నిత్యం మత్తులో తూగుతున్నారు. వీరి అవసరాలను పలువురు రౌడీ షీటర్లు అనుకూలంగా మార్చుకుంటున్నారు. మత్తు పదార్థాలు సరఫరా చేసి, వారితో నేరాలు చేయిస్తున్నారు. ఇలా నేరాలకు పాల్పడుతున్న వారిలో ఎక్కువ మంది మైనర్లు ఉంటున్నారు. ఒకేసారి పెద్దమొత్తంలో గంజాయి విక్రయాలు చేపడితే

- మిగతా 6లో..



## సంక్షేమ పథకాలే వైసీపీకి అండ

- ఎమ్మెల్యే జక్కంపూడి
- నియోజకవర్గ బూత్ కన్వీనర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేరికలు

సీతానగరం మార్చి 1 ప్రభాతవార్త : గత నాలుగేళ్లుగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు తమ ప్రభుత్వానికి శ్రీరామ రక్ష అని రాజానగరం శాసనసభ్యులు, తూర్పుగోదావరి జిల్లా వైసీపీ జిల్లా ఆదక్షులు జక్కంపూడి రాజా అన్నారు. మండలంలో నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు గద్దె వెంకటకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో ముగ్గళ్ళ, వంగలపూడి గ్రామాల్లో సుమారు రెండువందల మంది వివిధ పార్టీలనుంచి వైసీపీలో చేరారు. వంగలపూడి గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే

⏭ తరువాయి 6లో..

## ప్రత్యేక ప్రణాళికతో గంజాయి రవాణాకు అడ్డుకట్ట

- డీజీపీ కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి
- రాష్ట్రంలో నేర శాతం గణనీయంగా తగ్గింది



రాజమహేంద్రవరం బ్యూరో, మార్చి 01, ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రత్యేక ప్రణాళిక ద్వారా గంజాయి రవాణాకు అడ్డుకట్ట వేస్తున్నామని రాష్ట్ర డీజీపీ కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి స్పష్టం చేశారు. తూర్పు గోదావరి జిల్లా జాంపేట, రిజర్వ్ పోలీసు క్వార్టర్స్ వద్ద అత్యాధునిక వసతులతో సుమారు కోటి ఎనభై లక్షల రూపాయలతో నిర్మించిన కళ్యాణ మండపం ను, జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలో సుమారు రూ. 45 లక్షల వ్యయం తో నిర్మించిన స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ కె.వి. రాజేంద్రనాథ్ రెడ్డి ప్రారంభించారు.

⏭ తరువాయి 6లో..



## ఘనంగా సింహం వాహనోత్సవం

**పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే గొల్లపల్లి**

యానం మార్చ్ 1, ప్రభాతవార్త:

యానాం నియోజకవర్గ యానం వెంకటేశ్వర స్వామి కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా బుధవారం సింహ వాహనం ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో వాహనాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారి వాహనాన్ని పూజలు చేసి ప్రారంభించారు. స్వామివారిని యానం పురవీధులలో సంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిస్వామి, ఎస్పీ రగునాయగం, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ కే రామకృష్ణ, విద్యాశాఖ అధికారి పంపన లక్ష్మణ ప్రవీణ్, ఏడిపిసి కమిడి ప్రభాకర్, ఉపాధ్యాయ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ హంసాని రామలక్ష్మణుడు, నక్కల సుబ్బన్న, పులవర్తి శీను ,ఎస్ఆర్ఎంటి మూర్తి, లోవరాజు, నల్లం సురేష్, పెట్టా హరిబాబు,బిరమెను నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



## ఆదివారం కూడా చెత్త సేకరణ,లేదంటే చర్యలు తప్పవు

**కమిషనర్ నాగ నరసింహారావు**

కాకినాడ సిటీ, మార్చి 1,(ప్రభాతవార్త) : ఆదివారం కూడా చెత్త సేకరణ జరగాల్సిందేనని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసి) సిహెచ్ నాగ నరసింహారావు స్పష్టం చేశారు.బుధవారం ఆయన వెంకటేశ్వరకాలనీ

⏭ తరువాయి 6లో..

## బాల్య వివాహ నిషేధ చట్టం అమలుకు సమన్వయంతో పనిచేయాలి

**అధికారులతో కాకినాడ ఆర్డీవో బీవీ రమణ**




కాకినాడ సిటీ, మార్చి 1,(ప్రభాతవార్త) : బాల్య వివాహ నిషేధ చట్టం-2006ను పటిష్టంగా అమలుచేసేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో, బృంద స్ఫూర్తితో పనిచేయాలని కాకినాడ ఆర్డీవో బీవీ రమణ అన్నారు. బుధవారం కలెక్టరేట్ విధానగౌతమి సమావేశ మందిరంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, చిన్నారులపై లైంగిక దాడులు, చైల్డ్ బెగ్గింగ్‌తో పాటు గ్రామ, వార్డు సచివాలయ స్థాయిలో అనాథలు, పాక్షిక అనాథల గుర్తింపు ప్రక్రియ తదితర అంశాలపై కాకినాడ డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆర్డీవో బీవీ రమణ మాట్లాడుతూ

⏭ తరువాయి 6లో..



## వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి పుష్కరిణి ప్రారంభోత్సవం

- ముఖ్య అతిథులుగా హాజరైన మంత్రులు కొట్టు సత్యనారాయణ, దాడిశెట్టి రాజా, ఎంపీ గీత

తుని, మార్చి 1, ప్రభాతవార్త : తుని మండలం ఎస్. అన్నవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి దేవస్థాన ప్రాంగణంలో సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన స్వామివారి పుష్కరిణి ( లక్ష్మీదేవి కోనేరు ) ప్రారంభోత్సవ కార్యక్రమం

⏭ తరువాయి 6లో..

## ఆదివారం కూడా చెత్త సేకరణ,లేదంటే చర్యలు తప్పవు

ప్రాంతంలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఇంటింటికి చెత్త సేకరణ, తడి-పొడి చెత్తను విభజించి ఇస్తున్న విధానాన్ని పరిశీలించారు. పారిశుద్ధ్య సిబ్బంది సక్రమంగా వస్తున్నారో లేదో ప్రజలను ఆరా తీశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఆదివారం చెత్తను తీసుకు వెళ్లేందుకు వాహనాలు రావడం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై కమిషనర్ స్పందిస్తూ చెత్తను తరలించేందుకు నియమించిన ఏజెన్సీకి ఆదివారం కూడా సొమ్ము చెల్లిస్తున్నామని, అలాంటప్పుడు చెత్తను తీసుకువెళ్లకపోవడం ఏంటని ప్రశ్నించారు. ఏజెన్సీకి సొమ్ములు చెల్లిస్తూ... ఆదివారం ప్రజల నుంచి చెత్తను సేకరించకపోతే చెల్లించిన సొమ్మును ఆయా శానిటరీ ఇన్స్పెక్టర్లు, కార్యదర్శుల నుంచి రికవరీ చేస్తామని పేర్కొన్నారు. దీనిపై సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లు చొరవ తీసుకుని నిర్వాహకులతో మాట్లాడాలని, సేవలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రైనేజీలపై స్లాబులు వేసే సమయంలో లోపల ఉన్న రాళ్లు, ఇతర వ్యర్థాలను తొలగించక పోతే భవిష్యత్తులో మురికి నీటి పారుదలకు తీవ్ర అవరోధంగా ఉంటుందన్నారు. ఈ విషయమై ఇంజనీరింగ్, పారిశుద్ధ్య విభాగాలకు చెందిన సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ కోరారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## సంక్షేమ పదకాలే వైసీపీకి అండ

### -ఎమ్మెల్యే జక్కంపూడి

మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా అధికార వైసీపీ ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ప్రధానంగా వైసీపీకి బలం ప్రాధాన్యత మరింతగా పెరిగిందని అన్నారు. పార్టీ మరింత అభివృద్ధి చెందాటానికి, చేరికలకు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూన్న గద్దె వెంకట కృష్ణ చౌదరిని అభినందిస్తూన్నానని అన్నారు. పేదలకు వైసీపీ పార్టీ అందించిన పథకాలు ఇప్పటివరకు ఏ ప్రభుత్వాలు అందించలేదని అన్నారు. సంక్షేమ పాలన కొనసాగాలంటే రాబోయే ఎన్నికల్లో వైసీపీని ఆశీర్వదించాలని అన్నారు. సచివాలయాల ద్వారా పాలనను ప్రజల వద్దకు తీసుకెళ్లి సుపరిపాలన ద్వారా చరిత్ర నెలకొల్పామని అన్నారు. పార్టీలో చేరుతున్న పలువురిని ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పార్టీ కండువా కప్పి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న, దాసరి కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్ బాబు, మండల కన్వీనర్ గంటా శ్రీను, కో కన్వీనర్ కరుటూరి హరిబాబు, నియోజకవర్గం బూత్ కమిటీ అధ్యక్షులు గద్దే వెంకటకృష్ణ చౌదరి, చల్లమల్ల సుజీ రాజు, గుర్రాల స్వామి, కోండ్రపు ముత్యాలు, వైసిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిషేధ చట్టం అమలుకు సమన్వయంతో పనిచేయాలి

బాల్య వివాహ నిషేధ చట్టం పటిష్ట అమలుకు, ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంది.. రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. ప్రధానంగా బ్లాక్‌స్పాట్స్‌పై దృష్టిసారించాలన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం పరిధిలో ఉల్లంఘనలకు కఠిన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. బాల్య వివాహాలపై 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 100 (పోలీస్)కు ఫోన్ చేసి సమాచారమివ్వాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలను ఉపయోగించుకొని, జన జాగృతి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తూ బాల్య వివాహాలు జరక్కుండా చూడాలని ఆర్‌డీవో రమణ సూచించారు. కార్యక్రమం సందర్భంగా ఆర్‌డీవో.. ఏపీ ఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులతో కలిసి బాల్య వివాహం అంటే బాలల వేధింపే శీర్షికతో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.

**బాలల హక్కుల పరిరక్షణకు ప్రాధాన్యం**

**: ఏపీ ఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి**

బాలల హక్కుల పరిరక్షణకు సమన్వయ శాఖల అధికారులు సమష్టిగా కృషిచేయాలనీ గ్రామ, మండల స్థాయి బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సమర్థవంతంగా పనిచేయడం ద్వారా బాలల హక్కులను కాపాడొచ్చని ఏపీ ఎస్‌సీపీసీఆర్ సభ్యురాలు టి.ఆదిలక్ష్మి పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి పూర్తి మార్పురావాలని ఆకాంక్షించారు. ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని.. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు బాల్య వివాహ రహిత జిల్లాగా కాకినాడ జిల్లాను మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు, గ్రామ, మండల సమాఖ్యల సమావేశాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా మంచి ఫలితాలుంటాయని తెలిపారు. బాల్య వివాహాలపై ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెం.13లోని అంశాలను డీసీపీవో సీహెచ్ వెంకటరావు వివరించారు. సమావేశంలో డీఈవో కేఎన్‌వీఎస్ అన్నపూర్ణ, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ బి.శ్రీనివాసరావు, సీడీపీవో దుర్గాదేవి, మెడికల్ ఆఫీసర్ డా. ఎల్.పావని, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సమన్వయ శాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.




# మత్తుతో చిత్తవుతున్న యువత, విద్యార్థులు

అనుమానం వస్తుందని చిన్న చిన్న పొట్లాలుగా మార్చి విక్రయాలు చేపడతున్నారు. విశాఖ, ఒడిశా సరిహద్దుల నుంచి గంజాయిని రైలు, రోడ్డు మార్గాల ద్వారా తరలిస్తున్నారు. డబ్బుకోసం కొంతమంది విద్యార్థులు గంజాయి విక్రేతలుగా మారుతున్నారు.

**అయినవిల్లి లంకలో... గంజాయి విక్రేతలు**

అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లి లంక దుర్గమ్మ గుడి వద్ద జనవరి 3న గంజాయిని విక్రయించడానికి సిద్ధంగా ముఠా ఉందన్న పక్కా సమాచారంతో పోలీసులు మెరుపు దాడి చేసిన పోలీసులు అంబాజీపేటకు చెందిన గోసంగి అఖిల్, సరెళ్ళ వివేక్ ,నేదునూరి మణికుమార్, అమలాపురంకు చెందిన యేడిద విశెల్ వెంకట్ లను అదుపులకు తీసుకుని వారి వద్ద నుంచి 22 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఆ నలుగురు పై కేసు నమోదు చేసారు పోలీసులు. ఇదిలా ఉంటే కోనసీమ ప్రాంతంలో పల్లెలకు గంజాయి సరఫరా చేస్తుంది ఎవరు? ఏ మార్గంలో రవాణా చేస్తున్నారు? ఎవరికి ఇస్తున్నారు? ఎక్కడెక్కడ గంజాయిని డంప్ చేస్తున్నారు? అసలు సూత్రధారులు ఎవరన్నది ఇంతవరకు పోలీసులను కనిపెట్టలేకపోయారు.గంజాయి విక్రయిస్తున్నారనే అనుమానం రాకుండా పోలీసుల కళ్లుకప్పేందుకు కొద్ది మొత్తాల్లో తరలిస్తున్నారు.



**గంజాయి సేవిస్తున్న వారిపై కేసులు నమోదు చేసిన పోలీసులు**

గంజాయి సేవిస్తున్నారంటూ వచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకుని తొత్రమూడి గ్రామానికి చెందిన కొట్టాల నవీన్, జనుపల్లి వివేక్, అయినవిల్లి లంక గ్రామానికి చెందిన పసలపూడి సుబ్బారావు, పులిదిండి ఆదిత్య, అయినవిల్లి మాగాపువారి పేటకు చెందిన మాగాపు నరేష్ అనే యువకులను అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై ఎన్ డి పి చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

**గంజాయి కేసుల్లో ఇరికించారంటూ ఆందోళనకు దిగిన కుటుంబ సభ్యులు :** ఇళ్ల వద్ద ఉన్న మా కుమారులను విచారించాలంటూ స్టేషన్ కు తీసుకెళ్లిన పోలీసులు గంజాయి సేవిస్తున్నారంటూ అక్రమ కేసులు పెట్టారని ఆ యువకుల కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళనకు దిగారు. గంజాయి విక్రయిస్తున్న వారిని వదిలేసి, ఇంట్లో ఉన్న యువకులను తీసుకెళ్లి వారిపై అక్రమంగా కేసులు పెడుతున్నారంటూ పోలీసుల తీరుపై మండిపడ్డారు. కేవలం దళితుల పిల్లలపైనే పోలీసులు అక్రమ కేసులు బనాయిస్తున్నారంటూ దళిత నాయకులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని ఎస్ఐ నాగేశ్వరరావు ను నిలదీశారు . గంజాయి రవాణా చేసి విక్రయించిన వారిని వదిలేసి అమాయకులకు పై కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదని పోలీసులపై మండిపడ్డారు. ఈ నేపథ్యంలో ఎస్ఐ నాగేశ్వరావు మాట్లాడుతూ ఇప్పటికే గంజాయి విక్రయిస్తున్న వారిని గుర్తించమని, వారిని అదుపులో తీసుకుని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలపడంతో ఆందోళనకారులు శాంతించారు.గంజాయి విక్రయించేవారితో పాటు.. తాగేవారిపై దృష్టి పెట్టామని పోలీసులు చెప్తుతున్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల నడవడికను జాగ్రత్తగా గమనిస్తుండాలని పోలీసులు సూచిస్తున్నారు. నిఘా లేకపోవడం వల్ల విద్యార్థులు,యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతారని అంటున్నారు.

# ప్రత్యేక ప్రణాళికతో గంజాయి రవాణాకు అడ్డుకట్ట

మొదటి పేజీ తరువాయి

ఈ సంధర్భంగా డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలలో ఆస్తి నేరాలు, శారీరక నేరాలు,వైట్ కాలర్, రోడ్డు ప్రమాదాలలో జనవరి, ఫిబ్రవరి నెలలలో- 2021, 2022, 2023 సంవత్సరాలలో నమోదు అయిన కేసులను సమీక్షించగా, తూర్పుగోదావరి జిల్లాలో క్రైమ్ రేట్ గణనీయంగా తగ్గిందన్నారు. 2021వ సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి నెలలో 497 కేసులు నమోదు అయ్యాయని, 2022వ సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి నెలలో 574 కేసులు నమోదు అవ్వగా 2023వ సంవత్సరంలో జనవరి, ఫిబ్రవరి నెలలో 431 కేసులు నమోదు అయినట్లు వెల్లడించారు. ఒరిస్సా నుండి గంజాయి అక్రమ రవాణా, సరఫరా అరికట్టేందుకు ప్రత్యేకంగా ప్రణాళిక సిద్ధం చేసి, గంజాయి రవాణా చేయు వారిని గుర్తించి తూర్పుగోదావరి జిల్లాకు గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన వారిని, స్థానికంగా గంజాయి సరఫరా చేస్తున్న 53 మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపామని డీజీపీ తెలిపారు. నేరాల నివారణ చర్యలో భాగంగా, జిల్లా వ్యాప్తంగా నిర్మానుష్య , సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, గస్తి నిర్వహించిచడం వలన తూర్పుగోదావరి జిల్లాలో దొంగతనాలు గణనీయంగా తగ్గాయన్నారు. ఇటివల నగరంలో ప్రశాంతతకు భంగం కలిగించే రౌడీ షీటర్స్ అణిచివేతకు ప్రతేక నిఘా ఏర్పాటు చేసి, శాంతి భద్రతలకు భంగం కలిగించిన 61 మంది రౌడీ షీటర్స్ లను వివిధ కేసులలో జైలుకు పంపడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు ట్రాఫిక్ నియమాలను తప్పక పాటించాలని, కొంతమంది ద్విచక్ర వాహనదారులు చిన్నపాటి నిర్లక్ష్యంతో తమకేం కాదంటూ హెల్మెంట్ ధరించకుండా వాహనాలు నడుపుతూ ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అందువలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరుగు రోడ్డు ప్రమాదాలలో మరణించిన వారు సుమారు 80% మంది ద్విచక్ర వాహనదారులేనన్నారు. ఇందులో 80% మంది హెల్మెట్ ధరించకపోవడంవలన, తలకు తగలిన గాయాలతో మరణించడం జరుగుతుందని, ద్విచక్ర వాహనదారులు వాహనాలను నడిపే సమయంలో తప్పకుండ హెల్మెట్ ధరించి, సురక్షితంగా వారి గమ్య స్థానాలకు చేరాలని, అవగాహన సదస్సుల ద్వారా తెలియజేయుచున్నామని వివరించారు. గ్రామా, వార్డు మహిళా పోలీసులు వారికి స్థానికంగా నిర్దేశించిన ప్రాంతలో నిత్యం తిరుగుతూ, ఆ ప్రాంతాల్లో సున్నితమైన శాంతి భద్రతల అంశాలు, భార్య- భర్తల, మహిళల సమస్యలు, అసాంఘిక కార్యకలాపాలు, నాటు సారా, తయారీ అమ్మకం, కలిగి ఉండుటం మరియు ఇతర సున్నితమైన స్థానిక సమస్యల పై సంబందిత పోలీసు అధికారులకు ఇచ్చిన సమాచారంపై, పోలీసు అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవడం వలన గణనీయంగా కేసులు తగ్గి శాంతి భద్రతలు పూర్తిగా అదుపులో ఉన్నాయని వెల్లడించారు. 2023 సంవత్సరంలో మెగా లోక్ అదాలత్‌లో విచారణలో ఉన్న కేసులకు సత్వర న్యాయం లభించే విధంగా ఇరు పక్షాలకు రాజీమార్గం ద్వార 7183 పెండింగ్ కేసులను పరిష్కరించి, విచారణలో ఉన్న కేసులను గణనీయంగా తగ్గించడం జరిగిందని వివరించారు. పోలీసు సిబ్బంది సంక్షేమ చర్యలలో భాగంగా జాంపేట, రిజర్వు పోలీసు క్వార్టర్స్ వద్ద అత్యాధునిక వసతులతో సుమారు ఒక కోటి ఎనభై లక్షల రూపాయలతో నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభించడం జరిగిందని, పోలీసు సిబ్బందికి వారి కుటుంబ సభ్యులకు ఈ కళ్యాణ మండపంను తక్కువ మొత్తానికి అద్దెకు ఇచ్చేటట్లు, తద్వారా వచ్చే ఆదాయాన్ని పోలీసు సిబ్బంది యొక్క సంక్షేమానికి ఖర్చు చేయడం జరుగుతుందని రాష్ట్ర గౌరవ డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది తమ శారిరక దారుడ్యాన్ని పెంపొందించుకొనేందుకు వాలీబాల్, బాడ్మింటన్, టెన్నిస్ క్లే, సింథటిక్ కోర్టు లను, క్రికెట్ నెట్స్ లను ఉపయోగించుకోవాలని, సిబ్బంది మరియు వారి కుటుంభ సభ్యులకు పై ఆటలలో కోచ్ లను నియమించి శిక్షణ ఇచ్చి ఈ ఆటలలో వారి నైపుణ్యాన్ని మరియు శారిరక ధ్రుడత్వాన్ని ను మెరుగుపరుస్తామని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సిబ్బందికి ఈ సందర్భంగా డీజీపీ సూచించారు. కార్యక్రమంలో ఏలూరు రేంజ్ డీఐజీ పాలరాజు, జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ తదితర పోలీసు ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి పుష్కరిణి ప్రారంభోత్సవం


బుధవారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, కాకినాడ పార్లమెంట్ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ హాజరై వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ పుష్కరణి ని ప్రారంభించి దేవతామూర్తులను దర్శించి, వేద పండితులు ఆశీర్వచనం పొందారు.ముఖ్య అతిథులకు దేవస్థాన పాలకమండలి ఆధ్వర్యంలో పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అశేష భక్తజనుల గోవింద నామాస స్మరణ నడుమ పుష్కరిణి ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పుష్కరణి, పుష్కరణిని ఆనుకుని నూతనంగా నిర్మించిన ఉప ఆలయాలలో దేవతామూర్తుల ప్రతిష్టాపన కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి పుష్కరణి ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ రకాల ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన కమిటీ పాత సంచులు వర్తక సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారిని దర్శించి, అన్న ప్రసాదాన్ని స్వీకరించి తరించారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత పూర్ణచంద్ర ప్రసాద్, పిఠాపురం ఎమ్మెల్యే పెండం దొరబాబు, మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్ బాబు పలువురు వైసీపీ నేతలు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు



# అంధుల సమస్యలపై వినతిపత్రం

### సీఎం జగన్ కు సమర్పించిన వంటెద్దు

**అమలాపురం టౌన్, మార్చి 01 ప్రభాతవార్త :** అంధత్వ వైకల్యాన్ని నిర్ధారిస్తూ ఇచ్చే సదరన్ సర్టిఫికెట్లో వైకల్యం శాతాన్ని తెలియజేస్తూ ఇస్తున్న సర్టిఫికెట్లులో సవరణలు చేయాలని సీఎం తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా నిడదవోలు హెలికాప్టర్ ల్యాండింగ్ అవరణలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అమలాపురం నియోజకవర్గ వైసీపీ సీనియర్ సీనియర్ నాయకులు ఒంటెద్దు వెంకన్నాయుడు వినతి పత్రం సమర్పించారు. ఇతరవైకల్యాలలో పెరుగుదల ఉండదు కాని అంధులలో క్రమక్రమంగా అంధత్వ శాతం పెరుగుతూ ఉంటుందని కొన్ని సంవత్సరాలకు పూర్తి అంధ వైకల్యం వస్తుందని సదరన్ సర్టిఫికెట్లో అంధత్వ పెరుగుదలకు అనుగుణంగా శాతాన్ని పెంచాలని విన్నపించుకున్నారు.



దీనిపై సదరన్ సర్టిఫికెట్స్ సైట్లో డిలీట్ ఆప్షన్ ఇవ్వాలని, పాత సర్టిఫికెట్స్ వల్ల చాలా మంది అంధులకు పెన్షన్ పథకం వర్తించుట లేదని, ఈ ఆప్షన్ ద్వారా ప్రస్తుత వైకల్య శాతాన్ని నమోదు చేస్తే, చాలా మంది ప్రభుత్వ పెన్షన్ కి అర్హులు అవుతారని తెలిపారు. 2018 సం. నుంచి అంధుల అంధత్వ శాతం నిర్ధారణను పునఃపరీక్షచేసి కొత్త సర్టిఫికెట్స్ ఇచ్చి వారి జీవన భృతికి చేయూతనివ్వాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు వ్యక్తిత్వ వికాస శిక్షణ, భాష నైపుణ్యం అందించాలని, అలాగే ఏపీఎస్ఆర్టీసీ (రశావాణాశాఖ), ఎండోమెట్ శాఖలలో మైక్ అనౌన్సర్, రిసెప్షనిస్ట్ పోస్టులను అంధులకే కేటాయించి వారితోనే రిక్రూట్మెంట్ చేసి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ బస్ లో దివ్యాంగులు, రెండుకాళ్ళతో నడవలేనివారికి, చెవిటి, మూగ వారికి ఎస్కార్ట్ ఇచ్చేవారని. ఇప్పుడు ఇవ్వటం లేదు అని, దీనిపై దివ్యాంగులు చాలా ఇబ్బందులు పడుచున్నారు అని వారికి ఎస్కార్ట్ ఏర్పాటు చేయాలని, ఇంద్ర, సూపర్ లగ్జరీ బస్సులులో కూడా దివ్యాంగులకు మినహాయింపు ఏర్పాటు చేసి, వారికి కూడా అంతోద్యయ కార్డు ఇచ్చి 35 కేజీల బియ్యం ఏర్పాటుచేయగలరని విజ్ఞప్తి చేశారు.

## సీతారామచంద్ర స్వామి ఆలయంలో
# వార్షికోత్సవ వేడుకలు



**కడియం, మార్చి 1( ప్రభాతవార్త):** మండల కేంద్రం కడియం పడాల వారి వీధిలో లక్షలాది రూపాయలతో గ్రామస్తులు, భక్తులు సహకారంతో అధునాతనంగా పునః నిర్మించిన సీతారామచంద్ర స్వామి ఆలయం పంచమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈ నెల 3న జరుగు విశిష్ట పూజల్లో ఆలయ నిర్మాణానికి భూరి విరాళం అందజేసిన చిక్కాల ఉమామహేశ్వరరావు, రాధా మాధవి దంపతులుచే తిరుమల తిరుపతి దేవస్థానం ఆగమ పండితులు వేదాంతంజగన్నాథాచార్యులు బృందం ఆధ్వర్యంలో వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారన్నారు. అదే రోజు భక్తులు గ్రామస్తులు సహకారంతో భారీ అన్నదాన కార్యక్రమం జరుగుతుందని, యావన్మంది భక్తులు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పడాల గోవిందు, చిక్కాల ఏడుకొండలు, లక్కింశెట్టి శ్రీనివాస్, ఉప్పులూరి నాగభూషణం, నరమామిడి వీరా స్వామి, పల్ల

## శివాలయానికి 7 కేజీల వెండి అందచేత



**కడియం, మార్చి1(ప్రభాతవార్త):** కడియం మండలం మాధవరాయుడుపాలెంలో నిర్మితమవుతున్న శివాలయం లో శివుని నాగాభరణం కోసం గ్రామానికి చెందిన అన్నందేవుల మునియ్య కుమార్తె ఏపూరి సరోజిని. వెంకట్రావు దంపతులు 5 లక్షల విలువ చేసే7 కేజీల వెండి ని అందచేశారు.. ఈ వెండి ని గ్రామ సర్పంచ్ అన్నందేవుల చంటి..శివాలయ కమిటీ అధ్యక్షులు అన్నందేవుల వీరభద్రరావు(చిన్నారి).. సెక్రటరీ గాజుల సత్తిబాబు,జాయింట్ సెక్రటరీ కసిరెడ్డి కేశవ,కమిటీ సభ్యులు మేణ్ని సూరిబాబు, ఉండమట్ల దుర్గారావు, సింగన రాంబాబు,అన్నందేవుల శ్రీనివాస్.. ఉండమట్ల శ్రీరాములు,నాగన్న తాత, వెంకన్నలకు అందచేశారు. వెండిని నాగాభరణం తయారీకి ఇచ్చినట్లు కమిటీ మెంబర్లు తెలిపారు.

## విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సైన్స్ ప్రాజెక్టు




**యానం మార్చ్ 1, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానం విద్యార్థుల నైపుణ్యాన్ని పెంపొందించేందుకు సైన్స్ ప్రాజెక్టు ఎంతగానో దోహద పడతాయని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ పి రాజేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం యానం నారాయణ స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన సైన్స్ ఎక్స్ పో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన వివిధ ప్రాజెక్టులను ప్రిన్సిపల్ పి రాజేష్ బాబు, ఏజియం శ్రీనివాసరెడ్డి, సత్యనారాయణ, లక్ష్మణ్, జోనల్ కోఆర్డినేటర్ సుంకర మూర్తి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు

**అమలాపురం రూరల్, మార్చి 1, (ప్రభాతవార్త):** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం వాకర్స్ హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వ్యాస రచన పోటీల్లో పలువురు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనబరిచారు. అనంతరం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరిగిబత్తిన రాజరాజేశ్వరి సమక్షంలో క్లబ్ అధ్యక్షులు యర్రమిల్లి సత్యనారాయణమూర్తి, కోశాధికారి పి రాజా, అంతర్జాతీయ ముఖ్య కోఆర్డినేటర్ పచ్చిగోళ్ల శ్రీనివాసరావు, చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ఎం నాగేశ్వరరావు, త్రినాథ్ ,సుబ్బారావు, కొల్లూరి మధు, వి నాయుడు, రమణ, వి హరిబాబు, తాతారావు పాల్గొన్నారు.



# సృజనాత్మకంగా వివేకానంద సైన్స్ షో





**మలికిపురం మార్చి1 ప్రభాత వార్త :** మర్చి నెల 5 వరకూ జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తున్న సైన్స్ వారోత్సవాలలో భాగంగా బుధవారం కోనసీమ జిల్లా మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో గల వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల లో సైన్స్ షో పేరిట సైన్స్ ఏక్సిబిషన్ ఏర్పాటు చేశారు.ఈ ప్రదర్శన లో వివిధ అంశాలపై సుమారు162 సైన్స్ ప్రోజెక్టుల ను ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శనలో భూకంపం సంభవించినప్పుడు తీసుకోవలసిన చర్యలు, మానవ అస్థిపంజరం నమూనా,కోనసీమ రైల్వే ప్రాజెక్ట్ నమూనా, మానవ శరీరం, ఊపిరితిత్తుల నమూనా, పొల్యూషన్ కంట్రోల్, స్వచ్ఛభారత్,స్మార్ట్ విలేజ్, త్రీడి హొలో గ్రామ్ చిత్ర ప్రదర్శన, పవన విద్యుత్,పెన్సిల్ లీడ్ తో విద్యుత్ బుల్బ్ నమూనా, సైన్సు ప్రియులకు ఆనందదాయకంగా నిలిచాయి. అలాగే సాంద్రత, ధ్వని శక్తి, అయస్కాంత బలం వంటి వివిధ సైన్స్ విషయాల నమూనాలను చిన్నారులు చక్కగా సృజనాత్మక ఆలోచనలతో తయారు చేయడాన్ని పలువురు అభినందించారు .పర్యావరణ శాస్త్రం, నీటి సంరక్షణ, గ్లోబల్ వార్మింగ్, పునరుత్పాదక ఇంధన వనరులు మొదలైన వివిధ అంశాలపై సృజనాత్మకంగా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు మరియు వర్కింగ్ మోడల్‌లను ప్రదర్శించారు.ఈ సందర్భంగా వివేకానంద స్కూల్ కరెస్పాండెంట్ పి.వి.వి.వర ప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ ప్రమేయం లేకుండా మానవ అభివృద్ధి ఏదీ లేదని,ఏ విషయం తీసుకున్నా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అది సైన్స్ తో సంబంధం కలుపుకోవాల్సిందేనని అన్నారు.విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసి వాటిని నూతన ఆవిష్కరణలవైపు మళ్లించేందుకు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు కృషి చేయలని తెలిపారు.విద్యార్థులు ప్రయోగాలు చేస్తూనే ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మొల్లమాంబ జయంతిని అధికార కార్యక్రమంగా
# ప్రకటించడం పట్ల హర్షం

**అంబాజీపేట,మార్చి 01, ప్రభాతవార్త :** తెలుగు తొలి కవయిత్రి మొల్లమాంబ జయంతిని రాష్ట్ర ప్రభుత్వ అధికార కార్యక్రమంగా ప్రకటించడం పట్ల కుమ్మరి, శాలివాహనులు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని మాచవరం పంచాయతీ పరిధి కోటి అగ్రహారం శివారు కుమ్మరిపాలెంలో అంబాజీపేట శ్రీ సీతారామ శాలివాహన సంఘ సభ్యులు బుధవారం హర్షం వ్యక్తం చేసి, మొల్లమాంబ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అందినట్లు సంఘ నాయకులు తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాలకు సమన్యాయం చేస్తున్న వైసిపి ప్రభుత్వం కుమ్మరి, శాలివాహనుల చిరకాల వాంఛను గుర్తించి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వ అధికార కార్యక్రమంగా నిర్వహించాలని ప్రకటించిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శాలివాహనులలో 50 ఏళ్ల దాటిన వారికి పింఛను ఇవ్వాలని, చట్టసభలకు వెళ్లేందుకు అవకాశం కల్పించాలని కోరారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో ర్యాలి శ్రీనివాస వడయార్, ర్యాలి భాస్కర్, ఆదుర్తి నారాయణమూర్తి, మానేపల్లి నాగరాజు, మంతెన లక్ష్మి, చిరతపూడి హేమలత, పాలకొల్లు ఏసుబాబు, ఆదుర్తి



రామాంజనేయులు, ఆదుర్తి నమశ్శివాయ, ర్యాలీ భద్ర కిరణ్, మొల్ల శ్రీహరి, ఆదుర్తి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## జిఎస్ఎల్ డెంటల్ కాలేజి స్టూడెంట్స్‌కి
# ఐదున్నర సంవత్సరాలలో పిడి డిగ్రీ

**రాజానగరం మార్చి 1 (ప్రభాత వార్త)** యునైటెడ్ కింగ్ డమ్ లోని స్కాట్లండ్ లో గల 142 సంవత్సరాల "డూండీ" యూనివర్సిటీ కి రాజానగరం వద్ద గల జిఎస్ ఎల్ డెంటల్ కాలేజికి మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఐదేళ్ళ బిడిఎస్ కోర్సు అనంతరం కేవలం ఆరునెలల వ్యవధిలోనే ఎంపిహెచ్ సిడి (మాస్టర్ ఇన్ పబ్లిక్ హెల్త్ విత్ క్లినికల్ డెంటిస్ట్రీ) అనే పోస్టుగ్యాడ్యుయేషన్ కూడా పూర్తిచేయగల అవకాశం డెంటల్ విద్యార్థులకు అవకాశం కల్పించారు కాలేజి రూపొందించిన రెండు కొత్త కోర్సుల ప్రామాణికతతో డూండీ యూనివర్సిటీ గుర్తించి ఆమోదించడం వల్లే సాధ్యమైందని జిఎస్ఎల్ వైద్య, విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ గన్ని భాస్కరరావు తెలియజేసారు కొత్తకోర్సులకు అనువైన మౌలికవసతులు పరికరాలను డూండీ యూనివర్సిటీ దంతవైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పీటర్ మెస్సీ, సీనియర్ లెక్చరర్ డాక్టర్ సుచరితా నంజుండప్ప స్కాట్లండ్ నుంచి వచ్చి రెండురోజులపాటు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ, అంతర్జాతీయ దంత వైద్య సంఘం ప్రమాణాల మేరకు తాము



దంతవైద్యంలో బేసిక్స్ ( బేసిక్స్ ఆఫ్ ఎనస్థీషియా, సర్జరీ అండ్ ఇన్ టెన్సివ్ కేర్ ఇన్ క్లినికల్ సినేరియా) అలాగే లైఫ్ ( లైఫ్, ఇంప్లాంట్స్, ఫేషియల్ ఈస్థటిక్స్, ఎండోడాంటిక్స్) అనే రెండు కోర్సులను రూపొందించామని జిఎస్ఎల్ డెంటల్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ గంటా సునీల్ అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రకృతి వ్యవసాయంతో
# సంపూర్ణ ఆరోగ్యం

**అమలాపురం రూరల్, మార్చి 1, (ప్రభాతవార్త):** నేటి పరిస్థితుల దృష్ట్యా ప్రకృతి వ్యవసాయంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునంటూ అమలాపురం రూరల్ మండలం నల్లమిల్లి, జనుపల్లి గ్రామాల్లో ర్యాలీ చేపట్టారు. నల్లమిల్లి గ్రామ సర్పంచ్ గోకరకొండ శ్రీనివాస్, జనుపల్లి గ్రామ సర్పంచ్ గానాల భారతి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ గోకరకొండ వెంకటస్వామి నాయుడు, ఎంపీటీసీ పోలిశెట్టి దేవి మంగతాయారు శ్రీనివాస్, ఉప సర్పంచ్ వాకపల్లి శ్రీనివాస్ ,అప్పారి చిన వెంకటరమణ, ఎస్ డిఏ సూరిబాబు, జగదీశ్వరితో పాటు పలువురు ఈ ర్యాలీలో పాల్గొని ప్రకృతి వ్యవసాయంపై నినాదాలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ పంటలకు ఎరువులు, పురుగు మందులు, రసాయనాలు వాడడం వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, అందువల్ల సేంద్రియ ఎరువులతో పండించిన వ్యవసాయ పంటలను ప్రజల సద్వినియోగం చేసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చునంటు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ దేవి, పిఆర్పి బాబురావు, గుర్రం నాగభూషణం, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్వి నగరంలో
# రామాలయం ప్రారంభం

**రౌతులపూడి, మార్చి 1( ప్రభాతవార్త ) :** మండలంలోని ఎన్. ఎన్. పట్నం శివారు ఎన్ వి నగరంలో నూతనంగా నిర్మించిన రామాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ, పూర్ణాహుతి, చండీ యాగం, కలశ స్థాపనను వేద పండితుల మంత్రోచ్ఛరణలతో నిర్వహించారు. భారీగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ పాల్గొన్నారు.

## రసాయన ఎరువులు తగ్గించాలి

**ముమ్మిడివరం మార్చి 1 ప్రభాతవార్త :** భూమిని సారవంతంగా తయారుచేసి రసాయన ఎరువులు తగ్గించడం ద్వారా రైతులకు నవధాన్యాల సాగుతో భూమికి మేలు జరిగే విధానంపై రైతు సాధికారిక సంస్థ ఆధ్వర్యంలో ముమ్మిడివరం మండలం కొత్తలంకలో ర్యాలీ అవగాహన సదస్సు నిర్వహించారు వద్ద హార్టికల్చర్ అసిస్టెంట్ బాబాయ్ విత్తన గులికలు తయారు చేసే విధానం గురించి వివరించగా గ్రామ వ్యవసాయ సహాయకులు మహిళా సంఘ సభ్యులకు కిచెన్ గార్డెన్ నవధాన్యాలు సాగు ద్వారా భూసారం పెంపుపై అవగాహన కల్పించారు ఎంటి హేమలత శాంతి కుమారి లతోపాటు ఉద్యానవన సహాయకులు పాఠశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు పకృతి వ్యవసాయ సిబ్బంది మహిళా సంఘ సభ్యులు గ్రామ సర్పంచ్ గుత్తుల కళ్యాణి వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ శాంతి కుమార్ శ్రీహరి వర్మ రవికుమార్ పద్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఆత్రేయపురం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో
# ఘనంగా పూర్ణాహుతి, చక్రస్నానం, పల్లకి ఉత్సవం





**ఆత్రేయపురం, మా ర్చి 1( ప్రభాతవార్త) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు బుధవారం ఘనంగా మహా శాంతి హెూమము, పూర్ణాహుతి, చక్రస్నానం, ధ్వజావరోహణం, విశేష అన్న సమారాధన నిర్వహించారు. రాత్రి పల్లకి ఉత్సవం, స్వామివారికి పుష్పయాగం, ఏకాంత సేవ నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ పాతపాటి వెంకట సత్యనారాయణ రాజు ( రమణ రాజు), శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులు, సోదరులు పాత పార్టీ నాగరాజు ( సత్రాజు)దంపతులు, పాతపాటి రామాంజనేయ రాజు లు స్వామివారి సేవలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలన్నీ వైఖానసమ హదాచార్య శ్రీమాన్ ఖండవిల్లి సూర్యనారాయణ ఆచార్యులు( రమణబాబు), సుదర్శనం సూర్య పురుషోత్తమ సత్య సాయి గార్ల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు వాడపల్లి పవన్ దీక్షితులు, వేద పండితుల బృందం ఆధ్వర్యంలో వైఖానస ఆగమొక్తంగా నిర్వహించారు. కాగా కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించారు. వీరికి ఆలయ వ్యవస్థాపకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు. వీరి వెంట మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు ( గబ్బర్ సింగ్ ), సీనియర్ దేశం నాయకులు ఉన్నారు. ఈ పూజా కార్యక్రమాలలో ఇందుకూరి రమణ రాజు దంపతులు పాల్గొన్నారు.

# రామవరంలో వెంకటేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

అనపర్తి, మార్చి 1 ప్రభాతవార్త : అనపర్తి మండలం రామవరంలో కోట్లాది రూపాయల వ్యయం తో నిర్మించే కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి మండపేట మెహర్ ఆయిల్ ఇండస్ట్రీస్ చైర్మన్ చింతా రామకృష్ణారెడ్డి వీరలక్ష్మి దంపతులు శంకుస్థాపన చేశారు. బుధవారం ప్రముఖ పారిశ్రామికవేత్త, రామచంద్ర పేపర్ మిల్ (ఏడిద) అధినేత మేడపాటి రామలింగారెడ్డి పర్యవేక్షణలో ప్రముఖ వేద పండితులు మిక్కిలినేని దుర్గయ్య శాస్త్రి ఆధ్వర్యంలో రామకృష్ణారెడ్డి దంపతులతో గణపతి హెూమాన్ని నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, కర్రి పాపారాయుడు, పలువురు ప్రముఖులు, వ్యాపారవేత్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనగా కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా మేడపాటి రామలింగారెడ్డి మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అత్యాధునికంగా కొట్లాది రూపాయలతో నిర్మించనున్నట్లు తెలిపారు. రామవరం గ్రామాన్ని ఆధ్యాత్మిక గ్రామంగా తీర్చేదిద్దాలనే వాంఛతో ఈ బృహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కర్రి వెంకటరెడ్డి, కార్యదర్శి మల్లిడి శ్రీనివాసరెడ్డి, రైస్ మిల్లర్స్ ఎం.వెంకటకృష్ణారెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, వెంకటరెడ్డి , కొనగళ్ళ సత్యనారాయణ, కర్రి నారాయణరెడ్డి, నల్లమిల్లి వెంకటకృష్ణారెడ్డి, విజయభాస్కరరెడ్డి, తేతలి వెంకటరెడ్డి, పుట్టా వెంకట్రావు, సంకా గోపాలం, మండపేట రోటరీ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ మల్లిడి శ్రీనివాస్ రెడ్డి , శ్రీరామ్ ఫైనాన్స్ పట్నాల నాగేశ్వరరావు, ఇనపకోళ్ల సత్యనారాయణ, జాస్తి వెంకటేశ్వరరావు, కర్రి సుబ్బరాయలరెడ్డి, రిమ్మలపూడి ప్రసాద్ , డి.లక్ష్మి శ్రీనివాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ప్రధాన రోడ్డు.. అత్యంత ప్రమాదకరం

- వాహనదారులు జాగ్రత్తగా వెళ్ళాలి

- హెచ్చరిక బోర్డులు పెట్టాలి

గోకవరం, మర్చి1ప్రభాత వార్త : ప్రధాన రహదారి అత్యంత ప్రమాదకరంగా ఉంది.. వంపులు తిరిగిన మలుపులు, రోడ్డు పక్క పెద్ద గొయ్యి వంటి వాటితో వాహనదారులు జాగ్రత్తగా ఉండాలి.. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి.. దేవీపట్నం మండలంలో పోతవరం నుండి ఇందుకూరుపేట, గోకవరం వచ్చే ప్రధాన రోడ్డులో ఎన్నో మలుపులు ఉన్నాయి. ఇందులో అత్యంత ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. అలాగే రావిలంక, ముసినిగుంట మార్గ మధ్యలో మలుపుతో పాటు రోడ్డు పక్క భారీగా గొయ్యి ఉంది. వర్షాలు కురిస్తే రోడ్డు మరింత పాడయ్యే పరిస్థితి ఉంది. ఫజుల్లబాద్ కొండ దగ్గర భారీ మలుపు ఉంది. ఇటువంటి ప్రమాదకరంగా ఉన్న మలువులు వద్ద అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి. ప్రమాదాల నివారణకు ప్రయత్నం చేయాలి. అలాగే వాహనదారులు మితిమీరిన వేగంతో వెళ్లడం వల్ల ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఉంది. ఈ మార్గాల్లో ఎంత నెమ్మదిగా వెళ్తే అంత మంచిది. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉంటే మంచిది.

## పెళ్లిళ్ల వెంకన్న కళ్యాణోత్సవాలకు ముహూర్తపు రాట

అమలాపురం టౌన్, మార్చి 01 ప్రభాతవార్త : పెళ్లిళ్ల వెంకన్నగా ఖ్యాతికెక్కిన అమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవాలు మార్చి నెల 28వ తేది నుండి ప్రారంభం కానున్న నేపథ్యంలో బుధవారం ఆలయం వద్ద ముహూర్తపు రాట వేయడం జరిగింది. మార్చి నెల 28వ తేదీన స్వామివారిని పెళ్లి కుమారుడిని చేయడంతో ప్రారంభం అయ్యే కళ్యాణ మహెూత్సవాలు ఏప్రిల్ 8న జరిగే శ్రీ స్వామి వారి తెప్పోత్సవం వరకూ 12 రోజులపాటు కళ్యాణోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ చైర్ పర్సన్ దూడల విరీతదేవిఫణి తెలిపారు. కొత్త పాలకవర్గం ఈ ఉత్సవాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని అత్యంత వైభవంగా ఈ కళ్యాణోత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయఅభివృద్ధి ప్రోత్సాహకర్త యెండురి నాగేశ్వరరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు యెండురి రాఘవ, నడింపల్లి వర్మ, సంసాని అబ్బు, కుసుమశ్రీను, ముంగరప్రసాద్, కాళే ఆధి పట్టాభిరామయ్య, బరణికాన బాబు,ఈఓ డి. సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆక్రమణదారుకు నీటి సదుపాయం కల్పించిన బిక్కవోలు నీటి పారుదల శాఖ



బిక్కవోలు ప్రభాత వార్త మార్చి 1 : బిక్కవోలు మండలం బలభద్రపురం రామ రాజు చెరువు ఆక్రమించు కొని అక్రమ నిర్మాణం చేపట్టిన ఆక్రమణ దారులకు బిక్కవోలు ఇరిగేషన్ అధికారులు కాలువ నుండి నిరాటంకం గా నీరు వాడుకొనే సదుపాయం కల్పించి ఆక్రమణలకు సై అనడం ఈ ప్రాంతం లో చర్చ కు దారి తీసింది. పెద్దాపురం ఇరిగేషన్ లోని రామ రాజు చెరువు ఆక్రమించుకొని వారు చేసే వ్యాపార కార్యకలాపాలకు బిక్కవోలు ఇరిగేషన్ అధికారులు సాయం అందిస్తుంటే ఇక ఆక్రమణ దారులను ఆపేది ఎవరు?కాలువ నుండి అర్ అండ్ బి రోడ్ కింది నుండి రంధ్రం చేసి పైప్ లైన్ ఏర్పాటు చేసి ఆక్రమణలో మోటారు ద్వారా నీటిని తోడి వ్యాపారనిమిత్తం ట్యాంక్ లు నింపుకొని వాడుకోవడం చేస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా ఈ విధంగా నీటి వాడకం నేరం. కానీ కాసులకు కక్కుర్తి పడే అధికారుల వలన నీరు యాదేచ్ఛ గా దొంగిలింప బడుతుంది. దీనిపై బిక్కవోలు నీటి పారుదల అధికారులను అడుగగా ఈ విషయం తమకు తెలియదు అని పరిశీలించి చర్యలు తీసుకొంటామని చెప్పడం విశేషం.

## ఘనంగా మరిడమ్మ జాతర

ముమ్మిడివరం మార్చి 1 ప్రభాతవార్త : ముమ్మిడివరం మండలం తానే లంక పంచాయతీ పరిధిలోని వడ్డీ గూడెం లో మరిడమ్మ తల్లి జాతర మహెూత్సవం మంగళవారం అత్యంత వైభవంగా సాగింది గరగ నృత్యాలు శక్తి వేషాలు బాణాసంచా కాల్పులు నృత్య ప్రదర్శన వంటి వాటితో మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు నిర్వహించారు ఈ జాతర మహెూత్సవాల్లో 12 గ్రామాల ప్రజలు పాల్గొన్నారు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు వడ్డీ గూడెం మరిడమ్మ తల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతర మహెూత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ముమ్మిడివరం ఎస్సై కే సురేష్ బాబు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలకు నాక్-ఎ గుర్తింపు

ఆదిత్య వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి

గండేపల్లి, మార్చి 1 ప్రభాతవార్త : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య క్యాంపస్ నందు గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలకు నాక్ - ఎ గుర్తింపు లభించినట్లు ఆదిత్య విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా. నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలియజేసారు. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ కళాశాలలోగలల్యాబ్, లైబ్రరీ,ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది మౌలిక సదుపాయాలు తదితర అంశాలను పరీక్షించిన త్రిసభ్య బృందం సిఫారసు మేరకు తమ ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలకు నాక్ - ఎ గుర్తింపు లభించినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. భారతదేశంలోని విద్యాసంస్థల,యూనివర్సిటీల యొక్క క్వాలిటీ స్టేటస్,కరిక్యులం, టీచింగ్,లెర్నింగ్,ప్రాసెస్,ఫ్యాకల్టీ రీసర్చ్ కళాశాల మౌలిక వసతులు ఆర్థిక వనరులు తదితర అంశాలను ప్రాధాన్యతా క్రమంలో ప్రమాణాలుగా తీసుకొని ఈ గుర్తింపు ఇవ్వడం జరుగుతుందని అయన తెలిపారు. తమ కళాశాలకు 3.24/4.0 తో నాక్ ఎ గుర్తింపు రావడం ఆనందదాయకం అని అందుకు కృషిచేసిన అధ్యాపక బృందానికి అభినందనలు తెలియజేస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపస్ డైరెక్టర్ డా. ఎమ్.శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్. డా. కె.రవిశంకర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## శాస్త్రవేత్తల సూచనలను శిక్షకులు అనుసరించాలి

డాక్టర్ శ్రీనివాసులు

అంబాజీపేట,మార్చి 01, ప్రభాతవార్త : కొబ్బరి సంకరీకరణ కార్యక్రమంలో శిక్షణ తీసుకుంటున్న శిక్షకులు శాస్త్రవేత్తల సూచనలను అనుసరించాలని అంబాజీపేట డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన పరిశోధన స్థానం అధిపతి డాక్టర్ బి.శ్రీనివాసులు అన్నారు. అంబాజీపేట డాక్టర్ ఉద్యాన పరిశోధన కేంద్రంలో కొబ్బరి సంకరీకరణ పై జరుగుతున్న శిక్షణా కార్యక్రమం మూడవరోజు బుధవారం జరిగింది.ఈ సందర్భంగా కొబ్బరి సంకరీకరణలో కొబ్బరి పొత్తుల నుండి మగ పుష్పాలను వేరు చేయడం, బ్యాగింగ్, పరాగ సంపర్కం, పుప్పొడి జీవము,మొలక నిర్ధారణలపై హార్టికల్చర్ శాస్త్రవేత్త ఎ.కిరీటి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా పై అంశాలను వివరించారు. హార్టికల్చర్ విభాగం రీసెర్చ్ అసోసియేట్ డాక్టర్ జి.కోటేశ్వరరావు పుప్పొడి సేకరణ, ప్రోసిసింగ్, లేబిలింగ్ యూనిట్ తో పాటు, హెచ్ మార్కును నమోదు చేయడం తదితర అంశాలపై శిక్షణ ఇచ్చారు. కొబ్బరి చెట్టు ఎక్కడం, భూమిపై నుండి ఆడ పుష్పాలపై పుప్పొడిని గాలి పీడనం ద్వారా పాలినేషన్ చేయు విధానాన్ని క్షేత్రస్థాయిలో శిక్షకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.బి.వి.చలపతిరావు, ప్లాంట్ పేథాలజీ శాస్త్రవేత్తలు డాక్టర్ వి. గోవర్ధనరావు, బి.నీరజ, ఎంటమాలజీ శాస్త్రవేత్త డాక్టర్ వి.అనూషలు పాల్గొన్నారు.





ఘనంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారి

## ఆలయ వార్షికోత్సవాలు..

మండపేట మార్చి 1, ప్రభాత వార్త : మండపేటలోని వల్లూరి వారి వీధిలో గల శ్రీసత్యసాయిబాబా ఆలయంలో వేంచేసియున్న శ్రీమహాగణాధిపతి, శ్రీమహాలక్ష్మి, మహాసరస్వతి అమ్మవార్ల ఆలయ 6వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా మొదలయ్యాయి. పూలదండలు, విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగం అలంకరించారు. రెండు రోజుల పాటు జరిగే వేడుకల్లో భాగంగా బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ వి. సాయికుమార్, సాయిసుమన దంపతుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రాత్రి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. పట్టణ ప్రముఖులు వంక సత్యవతమ్మ, వేగుళ్ల విజయలక్ష్మీ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా గురువారం స్వామివార్లకు పంచామృతాభిషేకాలు, హెూమాలు నిర్వహించనున్నట్టు వేదపండితులు ఖండవిల్లి విజయసారధి, సంపర సాయిప్రసాద్ తెలిపారు.

## యుటిఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నిక

రాజవొమ్మంగి, మార్చి 1, ప్రభాతవార్త : అల్లూరిజిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం యూటీఫ్ నూతన కార్యవర్గ ఎన్నికలు మండల విద్యా వనరుల కేంద్రం వద్ద ఎన్నికల అధికారిగా జిల్లా యూటీఫ్ అధ్యక్షులు వై.విల్సన్ బాబు పరిశీలకులుగా జిల్లా కార్యదర్శి సోర్లం రాజుబాబు , కోశాధికారి కే కృష్ణ,జిల్లా ఆడిట్ బోర్డు మెంబర్ పీ.మంగరాజు, జిల్లా కార్యదర్శి ఉదయ్ హాజరై మండల నూతన కౌన్సిల్ ఎన్నికలు జరిగాయి.ఈ మండల గౌరవ అధ్యక్షులుగా మిరియాల సత్యవతి, అధ్యక్షులుగా దాసరి పైడిమల్లు,ఉపాధ్యక్షులుగా పీ.వీ సుబ్బారావు, ఉపాధ్యక్షురాలుగా టీ.వీ.ఎల్ ప్రసన్న , ప్రధాన కార్యదర్శిగా పొట్టబోయిన రమణ, కోశాధికారిగా కానెం శ్రీను, ఎఫ్ డబ్ల్యు ఎస్ కార్యదర్శిగా బూడి శ్రీనుబాబు,పత్రిక కార్యదర్శిగా కారం శ్రీను మండల ఆడిటర్ గా ఆవూరు సతీష్, ప్రిన్సిపల్ ఆఫీస్ బేరర్స్ గా ఎన్నికయ్యారు. మండల సెక్రటరీలు గా జి త్రినాథ్, బి.మురళీకృష్ణ, ఎన్.రాజుబాబు,ఈకా బాపూజీ,జే.రాంబాబు,ఎస్.విజయ్ కుమారి, జిల్లా కౌన్సిలర్లుగా పి మంగరాజు , సత్యనారాయణమ్మ, అధికసంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వివక్ష రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

- డా. రమేష్ ఆదిరెడ్డి

గండేపల్లి మార్చి 1 (ప్రభాతవార్త) : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. యూనిట్ విద్యార్థులుచే మార్చి 1న శూన్య వివక్ష దినోత్సవం సందర్భంగా సూరం పాలెం గ్రామంలో ర్యాలీ జరిపి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆదిరెడ్డి రమేష్ మాట్లాడుతూ మహిళలు మరియు బాలికలకు“హాని కలిగించే చట్టాల ను తొలగించండి, సాధికారత కల్పించే చట్టాలు సృష్టించండి”, UNAIDS వివక్ష చట్టాలకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాల్సిన అత్యవసర అవసరాన్ని ఈ దినోత్సవం తెలియజేస్తుంది అని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శూన్య వివక్ష దినోత్సవం అన్ని రకాల వివక్షలు అంతం చేసే దిశగా ప్రపంచ ఉద్యమాన్ని సృష్టించడానికి సహాయపడుతుందని వివరించారు. వివక్ష రహిత సమాజ స్థాపన కోసం అందరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ ఎం. రఘునాథ్, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.





## పాడి రైతులు పశువులకు టీకాలు వేయించుకోవాలి పశువైద్యాధికారి కాకర్ల ప్రసాద్

శంకవరం మార్చి 1 ప్రభాతవార్త : పాడి రైతులందరూ పశువులకు టీకాలు వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి కాకర్ల ప్రసాద్ కోరారు మండలంలోని కత్తిపూడి గ్రామంలో గాలికుంటు వ్యాధి నివారణ లో భాగముగా పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మొదటిరోజు సుమారు 350 పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమము ఈరోజు మొదలుకొని ఈ నెల ఆఖరి వరకు అన్ని గ్రామాలలో ఏ ఒక్క పశువును వదలకుండా టీకాలు వేయటం జరుగుతుందని పేర్కొన్నారు గాలికుంటు వ్యాధి సోకిన తరువాత పశువుల ఆసుపత్రి చుట్టూ తిరగటం కంటే పశు వైద్యులు మన ఇంటికి వచ్చినప్పుడు టీకాలు వేయించుకుంటే పశువులు ఆరోగ్యంగా ఉంటాయి అని రైతులకు వివరించారు అలాగే మండల పశువైద్య సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో శంఖవరం సహాయ సంచాలకులు డాక్టర్ మనోజ్ కుమార్ పాల్గొన్నారు



Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# పేద పిల్లలకు విద్య అందేలా..



**చదువు విలువ ఆ దంపతులకు బాగా తెలుసు. అందుకే దానికి దూరమవుతున్న వారిని చూసి వాళ్ల మనసు చలించి పోయింది. వాళ్లకి విద్యను చేరువ చేయడానికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్న దీపక్, సీతారాణిల స్ఫూర్తి కథనమిది.**

దీపక్, సీతారాణిలది ఒడిశాలోని కాలాహంది. వీరు నివసించే ప్రాంతంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందినవారంతా దాదాపు భవన కూలీలే. ఆ కుటుంబాలకు చెందిన పిల్లలంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతుంటారు. కొవిడ్ సమయంలో ఆన్‌లైన్, స్మార్ట్‌ఫోన్‌కు చదువు పరిమితమైంది. ఈ ప్రాంత చిన్నారులు ఫోన్ సౌకర్యం లేక విద్యకు దూరమవడాన్ని దీపక్, సీతారాణి గుర్తించారు. వీరందరినీ చదువుకు దగ్గర చేద్దామనుకున్నారీ దంపతులు. పేదకుటుంబానికి చెందిన దీపక్ మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. 'మావారికి చదువుకోవాలని ఆసక్తి ఉన్నా.. తగిన ఆర్థికస్థోమత లేకపోవడంతో ఉన్నత విద్యాభ్యాసం కలగానే మిగిలింది. పెళ్లి అయ్యే సమయానికి డిగ్రీ సగంలో ఉన్న నన్ను దీపక్ ప్రోత్సహించి పిజి పూర్తిచేయించారు. ఇద్దరం మూడు రెస్టారెంట్ల నిర్వహణతోపాటు క్యాటరింగ్ సర్వీస్ చేస్తుంటాం. పోటీ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకోసం 2019లో పబ్లిక్ లైబ్రరీ తెరిచాం. అప్పటి నుంచి పుస్తకాలుసహా కరెంట్ అఫైర్స్‌కు సంబంధించినవన్నీ అందుబాటులో ఉంచుతున్నాం. ఆ తర్వాత కొవిడ్ లాక్‌డౌన్ కారణంగా పాఠశాలలన్నీ మూతపడ్డాయి. ఆ తర్వాత ఆన్‌లైన్‌లో పాఠ్యాంశాల నిర్వహణ మొదలైంది. ఫోన్స్ సౌకర్యం లేని చిన్నారులు చదువులో వెనకబడటం గుర్తించాం. అటువంటివారందరికీ సాయం చేద్దామనిపించింది. అలా గ్రామాలన్నీ పర్యటించి కావాల్సిన పుస్తకాలు, స్టేషనరీవంటి వన్నీ ఉచితంగా పంపిణీ చేసే వాళ్లం. ఈ పిల్లలందరికీ పాఠ్యాంశాలు బోధిస్తే ఎలా ఉంటుందనే ఆలోచన రావడంతో 2021లో కోచింగ్ సెంటర్ ప్రారంభించాం. మాతోపాటు బోధనకు మరో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాం. ఇక్కడ ప్రస్తుతం 105 మంది ప్రాథమిక స్థాయి నుంచి పదోతరగతి విద్యార్థుల వరకు ఉచితంగా చదువుకుంటున్నారు. డ్రాయింగ్, డిబేట్స్, క్రీడలు వంటివి కూడా ఇక్కడ ఉంటాయి. స్కూళ్లు తెరిచిన ప్పటికీ ట్యూషన్‌కు పిల్లలు ఇక్కడకొస్తున్నారు. 500మందికి సరిపోయేలా కోచింగ్ సెంటర్ కోసం ఒక శాశ్వతభవనాన్ని నిర్మిస్తున్నాం. త్వరలో దాన్ని కూడా ప్రారంభించి మరింత ఎక్కువమంది పేద పిల్లలకు విద్య అందేలా చేయాలన్నది మా కోరిక అంటున్నారు సీతారాణి.



# ఈ పొరపాట్లు చేస్తున్నారా?



**ఆరోగ్యకరంగా మెరిసే చర్మం కోరుకోని అమ్మాయుంటుందా? ఎంత ఖర్చు పెట్టినా, ఎన్ని ప్రయత్నాలు చేసినా ఫలితం రావడం లేదనే వాళ్లే ఎక్కువ. అయితే ఈ పొరపాట్లు చేస్తున్నారేమో చెక్ చేసుకోమంటున్నారు నిపుణులు.**

- బద్ధకంగా అనిపించో, అలసిపోయో.. బయటి నుంచి వచ్చాక ముఖం కడగడం మానేస్తున్నారా? మనం చిన్న విషయంగా తీసుకునే ఈ అంశమే చర్మానికి తీవ్ర హాని చేస్తుంది. మేకప్‌తోనూ పడుకోవద్దు. తర్వాతా రెండుసార్లు క్లెని ్సంగ్ చేయడం తప్పనిసరి అలవాటు చేసుకోండి.
- సామాజిక మాధ్యమాల్లోకి వెళ్లామంటే చాలు. 'దీన్ని వాడటం వల్ల మా చర్మం మెరిసిపోయిం'దంటూ బోలెడు ప్రకటనలు. ఆ ఆకర్షణలకు మోసపోవద్దు. స్నేహితుల సలహాలూ వద్దు. మీ చర్మతీరు, సమస్యలను సరిచూసుకొని ఆ తర్వాతే క్రీమ్‌లను ఎంచుకోండి.
- మృతకణాలు, బ్లాక్, వైట్ హెడ్స్ పోవాలంటే స్క్రబ్ చేయడం తప్పనిసరి. ఇది చార్మనికి లోతైన శుభ్రతనిస్తుంది. నిజమే! అయితేదీనికి ఓ హద్దు ఉండాలి. వారానికి రెండుసార్లకు మించొద్దు. లేదంటే చర్మం లోపల దెబ్బతినడమే కాదు. చిన్న గాయాలు, పిగ్మెంటేషన్ మచ్చలకూ దారితీయగలదు.
- చలికి చర్మం పగులుతోందని తప్పసరిగా మాయిశ్చరైజర్ రాస్తారందరు. మిగతా కాలాలకి వచ్చేసరికి పెద్దగా పట్టించుకోరు. ముఖం కడిగిన ప్రతిసారి చర్మతీరుకు తగ్గ మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. ఎండలోకి వెళుతోంటే సన్‌స్క్రీన్ లోషన్‌నీ వాడటం మర్చి పోవద్దు. అప్పుడే వృద్ధాప్యఛాయలను అదుపు చేయడం సాధ్యం.
- రసాయనాలుండే సబ్బులకు బదులుగా ఫేస్‌వాష్‌లను వాడితే మేలు. వీటినీ చర్మతీరుకు తగ్గట్టుగానే ఎంచుకోవాలి. తీసుకునే ఆహారమూ చర్మ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు, ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యమివ్వండి. యాంటీ ఏజెనింగ్‌గా పనిచేస్తాయివి. ❑





# ముత్యాల పగడాల అందం

పగడం ధరిస్తే.. పాజిటివ్ ఎనర్జీ అనుకోవడం పాత విషయం. ఇప్పుడు దాన్ని ఫ్యాషన్‌గా భావించడమే కొత్తదనం. నెక్‌లెస్‌లు, బ్రేస్‌లెట్లు, హారాలు, లోలాకులు.. పచ్చలతో కలిసిపోయినా, ముత్యాలతో కలిసి మురిపిస్తున్న పగడాల అందం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.



















# అక్కడ ఎలా పెరుగుతారంటే...

**పిల్లలే రేపటి పౌరులు. వారు ఆరోగ్యంగా ఉండాలన్నా, క్రమశిక్షణ, బాధ్యత కలిగిన వ్యక్తులుగా మెలగాలన్నా వారి పెంపకం బాగుండాలి. ఏ తల్లిదండ్రులైనా కోరుకునేది అదే కదా! అయితే, ఒక్కోదేశంలో ఒక్కో రకంగా పిల్లల్ని పెంచుతుంటారు. కొన్నింటి గురించి మనమై తెలుసుకుందాం..**

- వియత్నాంలో తల్లిదండ్రులు పిల్లలకు తొమ్మిది నెలలు వచ్చే సరికి డైపర్లు వేయడం మానేస్తారు. వారికి కాలకృత్యాల అవసరమొస్తే చాలు చిన్నగా ఈల వేయడం నేర్పిస్తారట.
- నార్వే, స్వీడన్, ఫిన్‌లాండ్ దేశాల్లో గడ్డకట్టే చలిలోనూ పసిపిల్లలను సైతం కాసేపు బయట తిప్పుతారు. ఇలా చేస్తే వారు స్వచ్ఛమైన గాలి పీల్చుకోగలుగుతారనీ, జలుబు బారిన పడకుండా ఉంటారని వారి నమ్మకం.
- మనం సాధారణంగా పిల్లలకు ఆకలేస్తుందేమోనని ఆలోచిస్తూ తరచూ ఏదో ఒకటి పెడుతూ ఉంటాం. కానీ, ఫ్రాన్స్, దక్షిణ కొరియాలో ఎంత చిన్నపిల్లలైనా సరే వారా పని చేయరు. పెద్దవాళ్లు ఎప్పుడు తింటే అప్పుడే వాళ్లతో కలిసి భోజనం చేయాలి. అది వాళ్లలో క్రమశిక్షణ పెంచుతుందని వారి నమ్మకం. అంతేకాదు, చిన్నారులు తినడంలో ఎంచుకోవడం కంటే అన్నీ తినగలిగే అలవాటు చేసుకుంటారని వారు ఆవిస్తారు.
- మనలాగే జపాన్‌లో కూడా చిన్నపిల్లలను పక్కన పడుకోబెట్టుకోవడం సాధారణం.



దానవల్ల వారిలో ధైర్యం పెరిగి స్వతంత్రంగా ఉండగలరని భావిస్తారు. అయితే అమెరికాలో ఇలా చేయడం వల్ల పిల్లలు ప్రతి దానికీ ఇతరులపై ఆధారపడతారని నమ్ముతారు. అలానే జపాన్ చిన్నారులు స్వతంత్రంగా ప్రజా రవాణా వ్యవస్థల్ని ఉపయోగిస్తారు. దాన్ని పెద్దలు చిన్నప్పటి నుంచే అలవాటు చేస్తారు.

- స్వీడన్‌లో పెద్దవారితోపాటు కుటుంబా నికి సంబంధించిన అన్ని నిర్ణయాల్లో పిల్లల అభిప్రాయం తీసుకుంటారు. దీనివల్ల సొంతంగా నిర్ణయాలు తీసుకోవడం చిన్నప్పటి నుంచే అలవాటవుతుంది. ❑

## చెలి చిట్కా

వంటింటిని శుభ్రపరచడానికి రసాయనాలతో కూడిన క్లీనర్లే అవసరం లేదు. కాస్త వైట్ వెనిగర్ చల్లి శుభ్రమైన వస్త్రంతో తుడిచినా మురికి, సూక్ష్మక్రిములు దూరమవుతాయి. ❑



# సలాడ్ ఆరోగ్యంగా..

తాజా కూరగాయలు, మాంసాహారంతో చేసే సలాడ్స్‌కు కొన్ని చేర్చి మరింత రుచిని పెంచొచ్చు. అదెలాగంటే..

**వెల్లుల్లితో...** నాలుగైదు వెల్లుల్లి రేకలను దోరగా వేయించి చల్లార్చాలి. కప్పు నువ్వులనూనెకు రెండు చెంచాల పార్స్లీ సెలరీ పొడి, చెంచా రెడ్‌చిల్లీ ఫ్లేక్స్ కలపాలి. ఈ మిశ్రమంలో కచ్చాపచ్చాగా చేసిన వెల్లుల్లి రేకలను కలిపి పొడిసీసాలో నింపి ఫ్రిజ్‌లో భద్రపరిస్తే వారంరోజులు నిల్వ ఉంటుంది. మాంసాహారంతో చేసే సలాడ్‌ను తినేముందు దీంతో అలంకరిస్తే చాలు రుచి రెట్టింపు అవుతుంది.

**చిల్లీ గార్లిక్..** మాంసాహారం, గుడ్లతో చేసే సలాడ్స్‌కు చిల్లీ గార్లిక్ డ్రెస్సింగ్ రుచిని పెంచుతుంది. నాలుగైదు ఎండుమిర్చి, కప్పు వేరుశనగ, అయిదారు వెల్లుల్లి రేకలను కలిపి దోరగా వేయించి పొడి చేయాలి. కప్పు ఆలివ్ నూనె, తగినంత ఉప్పు, అయిదారు మిరియాలను మెత్తగా చేసి కలపాలి. ఇందులో ముందుగా చేసి ఉంచిన వేరుశనగ పొడిని కలిపి భద్రపరిస్తే వారం రోజులు వినియో గించుకోవచ్చు.

**హెర్బ్స్‌తో....** కప్పు ఆలివ్‌నూనెలో మూడు చెంచాల వైట్ వెనిగర్, చెంచా



కొత్తిమీర తురుము, అయిదారు పుదీనా ఆకులు, పావు చెంచా మిరియాల పొడి కలిపిన మిశ్రమాన్ని ఫ్రిజ్‌లో ఉంచితే రెండువారాలు వినియోగించుకోవచ్చు. ఇది అన్ని రకాల సలాడ్స్‌కూ రుచిని అందిస్తుంది. ❑

# ముందు సైకాలజిస్టును సంప్రదించండి



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న :** మా అమ్మాయి బి.టెక్ పూర్తిచేసి ఒక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నది. ఆమెలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, మేనేజరుగా ప్రమోషన్ ఇచ్చారు. వారంలో ఒకటి రెండు సార్లు గ్రూప్ మీటింగ్స్ లేదా ట్రెనింగ్ తరగతులు నిర్వహించవలసి వుంటుంది. అయితే ఆమెకు కొద్దిగా నత్తి ఉంది. కాబట్టి నలుగురిలో మాట్లాడేటపుడు మాటలను తడబడుతుంది. ఇది ఆమెకు తీవ్రమైన ఒత్తిడి కలిగిస్తోంది. కొన్నిసార్లు ఒక పదానికి బదులు మరొక పదం పలికి నవ్వుల పాలవుతున్నది. మేనేజర్ అయిన తరువాత ఈ సమస్య ఎక్కువగా ఉంది. ఇంట్లో ఉన్నప్పుడు పెద్దగా సమస్య ఉండదు. అలాగే ఉద్యోగ బాధ్యతల నిర్వహణ సమయంలోను బాగానే మాట్లాడుతుంది. అయితే శిక్షణా తరగతులు, ఉపన్యాసాలు చేసే సమయంలో తడబాటు ఎక్కువగా ఉంది. దీంతో ఆమె భయపడి మేనేజర్ పోస్టు నుంచి తప్పుకోవాలనుకుంటున్నది. మేమందరం నచ్చజెపినా వినడం లేదు. ఇటీవల మాకు తెలిసిన వారు చెపితే వస (వజ) నాకిస్తున్నాం. అయినా ప్రయోజనం కనిపించడంలేదు. నెల క్రితం పెళ్లి చూపుల సమయంలో కొంత తడబాటుకు గురయ్యింది. దీని వలన సంబంధం తప్పి పోయింది. మా అమ్మాయి చిన్నప్పటి నుంచి చదువు, సంధ్యల్లో రాణిస్తోంది. మంచి తెలివితేటలు ఉన్నాయి. అయితే మాటలు ఎందుకు తడబడుతున్నాయో అర్థం కావడం లేదు. ఇది ఒక నరాల రుగ్మతని, కొందరు మానసిక సమస్యని మరికొందరు చెపుతున్నారు. చికిత్స చేయిసే తగ్గి పోతుందని చెపుతున్నారు. మరికొందరు స్పీచ్ థెరపిస్ట్ వద్ద చికిత్స చేయించుకుంటే మంచిదని సూచించారు. ఎవరికి చూపిస్తే మంచిది, అసలు ఈ సమస్య పూర్తిగా తగ్గుతుందా లేదా, దీనికి ఏవైనా మంచి మందులు ఉన్నాయా అన్న విషయాలు తెలుపగలరు.

– ఒక సోదరి, తిరుపతి




**జవాబు:** అమ్మా తెలివితేటలకు మాటల తడబాటుకు సంబంధం లేదు. ఎంత గొప్ప వారికైనా నత్తి తడబాటు బాల్యం నుంచే రావచ్చు. ప్రపంచాన్ని గడగడ లాడించిన హిట్లర్‌కు కూడా నత్తి ఉండేది. క్రమంగా ఆయన ఆ సమస్యను అధిగమించి తుపాకి తూటాల్లాగా మాట్లాడేవారు. ఆయన ఉపన్యాసంలో మాటల వర్షం కురిసేది. ప్రపంచ వ్యాప్తంగా 70 మిలియన్ల మంది నత్తితో బాధపడుతున్నారు. నత్తి లేదా తడబాటు అన్నది ఒక మనోవ్యాధి సమస్య. అంటే మనసు స్పందనకు అనుగుణంగా నాడీవ్యవస్థలో వచ్చే మార్పు అన్నమాట. చాల మందిలో స్టేజ్ ఫియర్ ఉంటుంది. ఇంటిలోను, మిత్రులతోను అనర్గళంగా మాట్లాడేవారు స్టేజ్ ఎక్కిమైక్ పట్టుకోగానే తడబాటుకు గురవుతుంటారు. ఒకదానికి మరొకటి చెపుతుంటారు. పుట్టిన రోజును పెళ్లి రోజు, పెళ్లి రోజును పుటినరోజు అనే సందర్భాలు ఉంటాయి. అలాగే షష్టిపూర్తి ఉత్సవం రోజు దీర్ఘ ఆయుస్మాన్ భవ అనబోయి సుపుత్ర ప్రాప్తి రస్తు అని చెప్పి నాలుక కరుచుకున్న వారు ఉన్నారు. చమత్కారులు వృద్ధ దంపతులను ఆటపట్టించేందుకు సరదాగా కూడ అనవచ్చు. అలాంటి వాటిని తడబాటుగా భావించకూడదు. నత్తి అన్నది మాత్రం అధిక శాతం మందిలో ఒక మానసిక సమస్య మాత్రమే. ఎక్కడో కొద్ది మందికి నాడీ రుగ్మత కావచ్చు. కాగా కొందరిలో డిస్లెక్సిమా అన్న రుగ్మత ఉంటుంది. వారు ఒక దానికి బదులు ఒకటి చెపుతుంటారు. ఉదాహరణకు అత్తకు బదులు అమ్మ అనడం, ముందు అనాల్సిన చోట ముద్దు అంటుంటారు. అంటే కొన్ని పదాలు వారి మస్తిస్కంలో అలా ముద్రపడిపోతాయి. అలాగే చూసి చదివేటపుడు తొమ్మిదిని ఆరు అని, ఆరుని తొమ్మిది అంటుంటారు. కొన్నింటిని తిరగేసి పలుకుతుంటారు. 63ను 36 అని 69ని 96 అని చదువుతుంటారు. కాబట్టి మాటల తడబాటు నత్తికి మూలం ఏదో ముందు తెలుసుకోవాలి. నిపుణులు మాత్రమే ఈ తేడాలను గుర్తించి సరైన మార్గాలను సూచించి, తగిన చికిత్సను అందించగలరు. కాబట్టి ఎవరో చెప్పారని వస, తేనె నాకిస్తే సరిపోదు. అయితే వాటి ప్రభావాన్ని తక్కువ చేసి మాట్లాడలేం. పాత రోజుల్లో పిల్లలకు మాటలు బాగా రావడం కోసం ఇవన్నీ చేసేవారు. వాటిలోని ఔషధగుణాలు గొంతు, నాలుకా బాగా పనిచేయడానికి దోహదపడ తాయి అనడంతో సందేహం లేదు. అయితే సమస్యకు తగిన చికిత్స ఎంచుకున్న ప్పుడు మాత్రమే ఫలితం ఉంటుంది. సాధారణంగా నత్తి తడబాటు ఉన్నా వారిలో సిగ్గు, భయం, సామాజిక ఆందోళన ఉంటుంది. భయం, ఆందోళన, ఒత్తిడి ఒత్తిడి పెరిగినప్పుడు వారి సమస్య ఎక్కువ అవుతుంది. విషయం పట్ల స్పష్టత లేనప్పుడు ఆత్మవిశ్వాసం తగ్గినప్పుడు సమస్య వస్తుంది. మెదడులో డోపమైన్ స్థాయి పెరిగినపుడు సమస్య తలెత్తుతుంది. చాలా గొప్పగా ఊహించుకుని కొందరు ఆందోళనకు గురై తప్పులు మాట్లాడుతుంటారు. నిద్రలేమి, అసహనం, అనవసర ఆవేశం, మితిమీరిన ఉద్వేగాల వల్ల కూడ తడబాటు కలుగుతుంది. కాబట్టి మీ అమ్మాయిని ముందు సైకాలజిస్టుకు చూపండి. ఆయన కౌన్సెలింగ్, కాగ్నెటివ్ బిహేవియర్ థెరపీ ద్వారా తగ్గించేందుకు కృషిచేస్తారు. అవసరమైన స్పీచ్ థెరపిస్టు ద్వారాచికిత్స చేయించండి. నెమ్మదిగా మాట్లాడటం, శ్వాసను నియంత్రించడం ద్వారా కూడ సమస్యను తగ్గించవచ్చు. దీనికి ధ్యానం, ప్రాణాయామాలు తోడ్పడతాయి. ❑

వ్యధ

# అర్హతే కొలమానం

ఆధ్యాత్మికం



ఆయన పుట్టినది గురువారం. తనువును వీడినది గురువారము 25 ఫిబ్రవరి 1971. సాయిబాబాతో కేవలం 8 లేక 9 ఏండ్ల నుండి మాత్రమే అనుభవాలు మొదలయ్యాయి. ఆయన జీవించినది 83 ఏండ్లు. అయినా ఆయన సాయికి అంకిత భక్తుడుఅయ్యాడు. షిరిడీలోని వ్యక్తులకు సాయి బాబా ఎన్నో, ఎన్నెన్నో సంవత్సరముల నుండి తెలిసినా ప్రయోజనం శూన్యం. 8,9 ఏండ్లలోనే సాయిని ఆకట్టుకున్న వ్యక్తులను వేళ్ల మీద లెక్క పెట్టవచ్చును. అట్టి వారిలో ఒకడు మేఘశ్యామ భగవంత్‌రామ్ రేగే. శ్రీ బి.వి. నరసింహస్వామిగారి 'డివోటీస్ ఎక్స్‌పీరియన్సెస్'లో ఈయనదే అగ్రస్థానం. రేగే గారి జీవితంలో సాయి ప్రవేశించినది మొదలు. సాయితో సంబంధం ఉన్న ప్రతి సంఘటన ఆదర్శమైన ఘట్టమే అవుతుంది. ఈయన సుతి మెత్తని జీవిత సంఘటన ద్వారా, సాయి మహత్తును, భక్త సంరక్షణను, బోధనా పద్ధతిని, ఇంకా అనేక అంశాలను గ్రహించ వీలవుతుంది. ఆచరించదగ్గ విషయాలు అవి, కేవలం చదవటం మాత్రమే, వినటం మాత్రమే చేయ వీలులేనివి. సాయితో సాన్నిహిత్యం ఏర్పరచుకోదగిన విషయాలన్నీ ఆయన జీవితం చాటి చెబుతుంది. సాయి మహత్తు మహాసమాధితో పూర్తి కాలేదని, మహా సమాధి అనంతరం ఇంకా చురుకుగా ఆయన పరిమితులు లేని అనంతత్వం మానుష రూపంలో లీలా మాత్రంగా ఇమిడి పోయి, కనుల ముందు కదలాడుతున్నట్లు అనిపించేది. అయితే రేగే వెలె సాయితో సాన్నిహిత్యం పొందుదాం. 'నాకు అవసరమైనప్పుడల్లా, సాయిబాబా దర్శన మిచ్చి తగిన ధైర్యాన్నిస్తుంటారు అన్నాడు రేగే. ఆయన ఇచ్చే ఏకైక సందేశం ఆయన అనుభవం లోనిదే అది ఏమిటంటే.. సాయిబాబాను గాఢంగా, హృదయ పూర్వకంగా ప్రేమించండి. అందుకు షిరిడీ వెళాల్సిన పని లేదు. కానీ, షిరిడీ దర్శనం నిస్సందేహంగా సహాయపడు తుంది. సర్వేంద్రియాలను కేంద్రీకరించి ప్రేమతో వారిని ధ్యానిస్తే చాలు. ఎవరి అర్హతలకు తగ్గట్లుగా వారు సాయిబాబా నుండి తప్పక సహాయాన్ని పొందుతారు. తన 8 లేక 9 ఏండ్ల అనుభవంతో రేగే పలికిన మాటలు అవి. ఫిబ్రవరి 25 రోజు నుండి రేగే పలుకులను అనుభవంలోనికి తెచ్చుకుందాం. సాయి సాన్నిహిత్యాన్ని పొందుదాం.

- యం.పి.సాయినాథ్


# కిమ్ రాజ్యంలో మరో అరాచకం విదేశీ సినిమాలు చూస్తే అయిదేళ్ల జైలుశిక్ష!



**ప్యాంగాంగ్, మార్చి 1:** ఉత్తరకొరియా అధినేత పైత్యం రోజురోజుకు ముదిరిపోతోంది. విచిత్రమైన ఆంక్షలు, వింత నిర్ణయాలతో ప్రజలను బందీలుగా చేస్తూ వారి స్వేచ్ఛను హరిస్తున్నారు. బయట ప్రపంచంతో దాదాపు సంబంధాలు తెగిపోయి అక్కడి ప్రజలు జైలు పక్షుల్లుగా బతుకుతున్నారు. నియంత కిమ్ జోంగ్ ఉన్ విపరీత పోకడలతో జనం విసుగెత్తిపోతున్నారు. తాజాగా, కిమ్ దృష్టి హాలీవుడ్ సినిమాలపై పడింది. ఈ సినిమాల ప్రభావంతో ఎవరైనా తనపై తిరుగుబాటు చేస్తే పరిస్థితి చేజారుతుందనే అనుమానంతో ఏకంగా నిషేధం విధించారు. ఈ విషయంలో ఎవరైనా ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తమ పిల్లలు హాలీవుడ్ లేదా విదేశీ సినిమాలను చూస్తూ దొరికితే తల్లిదండ్రులను జైలుకు పంపుతామని ప్రకటించారు. మొదటి తప్పుగా తల్లిదండ్రులను కార్మిక శిబిరాలకు తరలించి, ఆరు నెలలపాటు అక్కడే ఉంచుతారు. పిల్లలకు సైతం అయిదేళ్ల శిక్ష విధించి శిబిరాలకు పంపుతామని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఉత్తరకొరియా విశిష్టత గురించి తెలియజేయాలని, అలాకాకుంటే వారు కిమ్ అనుసరించే సామ్యవాద వ్యతిరేకులుగా మారే ప్రమాదం ఉందని అధికారులు వ్యాఖ్యానించారు. అయితే ఇంతకుముందు ఇటువంటి నేరాల్లో దోషులుగా తేలిన తల్లిదండ్రులు కఠినమైన హెచ్చరికతో సరిపెట్టుకునేవారు. గతంలో దక్షిణ కొరియా సినిమాల క్యాసెట్లతోదొరికిన ఇద్దరు బాలలకు మరణశిక్ష విధించినట్లు మీడియా కథనాలు వెలువడ్డాయి. ఎవరైనా అశ్లీల వీడియోలు, పోర్న్ సినిమాలు చూస్తున్నట్లు సమాచారం వస్తే కాల్చి చంపాలని గత నెలలో ఆదేశాలు వెలువడ్డాయి. ఈ ఆంక్షలు కేవలం విదేశీ సినిమాలకే పరిమితం కాదు. డ్యాన్సు లు చేయడం, పాటలు పాడటం కూడా నేరమే. దక్షిణ కొరియా వంటి దేశాలకు చెందిన డ్యాన్సు లు చేస్తే ఆరునెలల జైల్లో వేస్తారు. కిమ్ సరికొత్త ఆంక్షలతో ఉత్తరకొరియా ప్రజలు తమకు ఇష్టమైన విదేశీ సినిమాలు చూడలేకపోతున్నామన్నారు.

# ఐక్యరాజ్యసమితిలో నిత్యానంద దేశం

## భారత్‌పై పలు ఆరోపణలు



**న్యూయార్క్, మార్చి 1:** తనను తాను ఆధ్యాత్మిక గురువుగా ప్రకటించుకున్న వివాదాస్పద నిత్యానంద మరోసారి వార్తల్లోకి వచ్చారు. భారత్ నుంచి పరారైన ఆయన నాలుగేళ్ల కిందట కైలాస్ పేరుతో ఏకంగా ప్రత్యేక దేశాన్ని సృష్టించుకున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ దేశం కోసం ప్రత్యేకంగా కరెన్సీని కూడా నిర్ణయించడం గమనార్హం. తాజాగా, తనదేశం తరఫున ఇద్దరు ప్రతినిధులను ఐక్యరాజ్యసమితి సమావేశాలకు నిత్యానంద పంపారు. కైలాస దేశ ప్రతినిధిగా హాజరైన ఓ మహిళ నిత్యానందను భారత ప్రభుత్వం వేధింపులకు గురిచేస్తోందని ఆరోపించడం గమనార్హం. ఫిబ్రవరి జెనీవాలో జరిగిన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక హక్కుల కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆమె తనను తాను విజయప్రియ నిత్యానందగా పరిచయం చేసుకుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువుల కోసం తొలి సార్వ భౌమ దేశం కైలాస ఏర్పాటు చేసిన నిత్యానంద హిందూ సంప్రదాయాలను, నాగరికతను పునరుద్ధరిస్తున్నారు. ఆది శైవ దేశీయ వ్యవసాయ తెగలతో సహా హిందూమతంలో 10,000 సంప్రదాయాలు ఉన్నాయి. కైలాస తరఫున తాను ఐక్యరాజ్య సమితిలో శాశ్వత ప్రతినిధిగా నియమితులైనట్లు విజయప్రియ చెప్పడం గమనార్హం. కైలాస దేశంలో పద్ధతులు పురాతన హిందూ సంప్రదాయాలు, పరిష్కారాలతో పాటు ప్రస్తుత హిందూ సూత్రాలకు అనుగుణంగా ఉంటాయి. ఇది స్థిరమైన అభివృద్ధితో చాలా విజయవంతమైనది. హిందూ మతం సంప్రదాయాలు, జీవనశైలిని పునరుద్ధరించినందుకు కైలాస అత్యున్నత పీఠాధిపతి వేధింపులను ఎదుర్కొంటున్నారు. మానవహక్కుల ఉల్లంఘనకు గురయ్యారు. అతను బోధనలపై నిషేధం కొనసాగుతోంది. మాతృదేశం నుంచి బహిష్కరింపబడ్డారు అని విజయప్రియ అన్నారు. కైలాసానికి చెందిన రెండు మిలియన్ల హిందువులపై జరుగుతోన్న హింసను నిరోధించడానికి జాతీయంగా, అంతర్జాతీయంగా అమలవుతున్న చర్యలను తీసుకోవాలని ఐక్యరాజ్యసమితిని కోరారు. అనంతరం కైలాస నుంచే వచ్చిన మరో ప్రతినిధి ఇఎన్‌కుమార్ సైతం మాట్లాడారు. తనను తాను చిన్న రైతుగా పరిచయం చేసుకున్నాడు. ఈ సందర్భంగా భారత్‌లోని చట్టాలు దేశీయ వ్యవసాయ పద్ధతులపై చాలా పరిమితులను ఎదుర్కొంటున్నాయని ధ్వజమెత్తారు. అయితే ఈ దేశాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిందా? లేదా? అనేది ఇంకా స్పష్టత లేదు. అత్యాచారం, అపహరణ వంటి పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిత్యానందపై భారత్‌లో నాన్ బెయిలబుల్ వారెంట్ సైతం జారీ అయింది. 2019లో దేశం నుంచి పారిపోయిన నిత్యానంద 2020లో ఈక్వెడార్ తీరానికి దగ్గరలోని ఓ ద్వీపాన్ని తీసుకుని దానిని కైలాస దేశంగా ప్రకటించారు.

# జిఎస్టీ ఫిబ్రవరి రాబడులు 1.49 లక్షలకోట్లు



**న్యూఢిల్లీ, మార్చి 1:** వస్తుసేవలపన్ను రాబడులు ఫిబ్రవరి నెలలో 1.49 లక్షలకోట్లుగా ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. గత ఏడాది ఇదేనెలలో వచ్చిన 1.33 లక్షలకోట్లకంటే 12శాతంపెరిగినట్లు కేంద్ర పరోక్షపన్నులబోర్డువివరించింది. దీనితో జిఎస్‌టి నెలవారీ రాబడులు వరుసగా 12 నెలలనుంచి 1.4 లక్షలకోట్లుగా ఉన్నట్లు తేలింది. అయితే ఈ ఏడాదిజనవరి నెలలో వచ్చిన వసూళ్లకంటే ఫిబ్రవరి నెల జిఎస్టీ వసూళ్లు తక్కువగా ఉన్నాయి. జనవరిలో 1.56 లక్షలకోట్లుగా నమోదయింది. ఒకదశలో 1.68 లక్షలకోట్లు కదూఅ నమోదయింది. మొత్తం రాబడుల్లో సిజిఎస్‌టి 27,662 కోట్లుకాగా రాష్ట్రాల జిఎస్‌టి 34,915 కోట్లుగా ఉంది. ఐజిఎస్‌టి 75,609 కోట్లుగా ఉంది. ఆ మొత్తంలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తులపై వసూలుచేసిన మొత్తం 35,689 కోట్లు కూడా ఉంది. ఇక సుంకాలపరంగాచూస్తే 11,931 కోట్లువరకూ వసూలయింది. వీటిలో దిగుమతి ఉత్పత్తులపైనే 792 కోట్లవరకూ ఉన్నట్లు కేంద్రం ప్రకటించింది. ఈనెలలో దిగుమతి చేసుకున్న ఉత్పత్తుల రాబడులు దేశీయ లావాదేవీలకంటే ఆరుశాతం ఎక్కువ ఉన్నాయి. దేశీయ లావాదేవీలు 15శాతంవరకూ ఉన్నాయి. ఈనెలలోనే అత్యంత భారీ మొత్తం 11,931 కోట్లు సుంకం రూపంలో వసూలయినట్లు ఆర్థికశాఖ వెల్లడించింది.

# భార్య వేధింపులు తాళలేక విడాకులు భరణం కోసం కిడ్నీ అమ్మకానికి పెట్టిన బాధితుడు

**పాట్నా, మార్చి1:** భార్య వేధింపులతో విసిగి వేసారిపోయిన ఓ యువకుడు ఆమెకు విడాకులు ఇవ్వాలని నిశ్చయించుకున్నాడు. విడాకులు ఇవ్వాలంటే తనకు రూ.10లక్షలు భరణం ఇవ్వాలని సదరు భార్య డిమాండ్ చేస్తోంది. ఈ విషయంలో పోలీసులు, అధికారులను కలిసి తనకు సాయం చేయాలని వారిని వేడుకున్నాడు. అయినా సమస్యకు పరిష్కారం లభించలేదు. దీంతో చివరకు తన కిడ్నీని అమ్మేసి అయినా ఆమెను వదిలించుకోవాలని నిర్ణయానికి వచ్చాడు. ఈ నేపథ్యంలో కిడ్నీ అమ్ముతానంటూ బ్యానర్ పట్టుకుని పక్క రాష్ట్రంలో తిరుగుతున్నాడు. ఈ ఘటన హర్యానాలోని ఫరీదాబాద్‌లో చోటుచేసుకుంది. బాధితుడు బీహార్‌కు చెందిన వ్యక్తి. కిడ్నీ అమ్మకానికి సిద్ధంగా ఉంది. మార్చి 21న ఆత్మాహుతి కార్యక్రమం అంటూ బ్యానర్ రాసిపెట్టడం గమనార్హం. వివరాల్లోకి వెళితే బీహార్ రాజధాని పాట్నాకు చెందిన సంజీవ్ ప్రింటింగ్ ప్రెస్‌లో పనిచేస్తుంటాడు. అతడికి ఆరేళ్ల కిందట వివాహం జరిగింది. పెళ్లయిన తర్వాత కొదినద రోజుల్లోనే సంజీవ్‌కు కష్టాలు మొదలయ్యాయి. భార్య తరచూ గొడవకు దిగుతూ సూటిపోటి మాటలతో వేధించేది. అంతేకాదు అతడిపైనే వరకట్న వేధింపులు కేసు పెట్టడంతో పోలీసులు అరెస్టు చేశారు. బెయిల్‌పై బయటకొచ్చిన అతడికి భార్య, బావమరిది, అత్తమామల నుంచి వేధింపులు రోజురోజుకు పెరిగిపోయాయి. సంజీవ్ మాట్లాడుతూ ఆరేళ్లకిందట నాకు వివాహం జరిగింది. పెళ్లయిన నాలుగు నెలల తర్వాత గర్భం దాల్చిన నా భార్యకు అత్తమామలు అబార్షన్ చేయించారు. దీనిపై నిలదీయడంతో గొడవపడ్డారు. అప్పట నుంచి నానా రకాలుగా వేధిస్తున్నారు. వరకట్న వేధింపుల కేసు కూడా పెట్టారు. ప్రస్తుతం బెయిల్ మీద ఉన్నారు. విడాకులు ఇవ్వాలంటే రూ.10 లక్షలు ఇవ్వాలని నా భార్య డిమాండ్ చేస్తోంది. సాయం కోసం పోలీసులు, అధికారులను అనేకమార్లు సంప్రదించినా ఫలితం లేకపోయింది. తర్వాతే విసిగిపోయి ఇలా బ్యానర్‌తో తిరుగుతున్నాను అని చెప్పాడు. మార్చి 21లోగా కిడ్నీ విక్రయిస్తే ఆ డబ్బులు ఆమెకు ఇచ్చేస్తానని, ఒకవేళ అలా జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటానని సంజీవ్ వాపోయాడు. తనకు విడాకులు తీసుకోవడం ఇష్టంలేకపోయినా నా భార్య ఒప్పుకోవడంలేదని ఆమె కోరినంత డబ్బు లేకపోవడంతో కిడ్నీ అమ్మాలని నిర్ణయించుకున్నానని చెప్పాడు. ఈ మేరకు మార్చి 21న పాట్నాలో తన ఆత్మాహుతి కార్యక్రమం ఉంటుందని పేర్కొంటూ బ్యానర్ ప్రదర్శిస్తున్నాడు. అంతేకాదు, ఆ కార్యక్రమానికి హాజరు కావాలంటూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్‌ల పేర్లను సైతం దానిపై ఒకవైపు ముద్రించాడు. రెండోవైపు భార్య, బావమరిది, ఇతర బంధువుల ఫొటోలను సైతం వేయించాడు.




# 68 కోట్లకు చేరిన కరోనా బాధితులు 60 లక్షలకు పెరిగిన వైరస్ మృతులు

**జెనీవా, మార్చి 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్నదేశాల్లో ఈపెరుగుదల మరింత ఆందోళన కలిగిస్తోంది. బుధవారం నాటికి ప్రపంచ దేశాల్లో 68 కోట్లమందికి కరోనాసోకి వారిలో 60 లక్షలమంది చనిపోయారు. చమరో 40,464 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో కరోనా కేసులు 24.63 కోట్లకుపైగా నమోదుకాగా 20.17 లక్షలమంది చనిపోయారు. మరో 6469 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.37 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.46 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 16.11 లక్షలు మరణాలు సంభవించాయి. మరో 7699 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 11.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.56 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.43 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.36 లక్షలమంది చనిపోయారు. మరో 15,492 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.89 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లకేసులు ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నాయి. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.80 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6,23కోట్లకుపైగా నమోదుకాగా మరో 3,84,952 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,582 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,454 మంది పరిస్థితి విషమించింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 26,116 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,621 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.



# స్మార్ట్‌బాయ్‌గా రాహుల్ అప్పియరెన్స్

**న్యూఢిల్లీ, మార్చి 1:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లో 4వేల కిలోమీటర్లకుపైగా సాగిన భారత్‌జోడో యాత్రలో గడ్డం మీసాలు భారీగా పెంచేసిన రాహుల్‌గాంధీ తాజాగా స్మార్ట్‌బాయ్‌గా దర్శనమిచ్చారు. హెయిర్‌కటింగ్, గడ్డం ట్రిమ్‌చేయించుకని తొలిసారి స్టైలిష్ లుక్‌లో ఉన్న ఆయన ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. తాను విద్యనభ్యసించిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో ప్రసంగించేందుకువెళ్లిన రాహుల్ అక్కడ సూట్‌తో స్మార్ట్‌బాయ్‌లుక్‌లో కనిపించారు. మూడురోజులపాటు రాయ్‌పూర్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరి ముగిసిన తర్వాత రాహుల్ నేరుగా యుకెకు బయలుదేరి వెళ్లారు. వారం రోజులపాటు లండన్‌లోపర్యటించనున్నారు. 52 ఏళ్ల రాహుల్ కేంద్రబిడ్జి వర్సిటీలో లెర్నింగ్ టు లిజన్ ఇన్ ద ట్వటీ ఫస్ట్‌సెంచరీ అనే అంశంపై ప్రసంగించేందుకువెళ్లారు. రాహుల్‌కు ఆహ్వానిస్తూ కేంద్రబిడ్జ్ జెబిఎస్ ఈమేరకు ట్వీట్‌చేసింది. మా కేంబ్రిడ్జి ఎంబిఎ ప్రోగ్రామ్ కాంగ్రెస్ ఎంపి విపక్షనేత రాహుల్‌గాంధీని సాదరంగా స్వాగతిస్తోందని, ఆయన ఈరోజు విజిటింగ్‌ఫెలో ఆఫ్ కేబ్రిడ్జి జెబిఎస్‌గా హాజరయి ప్రత్యేక అంవంపై ప్రసంగిస్తారని ట్వీట్‌చేసింది. మరోవైపు భారత సంతతికిచెందిన ఫెలో యూనివర్సిటీకి చెందిన కార్పస్ క్రిస్టీకళాశాల డైరెక్టర్, ట్యూటర్ గ్లోబల్ హ్యుమనిటీస్ ఇనిషియేటివ్ కో డైరెక్టర్ అయిన శృతి కపిలతో రాహుల్‌గాంధీ బిగ్‌డేటా అండ్ డెమొక్రసీ భారత్‌చైనా సంబంధాలు అనే అంశంపై ప్రత్యేక సెషన్లలో పాల్గొంటారు. బిజెపి పాలనకు వ్యతిరేకంగా దేశాన్ని సమైక్యపరచాలన్న నినాదంతో కాంగ్రెస్ పార్టీచేపట్టిన భారత్‌ఝోడో యాత్రను గత ఏడాది సెప్టెంబరులోప్రారంభించిన రాహుల్ జనవరి 30న ముగించారు. ఈ యాత్రలోభాగంగా రాహుల్ 12 రాష్ట్రాలమీదుగా నాలుగువేల కిలోమీటర్లకుపైగా పాదయాత్రచేసాడు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ఇటీవల ఛత్తీస్‌ఘడ్‌లోజరిగిన కాంగ్రెస్ ప్లీనరీలోకూడా ప్రసంగించారు.

# ముంబై ఎయిర్‌పోర్టులో డ్రగ్స్ సబ్బుల్లో 25 కోట్ల విలువైన కొకైన్



**ముంబై, మార్చి 1:** భారతదేశంలో డ్రగ్స్ అక్రమ రవాణాపై డిఆర్ఐ, నార్కోటిక్స్ అధికారులు, ఎయిర్ పోర్టులలో కస్టమ్స్ అధికారులు ఎక్కడికక్కడ ఉక్కుపాదం మోపుతున్నా డ్రగ్స్ దందా చాపకింద నీరులాగా సాగుతూనే ఉంది. తాజాగా ముంబైలోని చత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ ముంబై జోనల్ యూనిట్ అధికారులు ఒక ప్రయాణికుడు అక్రమంగా తరలిస్తున్న 2.58 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు 25 కోట్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. భారతదేశంలోని ముంబైకి మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగుతుందని ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు, ముంబై అంతర్జాతీయ విమానాశ్రయంలో డిఆర్ఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఇథియోపియా అడిస్ అబాబా నుంచి వచ్చిన వ్యక్తి ట్రాలీ బ్యాగ్‌లో 12 సబ్బులను అనుమానాస్పదంగా గుర్తించి తనిఖీ చేసిన డిఆర్ఐ అధికారులు అందులో డ్రగ్స్ ఉన్నట్లు గుర్తించారు. 25 కోట్ల విలువ చేసే కొకైన్ సోప్ బార్ల ద్వారా అక్రమ రవాణా చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు గుర్తించి, ఆ వ్యక్తితో పాటు అతనికి సహాయకుడిగా ఉన్నమరో వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. అయితే అతను ఎక్కడి నుంచి డ్రగ్స్‌ను ఎక్కడికి తీసుకువెళుతున్నాడు? ఎవరికి ఆ డ్రగ్స్‌ను చేరవేయబోతున్నాడు? అన్నది డిఆర్ఐ అధికారులు క్షుణ్ణంగా దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ఫిబ్రవరి నెల ప్రారంభంలో కూడా అడిస్ అబాబా నుంచి ముంబైకి వచ్చిన ఒక భారతీయ వ్యక్తి 3,360 గ్రాముల కొకైన్‌ను అక్రమ రవాణా చేసే ప్రయత్నంచేశారు. అప్పుడు కూడా డిఆర్ఐ అధికారులు ముంబై విమానాశ్రయంలో డ్రగ్స్ స్మగ్లర్లను అరెస్టు చేశారు. అప్పుడు కూడా ఇదే తరహాలో 33 కోట్ల 60 లక్షల విలువైన కొనఐన్‌ను గుర్తించారు. అధికారుల కళ్లు కప్పి, ఎవరికి పట్టు పడకుండా ముంబై కేంద్రంగా డ్రగ్స్ మాఫియా డ్రగ్స్ తరలిస్తున్నట్లుగా ఇటీవల పట్టుపడుతున్న అనేక కేసులను బట్టి తెలుస్తోంది.



# గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం

## 36 మంది మృతి, 85మందికిపైగా గాయాలు

**తెంపీ, మార్చి 1:** గ్రీస్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. మంగళవారం అర్ధరాత్రి ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో 36 మంది మరణించారు. 85 మంది గాయపడ్డారు. గాయపడిన వారు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఏథెన్స్‌కు ఉత్తరాన 380కిలోమీటర్ల దూరంలో ఉన్న లారిస్సా నగరానికి సమీపంలో ఈ ఘటన జరిగిందని అధికారులు తెలిపారు. అత్యంత వేగంతో రైళ్లు ఢీకొనడంతో బోగీలు పట్టాలు తప్పాయి. ముందున్న మూడు బోగీల్లో మంటలు చెలరేగాయి. మరిన్ని బోగీలు పట్టాలు తప్పి పక్కకు పడిపోయాయి. దీంతో 36 మంది సజీవదహనమయ్యారు. ప్రమాదం జరిగినప్పునడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానిక నివాసి వాసిలిస్ పోలిజోస్ చెప్పారు. ప్రమాదం జరిగిన సమయంలో అతను ట్రాన్ పక్కన నడుచుకుంటూ వెళ్తున్నాడు. 85 మంది తీవ్రంగా గాయపడినట్లు సమీపంలోని లారిస్సాలోని ఆసుపత్రి అధికారులు తెలిపారు. మంగళవారం రాత్రి 7.30 గంటల ప్రాంతంలో రైలు ఏథెన్స్ నుంచి బయలుదేరినట్లు స్థానికంగా తెలిసింది. గూడ్స్ రైలు థెస్సలోని నుంచి లారిస్సాకు వెళుతోంది. 1972లో లారిస్సా వెలుపల రెండు రైళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో 19 మంది చనిపోయారు. అయితే గ్రీస్ ఉన్న పురాతన రైల్వే వ్యవస్థను ఆధునీకరించాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడ్డారు. రెండు రైళ్లు ఒకే ట్రాక్‌పై రావడంతో ఈ ప్రమాదం జరిగింది. సిగ్నలింగ్ తప్పిదంతోనే ఇది జరిగినట్లు ప్రాథమికంగా గుర్తించారు. 'ఇప్పుడు మా ప్రాధాన్యత గాయపడిన వారికి చికిత్స చేయడం, శిథిలాలలో తప్పి పోయిన వ్యక్తులను కనుగొనడం' అని ప్రభుత్వ ప్రతినిధి జియానిస్ ఒయికోనోమో చెప్పారు. మొత్తం 350 మందిలో 200 మంది ప్రయాణికులను బస్సుల్లో థెస్సలోనికి తరలించారు.

# భారత్ నిరుద్యోగం 7.45% కి పెరుగుదల

**న్యూఢిల్లీ, మార్చి 1:** భారత్‌లో నిరుద్యోగం ఫిబ్రవరిలో 7.45శాతానికిపెరిగిందని కేంద్రం ప్రకటించింది. అంతకుముందునెల జనవరిలో 7.14 శాతంగా ఉందని భారత ఆర్థికవ్యవస్థ పర్యవేక్షణ కేంద్రం (సిఎంఐఇ) వెల్లడించింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం రేటు 7.93శాతంగా ఉంది. అంతకుముందునెలలో 8.55శాతంనుంచి తగ్గింది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత రేటు 6.48 శాతంనుంచి 7.23 శాతానికి పెరిగినట్లు సిఎంఐఇ వెల్లడించింది. తయారీ రంగం, ఉత్పత్తిరంగాలతోపాటు సేవల రంగంలో ఉన్న నియామకాలు మందిగించిందని తెలిసిందే. ఐటి కంపెనీల్లో భారీ ఎత్తున లేఆఫ్‌లు కొనసాగాయి. ట్విట్టర్, గూగుల్; మైక్రోసాఫ్ట్, ఇలా చెప్పుకుంటూ పోతే ఇంచుమించు అన్ని ఐటి సంస్థల్లోను వేలాదిగా లేఆఫ్‌లు ప్రకటించడంతో వారు మరొక కంపెనీలో చేరేందుకు అభ్యర్థులు ఎంతో కష్టపడాల్సి వచ్చింది.



# ఆప్ కొత్త మంత్రులు!

**న్యూఢిల్లీ, మార్చి 1:** ఇద్దరు కీలక మంత్రులు జైలుకెళ్లడం, రాజీనామా చేయడం ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంకు పెద్ద సవాలే. ఈ క్రమంలో కొత్త మంత్రులకు ఆప్ బాధ్యతలు అప్పగించింది. ఇద్దరు ఎమ్మెల్యేలు ఆతిషీ, సౌరభ్ భరద్వాజ. ఢిల్లీ కేబినెట్‌లో మంత్రి పదవులు చేపడతారని బుధవారం ప్రకటించింది. దీనికి సంబంధించిన పత్రాలను ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు పంపారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఉపముఖ్యమంత్రిగా వ్యవహారించిన మనీశ్ సిసోడియా 18 శాఖల బాధ్యతలను చూసుకునేవారు. మరోపక్క సత్యేందర్ ఆరోగ్య మంత్రిగా పనిచేశారు. ఆయన కొద్ది నెలలుగా జైల్లోనే ఉంటున్నారు. మంగళవారం సాయంత్రం వారిద్దరు రాజీనామా చేశారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ జైళ్లకు వెళ్లిన వ్యక్తులు మంత్రులుగా ఉండడం ఏంటని విపక్షాలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ఈ రాజీనామాలు చోటుచేసుకోవడం విశేషం. ఇవి పరిపానాపరమైన నిర్ణయాలే తప్ప నేరాన్ని అంగీకరించినట్లు కానేకాదని ఆప్ స్పష్టం చేసింది. ఇదిలా ఉండగా, ఆప్ నేతల రాజీనామాలను లెఫ్టినెంట్ గవర్నర్, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపారు. ఈ పరిణామాల మధ్య ఢిల్లీలోని ఆప్ కార్యాలయం వద్ద భారీగా పోలీసులను మోహరించారు.

# ఆస్ట్రేలియా పోలీసు కాల్పుల్లో భారతీయుడు మృతి

**ఆస్ట్రేలియా, మార్చి 1:** ఆస్ట్రేలియాలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఆ దేశ పోలీసులు జరిపిన కాల్పుల్లో భారతీయ యువకుడు మృతి చెందాడు. కాగా మృతుడిని తమిళనాడుకు చెందిన మహ్మద్ రెహ్మాత్తుల్లా సయ్యద్ అహ్మద్‌గా గుర్తించారు. ఇక ఈ ఘటనపై భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. వివరాల ప్రకారం సయ్యద్ అహ్మద్ (32) బ్రిడ్జింగ్ వీసాపై ఆస్ట్రేలియాలో నివసిస్తున్నాడు. అయితే సయ్యద్, సిడ్నీ రైల్వే స్టేషన్‌లో ఓ క్లీనర్‌ను కత్తితో పొడవడమే కాకుండా అతడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులపై అటాక్ చేయబోయాడు. దీంతో పోలీసులు అహ్మద్‌పై మూడు రౌండ్లఓ కాల్పులు జరిపారు. ఈ క్రమంలో రెండు బుల్లెట్స్ అతడి చాతిలోకి దూసుకెళ్లాయి. అనంతరం పోలీసులు అతడిని ఆసుపత్రికి తరలించగా, సయ్యద్ అహ్మద్ మృతి చెందినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడ్నీ ఎసిపి స్మిత్ మీడియాతో మాట్లాడుతూ, సయ్యద్ అహ్మద్‌పై ఎలాంటి క్రిమినల్ రికార్డు లేదన్నారు. దీన్ని తీవ్రవాద దాడిగా తాము పరిగణించడంలేదని క్లారిటీ ఇచ్చారు. మరోవైపు సయ్యద్ మృతిపై ఆస్ట్రేలియాలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. ఇది చాలా దురదృష్టకరమైన విషయమని ఆవేదక వ్యక్తపరిచింది. అలాగే విదేశీ వ్యవహారాలు, వాణిజ్య విభాగంతోపాటు పోలీసుల అధికారుల దృష్టికి కూడా ఈ విషయాన్ని తీసుకెళ్తామని పేర్కొంది.

# మాస్కోకు సమీపంలో విధ్వంసం డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరి

**కీవ్, మార్చి 1:** డ్రోన్ దాడులతో రష్యా ఉక్కిరిబిక్కిరైంది. ఎడతెరిపిలేకుండా జరిగిన దాడుల్లో దేశంలో పలుచోట్ల మౌలిక సదుపాయాలకు స్వల్ప నష్టం వాటిల్లింది. ఇంతకాలం ఉక్రెయిన్ సరిహద్దుల సమీపానికే పరిమితమైన దాడులు ఏకంగా రాజధాని మాస్కో సమీపం దాకా చొచ్చుకొచ్చాయి. ఒక డ్రోన్ మాస్కోకు 100 కిలోమీటర్ల దూరంలో విధ్వంసం సృష్టించింది. పలుడ్రోన్లను రష్యా పేల్చేసింది. మరోవైపు హాకింగ్ దెబ్బకు, రష్యా టివి, రేడియో ప్రసారాలు చాలా సేపు అంతరాయం కలిగింది. డ్రోన్ల కలకలంతో సెయింట్ పీటర్స్ బర్గ్ విమానాశ్రయాన్ని గంటలపాటు మూసేయాల్సి వచ్చింది. ఈ దాడులన్నీ ఉక్రెయిన్ పనేనంటూ రష్యా మండిపడింది. తమపై రష్యా పూర్తిస్థాయి యుద్ధానికి దిగిన నేపథ్యంలో ఎలాంటి దాడులకైనా పాల్పడే హక్కు తమకుందంటూ ఉక్రెయిన్ నర్మగర్భ వ్యాఖ్యలతో సరిపెట్టింది. రష్యా మిత్ర దేశమైన బెలారస్‌లో ఓ వైమానిక స్థావరంపై జరిగిన డ్రోన్ దాడుల్లో రూ.2,737 కోట్ల విలువైన రష్యా నిఘా విమానంతో పాటు మరో సైనిక రవాణా విమానం, పలు వాహనాలు దెబ్బతిన్నట్లు చెబుతున్నారు. ఇది స్థానిక ఉక్రెయిన్ మద్దతుదారుల పనేనని అనుమానిస్తున్నారు.






# ముఖేష్ అంబానీ కుటుంబానికి జెడ్ ప్లస్ భద్రత

**ముంబై, మార్చి 1:** రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ, అతని కుటుంబసభ్యులకు జెడ్ ప్లస్ భద్రత కల్పించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ముఖేష్ అంబానీ, అతని కుటుంబం దేశంలోనే ఉన్న సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వం, హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రత కల్పిస్తుందని తెలిపింది. విదేశాలకు వెళ్లినప్పుడు హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారికి భద్రతా ఏర్పాట్లు చేయాలని కోర్టు చెప్పింది. కోర్టు ఆదేశాలతో ముఖేష్ అంబానీ కుటుంబానికి భారత్‌తో పాటు ఇతర దేశాల్లో కూడా జెడ్ ప్లస్ సెక్యూరిటీ విభాగంలో విధులు నిర్వహించే కమాండోలు వారికి రక్షణగా నిలవనున్నారు. అయితే అత్యంత ఖరీదైన జెడ్ ప్లస్ కేటగిరికి అయ్యే ఖర్చు ముఖేష్ అంబానీయే భరించాలని సుప్రీంకోర్టు మురారి, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లా ధర్మాసనం ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కాలంలో ముఖేష్ అంబానీ ఫ్యామిలీకి బెదిరింపు కాల్స్ ఎక్కువయ్యాయి. దీంతో భద్రత దృష్ట్యా కేంద్రం అంబానీలకు జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించింది. అయితే వీరికి భద్రత కల్పించడంపై దేశంలోని వివిధ ప్రాంతాల్లో వివిధ హైకోర్టుల్లో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి భద్రతకు ముప్పు పొంచి ఉన్నప్పునడు, ఆయనకు కల్పించే భద్రతను ప్రాంతానికి లేదా నగరానికి పరమితం చేయకూడదని సుప్రీంకోర్టు తెలిపింది. ముఖేష్ అంబానీకి, ఆయన కుటుంబసభ్యులకు మన దేశంలోనూ, విదేశాల్లోనూ జెడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. దీని కోసం అయ్యే ఖర్చులను అంబానీలే భరించాలని స్పష్టం చేసింది.ఇదిలా ఉంటే గుర్తుతెలియనకు వ్యక్తి ఒకరు నాగ్‌పూర్‌లోని పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్‌చేసి ముంబయిలో ఉన్న ముకేష్ అంబాని, మెగాస్టార్లు అమితాబ్‌బచ్చన్; ధర్మేంద్రల బంగ్లాలను పేల్చివేస్తామని హెచ్చరిచడంతో నాగ్‌పూర్‌పోలీసులు అప్రమత్తం అయ్యారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 240, మృతి ఒకరు

## దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,86,611

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 240 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,611కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,504 మంది కోలుకోగా 2335మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,772కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,630కి చేరగా,79,89,016 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,759కి చేరింది. అందులో 67,57,849మంది కోలుకున్నారు. 71,587మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,834కి చేరింది. అందులో 40,33,245 మంది కోలుకున్నారు. 40,311మంది మరణించారు.

తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,887కి చేరింది. అందులో 35,56,742 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# 'రావణాసుర' టీజర్ రిలీజ్ డేట్

వరుస బ్లాక్‌బస్టర్స్‌తో ఫుల్‌స్వింగ్‌లో ఉన్న మాస్ మహారాజా రవితేజ క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్‌వర్మ దర్శకత్వంలో యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర లో కన్పించనున్నారు. సుశాంత్‌కీలక పాత్రలో నటిస్తున్నారు. ఈచిత్రాన్ని అభిషేక్ నామా, రవితేజ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. పర్ఫెక్ట్ ప్లానింగ్‌తో డైరెక్టర్ సుధీర్‌వర్మ షూటింగ్ పార్ట్ అనుకున్న సమయానికి పూర్తయ్యేలా చేశారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడోన్ పనులు జరుగుతున్నాయి. టీజర్‌నుమార్చి 6న ఉదయం 10.8 గంటలకు విడుదల చేయనున్నట్టు తెలిపారు. రవితేజ ట్రెండీగా, క్రూయల్ లుక్‌లో కన్పిస్తున్న పోస్టర్ ఆకట్టు



కుంటోంది.. భారీ నిర్మాణ విలువలతో రావణాసుర చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. హర్షవర్ధన్ రామేశ్వర్ , భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రంనుంచి వచ్చిన పాటలకు మంచి స్పందన వచ్చింది. శ్రీకాంత్ విస్సా యూనిక్ కథ అందించారు. సమ్మర్‌లో బిగ్గెస్ట్ ఎట్రాక్షన్స్‌లో ఒకటైన ఈసినిమా ఏప్రిల్ 9న విడుదల కానుంది.

# పూజా కార్యక్రమాలతో 'గాంగేయ' ప్రారంభం

ఎం.విజయశేఖర్‌రెడ్డి సమర్పణలో విజయ గౌతమి ఆర్ట్ మూవీస్ బ్యానర్‌పై టి.హేమ కుమార్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం గాంగేయ.. ఈసినిమాకు కథ, మాటలు, స్క్రీన్‌ప్లే దర్శకత్వం బాధ్యతలను బి.రామంచంద్ర శ్రీనివాసకుమార్ నిర్వహిస్తున్నారు. ఈచిత్రంలో గగన్ విహారి, అవ్యక్త హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈమూవీని బుధవారం ప్రారంభించారు. ప్రముఖ దర్శకులు సముద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలిసన్నివేశానికి సముద్ర క్లాప్ ఇచ్చారు. సమర్పకులు ఎం.విజయశేఖర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశ్రారు. అనంతరం చిత్ర దర్శకుడు బి.రామచంద్ర శ్రీని



వాసకుమార్ మాట్లాడారు. రామానాయుడు గారిలా కుటుంబ సమేతంగా చూడదగ్గ సినిమాను నిర్మిస్తున్నా మన్నారు. దేశ జాతీయ సమగ్రతను చాటిచెప్పేలా కులమత బేధాలు లేకుండా మనిషి మనిషిని ప్రేమిస్తేనే శాంతి చేకూరుతుందనే పాయింట్‌మీద సినిమా ఉంటుందన్నారు. ఈచిత్రాన్ని జాతీయస్థాయిలో అయిదు భాషల్లో నిర్మిస్తున్నట్టు తెలిపారు. నిర్మాత టి.హేమ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, గాంగేయ సినిమాను నేడు ప్రారంభించామని, అందరి సహకారంతో త్వరగా సినిమాను పూర్తిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. హీరో గగన్ విహారి, హీరోయిన్ అవ్యక్త తదితరులు ప్రసంగించారు.

# 'ఔను.. నేనింతే' మూవీ ప్రారంభం

యం.ఏ సత్తార్ సమర్పణలో శ్రీసత్య విదుర మూవీస్ పతాకపంఐ రామ్‌కార్తీక్, ప్రిష జంటగా నటిస్తున్న చిత్రం ఔను .నేనింతే.. డివి కె నాగేశ్వరరావు దర్శకత్వం వహిస్తున్నారు. జివి చౌదరి, నాగరాజు చిరా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం పూజా కార్యక్రమాలను హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభించారు. సీనియర్ నటుడు పృధ్వీ , అనీష్ కురువెళ్ల, రఘు కుంచె తదితరులు పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి పృధ్వీ క్లాప్ ఇచ్చారు. నటుడు అనీష్ కురువెళ్ల కెమెరా స్విచ్చాన్ చేశారు.



చిత్ర సమర్పకుడు ఎంఏ సత్తార్ గౌరవ దర్శకత్వం వహించారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది.. చిత్ర నిర్మాతలు జివి చౌదరి, నాగరాజు మాట్లాడుతూ దర్శకుడు శివనాగేశ్వరరావు చెప్పిన కథ నచ్చటంతో ఈసినిమాను నిర్మిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచింపజేసేలా తెరకెక్కుతున్న మా చిత్రానికి చక్కటి నటీనటులు టెక్నీషియన్లు కుదిరారని అన్నారు. ఈసినిమా ద్వారా హీరోయిన్ ప్రిషను తెలుగు తెరకు పరిచయం చేస్తున్నట్టు తెలిపారు సినిమా అందరికీ తప్పకుండా నచ్చుతుందన్నారు. చిత్ర దర్శకుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఇదొక యాంటీ లవ్‌స్టోరీ అన్నారు. రివర్స్‌స్క్రీన్‌ప్లేతో రాసుకున్న కథ, క్షణక్షణం అడ్వాన్స్ అయిపోతున్న ప్రస్తుత ట్రెండ్‌లో యూత్ కూడ ఇంకా అడ్వాన్స్‌గా చేసిన పనుల వల్ల వారజీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు అనే విషయాన్ని ప్రతిఒక్కరికీ అర్థమయ్యే విధంగా అండర్ కరెంట్ మెసేజ్ ఇస్తూ అవుట్ అండ్ అవుట్ కామెడీతో తెలియజేస్తున్నామన్నారు. ప్రతి పేరేంట్స్ పిల్లలతో కలిసి చూసేవిధంగా సినిమా ఉంటుందన్నారు. నటుడు పృధ్వీ, సంగీత దర్శకుడు రఘు కుంచె, చిత్ర హీరో రామ్ కార్తీక్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఆలవలపాటి శేఖర్, హీరోయిన్ ప్రిష తదితరులు మాట్లాడారు.




# మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో 'మీటర్'

వైవిధ్యమైన కథలు, విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ హీరోగా తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు కిరణ్ అబ్బవరం.. ఇపుడు పక్కా మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్ 'మీటర్' చిత్రంలో నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై చిరంజీవి , హేమలత పెదమల్లు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రమేష్ కాదూరి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని ఏప్రిల్ 7న వేసవిలో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈసందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ, కిరణ్‌అబ్బవరంతో నిర్మిస్తున్న ఈచిత్రంలో ఆయనఅద్భుతమైన పోలీసు పోలీస్



ఆఫీసర్‌గా నటిస్తున్నారని అన్నారు. ఆయన లుక్, పాత్ర కొత్తగా ఉంటాయన్నారు. ఆయన కెరీర్‌లో అత్యధిక బడ్జెట్‌తో నిర్మితమవుతున్నచిత్రమిదని అన్నారు. ఏప్రిల్ 7న విడుదల చేస్తున్నామని తెలిపారు. అతుత్య రవి హీరోయిన్‌గానటిస్తోంది.. ఈచిత్రానికి సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు. నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ సమర్పణలో ఈచిత్రం రాబోతోంది.



# ఇన్‌స్పైర్ చేసే పాత్రలంటే ఇష్టం

బెంగాల్‌కు చెందిన ప్రియాంక త్రివేది 90వ చివరి దశకం నుంచి 2000 తొలి నాళ్ల వరకు అనేక బెంగాలీ, తెలుగు, తమిళ, కన్నడ చిత్రాల్లో నటించిన ప్రముఖ హీరోయిన్.. ప్రము ఖ కన్నడ స్టార్‌హీరో, దర్శకుడు ఉపేంద్రను వివాహమాడి ప్రియాంక ఉపేంద్రగా మారిన ఆవిడ . వివాహం తర్వాత కూడ ఎన్నో ఆఫర్లు వచ్చినా తనకు నచ్చిన క్యారెక్టర్లను ఎంచుకుంటూ సెలెక్టివ్‌గా సినిమాలు చేశారు. కానీ తను ఎపుడూ సినిమాలకు దూరం కాలేదు.. ఇన్ని సంవత్సరాలుగా ఆకట్టుకునే నటనతో విభిన్న పాత్రల్లో ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నారు.. ఇపుడు డిటెక్టివ్ తీక్షణగా తన 50వ చిత్రంతో మన ముందుఎకు రాబోతున్నారు. మేకర్స్ ఆకట్టుకునే ఫస్ట్‌లుక్ రిలీజ్ చేశా రు. ప్రియాంక ఉపేంద్ర గన్‌పట్టుకుని టిపికల్ యాక్షన్ ఫోజ్‌తో ఉన్న ఈ ఫస్ట్‌లుక్ టైటిల్ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈచిత్రానికి త్రివిక్రమ్ రఘు దర్శకత్వం వహిస్తున్నారు. పొలకల చిత్తూర్ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గుత్తముని ప్రసన్న జి. ముని వెంకట్ చరణ్ పురుషోత్తం నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాటాడారు. ఆమె మాటల్లోనే. ఇంత సుదీర్ఘమైన కెరీర్ నాకు దక్కినందుకు నేను అదృష్టవంతురాలిని నేను పుట్టింది బెంగాల్‌లోనే అయినా పెరిగింది అంతా యుఎస్ సింగపూర్‌లో నా 16వ ఏట మిస్‌కలకత్తాగా ఎన్నికైన నేను బెంగాలీ చిత్రంతో నా సినీ ప్రయాణాన్ని ప్రారంభించారు.. చాలా పెద్ద స్టార్స్‌తో సినిమాలు చేశాను. విజయ్‌కాంత్ సార్‌తో, విక్రమ్‌సార్‌తో ,ప్రభుదేవా, ఉపేంద్రలతో కలిసి నటించాను.. నా మొదటి బెంగాలీ సినిమాకు జాతీయ అవార్డు గ్రహీత బసు చటర్జీ దర్శకత్వం వహించారు. ఈచిత్రం ఇటీవలే 25 సంవత్సరాలు పూర్తిచేసుకుంది.. వివాహం పిల్లలు, జీవితం ఇలా మలుపు తిరిగింది.. నేను నా ఫ్యామిలీ లైఫ్‌తో చాలా హ్యాపీగా ఉన్నాను. నేను మళ్లీ నటిస్తానని అనుకోలేదు. కానీ మెల్లగా ఆఫర్స్ రావటం మొదలయ్యాయి.. నాకంటూ ప్రత్యేకతను సంపాదించుకోగలిగాను.. ఫ్యాన్స్ అనే ఒక పెద్ద ఫ్లాట్‌ఫామ్ ఉంది..వాళ్ల అపరిమి తమైన ప్రేమ, అభిమానం ఉంది. వాళ్లను డిజప్పాయింట్ చేయకూడదనే ప్రెజర్ ఉంటుంది.. నాకు స్ట్రాంగ్ రోల్స్ ,మెసేజ్ ఓరియెంటెడ్ చేయాలంటే ఇష్టం.. ఆడవాళ్లను, పిల్లలను ఇన్‌స్పైర్ చేసే పాత్రలో నటించటానికి ఇష్టపడతాను.. సోషల్‌మీడియాలో ఎంతో మంది ఆడవాళ్లు నన్ను పవర్‌ఫుల్ రోల్‌లో చూసి తాము అది ఫీల్‌అయ్యామని చెబుతుంటారు. నాకు అది బాగా నచ్చుతుంది..

# 'రిచిగాడి పెళ్లి' ప్రీమియర్ షో

కేఎస్ ఫిల్మ్ వర్క్స్ పతాకంపై సత్య ఎస్‌కె నవీన్ నేని, ప్రణీత పట్నాయక్, చందన రాజ్, ప్రవీణ్‌రెడ్డి,నటీనటులుగా కెఎస్ హేమరాజ్ దర్శకత్వంలో కెఎస్ ఫిల్మ్ వర్క్స్ నిర్మించిన ఫీల్‌గుడ్ ఎమోషనల్ డ్రామా రిచిగాడి పెళ్లి.. ఈచిత్రం నుంచి విడుదలైన టైటిల్ ఫస్ట్‌లుక్‌కు టీజర్‌కు, పాటలకు మంచి ప్రేక్షకుల నుంచిమంచి స్పందన వస్తోంది. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని మార్చి 3న గ్రాండ్‌గా విడుదల కానుంది.. దర్శక,నిర్మాత హేమరాజ్ మాట్లాడుతూ, మార్చి 3న విడుదల అవుతున్న మా చిత్రాన్ని బుధవారం ప్రీమియర్‌షో నిర్వహించటం జరిగిందన్నారు.. కొందరు సీనియర్స్‌కూడా సినిమాను చూసి అప్రీషియేట్ చేశారన్నారు. ఒక ఫోన్‌గేమ్ ను ఆధారంగా చేసుకుని తీసిన ఈసినిమాను ఊటీలో షూట్ చేయటం జరిగిందన్నారు. ఈచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో నటుడు సత్య, కిశోర్ మారిశెట్టి,నటుడు ప్రవీణ్‌రెడ్డి, ప్రణీత పట్నాయక్, కియారా నాయుడు, తదితరులు మాట్లాడారు.



# 'మామా మశ్చీంద్ర' దుర్గా లుక్ రిలీజ్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు హీరోగా నటుడు, దర్శకుడు హర్షవర్ధన్ దర్శకత్వంలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్‌ఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహనరావు నిర్మిస్తున్న చిత్రం మామా మశ్చీంద్ర... ఈచిత్రంలో హీరోని మూడు విభిన్న షేడ్స్ చూపించబోతున్నారు. సుధీర్‌బాబు దుర్గ పరశురామ్, డీజే మూడు పాత్రల్లో కన్పింస్తారు. మేకర్స్ తాజాగా దుర్గ లుక్‌ను విడుదలచేశారు. పొడవాటి జుట్టు, గడ్డంతో సుధీర్‌బాబు ఇక్కడ కొంచెం లావుగా కన్పిస్తున్నారు. ఈ పాత్ర



ఊబకాయంతో ఉండే వ్యక్తిగా ఉండబోతోందని తెలుస్తోంది. కారు బానెట్‌పై కూర్చున్న సుధీర్‌బాబు బంగారు గొలుసు వాచ్, ట్రెండీ అవుట్ ఫిట్ ధరించి విలనీ స్టైల్‌లో కన్పించారు. నైట్రోస్టార్ మేకోవర్ ఆశ్చర్యం కల్గించేలా ఉంది.. సుధీర్‌బాబు ఎపుడూ విభిన్నమై పాత్రలు చేయటానికి ప్రయత్నిస్తారు.. ఈ పాత్ర పూర్తిగా విలక్షణమైనదిగా కన్పిసోతనంది. మామా మశ్చీంద్ర అనే టైటిల్ నైట్రో స్టార్ మల్టీషేడ్ క్యారెక్టర్‌ని సూచిస్తోంది. పరశురామ్ లుక్‌ను ఈనెల 4న , డీజే లుక్‌ను ఈనెల 7న విడుదల చేయనున్నారు. సృష్టి సెల్యూలాయిడ్‌కు చెందిన సోనాలి నారంగ్ సృష్టి ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు. తెలుగు, హిందీ, భాషల్లో రూపొందుతోంది.. చైతన్ భరద్వాజ్ సైండ ట్రాక్‌లను అందిస్తున్నారు.

# 'దక్షిణ' చిత్రీకరణ కంప్లీట్

'కబాలి' ఫేమ్ సాయిధన్సిక ప్రధానపాత్రలో రూపొందుతున్న లేడీ ఓరియెంటెడ్ సస్పెన్స్ థ్రిల్లర్ దక్షిణ.. చార్మీకౌర్ ప్రదానపాత్రలో విజయవంతమైన మహిళా ప్రాధాన్య చిత్రాలు మంత్ర, మంగళ తీసిన ఓషో తులసీరామ్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని కల్ట్ కాన్సెప్ట్స్ పతాకంపై అశోక్ షిండే నిర్మిస్తున్నారు. చిత్రీకరణ పూర్తయింది.. చిత్ర నిర్మాత అశోక్ షిండే మాట్లాడారు.. ఇదొక సైకో థ్రిల్లర్ మూవీ అన్నారు. అంతా భావోద్వేగాలదే ప్రదానపాత్ర అన్నారు. సాయిధన్సిక ఐపిఎస్ అధికారిగా నటిస్తున్నారని అన్నారు. పవర్‌ఫుల్ రోల్‌లో ఆమె అద్భుతంగా నటించారన్నారు. దక్షిణ విడుదల తర్వాత ఆమెకు మరింత పేరు వస్తుందన్నారు. హైదరాబాద్, విశాఖ, గోవాల్లో చిత్రీకరణ జరిగిందని




తెలిపారు. మొత్తం 45 రోజుల్లో సినిమా కంప్లీట్ చేశా మన్నారు. మంత్ర, మంగళ సినిమాల తరహాలో దక్షిణ కూడ ట్రెండ్ సెట్ చేస్తుందన్నారు. సాయి ధన్సిక, రిషబ్ బసు, సుభాష్, ఆనంద భారతి తదితరలు నటిస్తున్నారు.

# 'కరాళ' మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్



హెహా ఎం మూవీ మేకర్స్ పతాకంపై రవిశంకర్, జెడి ఆకాష్, సయెద్ ఇర్ఫాన్ , సుమిత బజాజ్, సహర్ అప్సహ, వీరు ప్రధానపాత్రల్లో హెహా ఎం శ్రీనందన్ దర్శకత్వం వహించగా, బోదాసు నర్సింహారెడ్డి నిర్మించిన చిత్రం కరాళ.. ఈచిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.. ఈచిత్రం కన్నడలో బీగా పేరుతో విడుదల అవుతోంది.. కరాళ చిత్రానికి సంబంధించిన థియేట్రిలక్ ట్రైలర్‌ను మీడియా సమావేశంలో విడుదల చేశారు. ఈసమావేశానికి నిర్మాత ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, రత్నావళి కొత్తపల్లి, శ్రీహరి ధనుంజయ్ , గడ్డం శ్రీనివాస్ రెడ్డి, గజవెల్ నర్సింహా తదితరులు పాల్గొన్నారు. అనంతరం తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు ఈచిత్రం శ్రీలక్ష్మీ పిక్చర్స్ అధినేత బాపిరాజుగారు విడుదల చేస్తున్నారని అన్నారు. ఆయన చాలా గ్రాండ్:గా చిత్రాన్నివిడుదల చేస్తారని అన్నారు. కన్నడ నుంచి వచ్చిన చిత్రాలు అవి విజయవంతం అయ్యా యని అన్నారు. ఈచిత్రం తెలుగు, కన్నడ భాషల్లో విడుదల అవుతుం దన్నారు. మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ప్రసన్నకుమార్, నటుడు నవీన్, నిర్మాత బోదాసు నర్సింహా, సహనిర్మాత పిట్ల భాస్కర్, సంగీత దర్శకుడు శ్రీగురు, నటుడు జెడి ఆకాష్,దర్శకుడు శ్రీనందన్ మాట్లాడారు.

# 'మంగళవారం' టైటిల్, కాన్సెప్ట్ పోస్టర్

ఆర్ఎక్స్ 100 మూవీతో తెలుగులో కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిన దర్శకుడు అజయ్ భూపతి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'మంగళవారం'.. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం. ఎ క్రియేటివ్ వర్క్స్ పతాకాలపై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది.. దీంతో ఆయన ప్రొడక్షన్ హౌస్‌ను స్టార్ట్‌చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో రూపొందుతోంది.. బుధవారం టైటిల్ వెల్లడించటంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్‌ను విడుదల చేశారు. .ఈసందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడారు. కాన్సెప్ట్ బేస్డ్ మూవీ అన్నారు. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ మూవీ అన్నారు. మంగళవారం టైటిల్





ఎందుకు పెట్టామనేది సినిమాచూస్తే తెలుస్తుందన్నారు. సినిమాలో 30 పాత్రలుంటాయని అన్నారు. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుందన్నారు. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే అన్నారు. నిర్మాతలు స్వామతి గునుపాటి, సురేష్ వర్మ.ఎం మాట్లాడుతూ, మాది పాన్‌ఇండియా సినిమా కాదని, సౌత్‌ఇండియన్ సినిమా అన్నారు. కాన్సెప్ట్, కంటెంట్ అంత స్ట్రాంగ్‌గా ఉంటుందన్నారు. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారని చెప్పారు. చిత్రీకరణ ఇటీవల ప్రారంభించామని, నటీనటుల వివరాలు త్వరలో వెల్లడిస్తామన్నారు.

# 109 పరుగులకే టీమిండియా ఆలౌట్




## తొలిరోజు ముగిసిన మూడో టెస్ట్‌మ్యాచ్

ఇండోర్: బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మూడో టెస్టు మ్యాచ్ ఇండోర్‌లో పోటాపోటీగా దిగిన ఆస్ట్రేలియా, భారత్ జట్లు మొదటిరోజు ఆటముగించాయి. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన టీమిండియా పేలవమైన రీతిలో 33.2 ఓవర్లలోనే 109 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఫస్ట్ ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు ఆటముగిసేసమయానికి 156/4తో నిలిచింది. క్రీజులో పీటర్ హ్యాండ్స్‌కబ్ ఏడు పరుగులుచేసాడు. కామెరూన్‌గ్రీన్ పది బంతుల్లో ఆరు పరుగులుచేస్తే ఆస్ట్రేఇయా ప్రస్తుతం 47 పరుగుల ఆధిక్యంలో ఉంది. భారత్ జట్టు 109 పరుగులకే ఆలౌట్ అయిన పిచ్‌పై ఆస్ట్రేలియా జట్టు నిలకడగా ఆడింది. జట్టు ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా 147 బంతుల్లో 60 పరుగులుచేసాడు. నాలుగు బౌండరీలు కూడా సాధించాడు. ట్రావిస్ హెడ్ ఆరుబంతుల్లో తొమ్మిదిపరుగులుచేస్తే మార్కస్ లబుషేన్ 91 బంతుల్లో 31 పరుగులుచేసాడు. కెప్టెన్ స్టీవ్‌స్మిత్ 38 బంతుల్లో నాలుగు ఫోర్లతోకలిసి 26 పరుగులుచేసాడు. తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. కానీ క్రీజులో నిలిచారు. నలుగురినీ రవీంద్ర జడేజా ఔట్‌చేసాడు. సెటిలైన్ బ్యాటర్ ఎవ్వరూ క్రీజులో లేకపోవడంమాత్రమే టీమిండియాకు కలిసొచ్చింది. అశ్విన్ 16 ఓవర్లువేసినా కనీసం ఒక్క వికెట్ కూడా తీయలేకపోయాడు. అంతకుముందు భారత బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కి క్యూకట్టారు. తొలి సెషన్ ఆరంభంనుంచే రోహిత్‌శర్మ 12, శుభమన్‌గిల్ 21, పుజారా ఒకటి, విరాట్‌కోహ్లీ 22, రవీంద్రజడేజా నాలుగు, శ్రేయస్ అయ్యర్ నిల్, కెఎస్‌భరత్ 17, అశ్విన్ మూడు పరుగులు, ఉమేష్‌యాదవ్ 17 పరుగులుచేసారు. ఆస్ట్రేలియా స్పిన్నర్లముందు నిలవలేకపోయారు. చివరిలో సిరాజ్‌రనౌట్ అయ్యాడు. అక్షర్‌పటేల్ 12పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఆసీస్ బౌలర్లలన కునెమన్ ఐదు వికెట్లుతీస్తే లయన్‌మూడు, మర్ఫీ ఒకటి వికెట్లు తీసారు.




## ఐసిసి ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్ రవిచంద్రన్ అశ్విన్

ఇండోర్: అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్టు ర్యాంకింగ్స్‌లో భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ నంబర్‌వన్ స్థానంలోనిలిచాడు. ఐసిసి విడుదలచేసిన టెస్టు ర్యాంకింగ్ సజాబితాలో ఇంగ్లండ్ సీనియర్ పేసర్ జేమ్స్ ఆండర్సన్‌ఙు వెనక్కి నెట్టిన అశ్విన్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌స్థానం సాధించాడు. ఆసీస్‌తో ఢిల్లీ వేదికగా ఇటీవల జరిగిన రెండో టెస్టులో ఆరువికెట్లు తీయడంద్వారా అశ్విన్ టాప్‌లోకి వచ్చేసాడు. మరోవైపు న్యూజిలాండ్‌చేతిలో అనూహ్యంగా ఇంగ్లండ్ టీమ్ ఓడిపోగా జేమ్స్ ఆండర్సన్ రోజుల వ్యవధిలోనే తన అగ్రస్థానాన్ని చేజార్చుకున్నాడు. 2015లో నంబర్‌వన్ బౌలర్‌గా నిలిచిన అశ్విన్ ఆ తర్వాతకూడా కొన్ని సందర్భాల్లో టాప్‌లో నిలిచాడు. బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఆసీస్ ప్లేయర్ మార్కస్ లబుషేన్ 912 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు.
భారత క్రికెటర్లలో రిషబ్‌పంత్ 781 పాయింట్లు, రోహిత్‌శర్మ 7877 పాయింట్లతో వరుసగా 8,9స్థానాల్లో ఉన్నారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో అశ్విన్ 864 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలో ఉంటే జస్‌ప్రీత్‌బుమ్రా 795పాయింట్లతోనాలుగోస్థానం రవీంద్రజడేజా 763 పాయింట్లతో ఎనిమిదోస్థానంలో ఉన్నారు.
ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్రజడేజా 460 పాయింట్లతో టాప్‌లో నిలిచాడు. ఇక అశ్విన్ 376 పాయింట్లతో రెండోస్థానం దక్కించుకోగా మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ 283 పాయింట్లతో ఐదోస్థానంలో ఉన్నాడు. ఓవరాల్‌గా మూడు కేటగిరీల్లో టాప్‌పదిలోనిలిచిన భారత క్రికెటర్లు వీరే. ఇండోర్‌వేదికగా మూడో టెస్టు జరుగుతోంది. మార్చి 9నుంచి అహ్మదాబాద్ వేదికగా నాలుగో టెస్టుమ్యాచ్‌జరగనుంది. ఈరెండు టెస్టుల్లో సత్తా చాటితే అశ్విన్; జడేజా ఆయా కేటగిరీల్లో టాప్‌లో కొన్నిరోజులుపాటు కొనసాగే అవకాశం ఉంది.




## ఇండోర్‌పిచ్‌పై కోహ్లీ స్టెప్పులు

ఇండోర్: భారత మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ మైదానంలో ఎంత సీరియస్‌గా ఉంటాడో అంతే సరదాగా అప్పుడప్పుడూ కనిపిస్తాడు. కెప్టెన్‌గా ఉన్న సమయంలో ఎక్కువ ఎమోషన్ అవుతూ కనిపించిన కోహ్లీఇపుడు రిలాక్స్‌గా గ్రౌండ్‌లో కనిపిస్తున్నాడు. ప్రేక్షకుల్ని బ్యాట్‌తోనే కాకుండా తన డ్యాన్స్‌తోను అలరిస్తున్నాడు. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో షారూఖ్‌ఖాన్ నటించిన పఠాన్ మూవీలోని సాంగ్‌కి డ్యాన్స్‌చేసిన కోహ్లీ ఇండోర్‌వ్యేదికగా మూడో టెస్టులోను స్టెప్పులు వేస్తూ కనిపించాడు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన భారత్ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 109 పరుగులకే ఆలౌట్ అయింది. అదికూడా కేవలం 33.2 ఓవర్లలోనే టీమిండియా కుప్పకూలింది. 52 బంతులాడిని కోహ్లీ రెండుఫోర్లతో 22పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ఆడిన ఆసీస్‌జట్టు 12పరుగులవద్దే ట్రావిస్ హెడ్ వికెట్‌నష్టపోయింది. తర్వాత 108వరకూ రెండో వికెట్ ఇవ్వలేదు. దాదాపు 32 ఓవర్లు వికెట్‌పడకపోవడంతో కెప్టెన్ రోహిత్ బౌలర్లను పదేపదే మారుస్తూ ఫీల్డింగ్‌లోనూ మార్పులుచేసాడు. కానీ ఫలితం రాకపోవడంతో అసహనంతో ఉన్నాడు. అదేసమయంలో స్లిప్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న కోహ్లీ సరదాగా డ్యాన్స్‌చేస్తూ కనిపించాడు. అదికూడా పాటపాడుకుంటూ స్టెప్‌లు వేసాడు.

## మూడో టెస్టులో రాహుల్ ఔట్!




ఇండోర్: అందరూ ఊహించినట్లే జరిగింది. ఫామ్ లేమితో ఇబ్బందులు పడుతున్న టీమిండియా వైస్‌కెప్టెన్ రాహుల్‌ను మూడో టెస్ట్‌కు తప్పించారు. ఆతని స్థానంలో ఓపెనర్‌గా శుభ్‌మన్‌గిల్‌కు చోటిచ్చారు. దీనితోనెట్టింట మీమ్స్ సందడిపోరిగింది. హమ్మయ్య వెంకటేశ్‌ప్రసాద్ ఇక హ్యాపీ అంటూ నెటిజన్లు వ్యాఖ్యలుపోస్టుచేస్తున్నారు. ఆస్ట్రేలియాతో తొలి రెండు టెస్టులు ఆడిన రాహుల్ మూడు ఇన్నింగ్స్‌లో కేవలం 27,17,ఒక్కటి చొప్పున పరుగులుచేసాడు. దీనితో తుదిజట్టునుంచి తప్పించాలన్న డిమాండ్లు బలవంగా వచ్చాయి. ముఖ్యంగా మాజీ పేసర్ వెంకటేశ్ జట్టు యాజమాన్యంపై తీవ్రస్థాయిలోనే విమర్శలు చేసాడు. ఎందరో ఆటగాళ్లు జట్టులోస్తానంకోసం ఎదురుచూస్తుంటే కెఎల్‌రాహుల్‌కు పదేపదే అవకాశాలు ఇవ్వడాన్ని ఆయన తప్పుపట్టారు. గణాంకాలను సైతం బయటపెట్టారు. ఆకాశ్‌చోప్రా వంటి మాజీ ఆటగాళ్లు మాత్రం రాహుల్‌కు అండగానిలిచారు. కెఎల్‌రాహుల్‌ఙు తప్పించారని తెలియగానే నెట్టింట మీమ్స్ వెల్లువెత్తాయి.



## మహిళాప్రీమియర్‌లో ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్

ముంబయి: మహిళా ప్రీమియర్‌లీగ్‌ప్రారంభం సీజన్ నేపథ్యంలోముంబయి ఇండియన్స్ తమ కెప్టెన్‌పేరును ప్రకటించింది. టీమిండియా సారథి హర్మన్‌ప్రీత్‌కౌర్‌కు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు తెలిపింది. హర్మన్‌ప్రీత్ భారత మహిళాక్రికెట్‌జట్టులో కీలక సభ్యురాలిగా ఉండి మిథాలీరాజ్ తర్వాత కెప్టెన్సీ పగ్గాలు అందుకుంది. ఇటీవల ముగిసిన ఐసిసి మహిళా టి20 టోర్నీలో జట్టును సెమీస్‌వరకూ చేర్చింది. అదేవిధంగా అంతర్జాతీయ క్రికెట్‌లో 150 టి20లు ఆడిన తొలి మహిళాక్రికెటర్ కౌర్‌కావడం గమనార్హం. 20ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన హర్మన్‌ప్రీత్ సుమారు దశాబ్దకాలంగా అన్ని ఫార్మాట్లలోనూ జట్టుకు వెన్నెముకగా నిలిచింది. ఆమె అందించినసేవలకు గాను అర్జున అవార్డు లభించింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీలో అడుగుపెట్టిన హర్మన్ ప్రపంచ మహిళా లీగ్‌లో కెప్టెన్‌గా కొత్త ఇన్నింగ్స్‌లోకి వచ్చింది. ముంబయి ఇండియన్స్ వమిళా జట్టు హెడ్‌కోచ్‌గా ఉన్న చార్లెట్ ఎడ్వర్డ్‌తోపలు మ్యాచ్‌ల్లో తలపడిన హర్మన్ మెంటార్ ఝులన్‌గోస్వామి ఉన్న జట్టుకు సారథ్యం వహించడం విశేషం. ఇక ఐపిఎల్‌లో ముంబై ఇండియన్స్ జైత్రయాత్రగురించి ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. రోహిత్‌కెప్టెన్సీలో ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచింది. ఇపుడు ముంబయి ఇండియన్స్ మహిలా కోచ్‌గా చార్లెట్ ఎడ్వర్డ్ అయితే బౌలింగ్‌కోచ్ మెంటార్‌గా ఝులన్‌గోస్వామి, బ్యాటింగ్‌కోచ్ దేవికా పల్షికార్, ఫీల్డింగ్‌కోచ్ లిడియా గ్రీన్‌వేలు ఉన్నారు. ముంబయి ఇండియన్స్ జట్టులో హర్మన్‌ప్రీత్‌తోపాటు నాట్ సీవర్‌బ్రంట్, అమేలియా కెర్, పూజావస్త్రాకర్, యాస్తికా భాటియా, హీథర్‌గ్రామం, ఇసాబెల్లె వాంగ్, ఆమంజోత్‌కౌర్ ధారా గుజ్జర్ సైకా ఇషాక్ హేలీ మాథ్యూస్, క్లోట్రియాన్, హుమైరా కాజీ, ప్రియాంక బాలా, సోనమ్ యాదవ్, నీలం బిస్త్, జింటిమణి కలితలున్నారు.

## వాణిజ్యం

# యాక్సిస్ బ్యాంకులో సిటీ బ్యాంకు విలీనం

ముంబై, మార్చి 1: భారత్‌లో ప్రముఖ బ్యాంకింగ్ దిగ్గజం సిటీ గ్రూప్ సేవలకు గుడ్‌బై చెప్పింది. తన బ్యాంకును యాక్సిస్ బ్యాంకులో విలీనం చేస్తున్నట్లు ప్రకటించింది. దీంతో 120 యేళ్లుగా బ్యాంకింగ్ సేవలందిస్తున్న సిటీ బ్యాంకు ఇక పాత జ్ఞాపకంగా మిగిలిపోనుంది.

తాజాగా నెలకొన్న ప్రపంచ పరిస్థితులతో పాటు ఇతర కారణాల వల్ల బ్యాంకు సేవల్ని నిలిపివేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రకటనతో సిటీ బ్యాంకు అకౌంట్ల కార్యకలాపాలు యాక్సిస్‌బ్యాంకులో కొనసాగనున్నాయి. భారత్‌లో నమ్మకం నుంచే మొదలయ్యే బ్యాంకింగ్ బిజినెస్‌లో తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు అనేక దేశ, విదేశీ బ్యాంకులు పోటీపడ్డాయి. వాటిలో అమెరికాకు చెందిన ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజం సిటీగ్రూప్‌కు చెందిన సిటీబ్యాంకు ఒకటి. సిటీబ్యాంకు సేవల్నిఅందించేందుకు 1902లో కోల్‌కతాలోని కనక్ బిల్డింగ్ ఆఫీస్‌లో తన మొదటి బ్యాంకును ఏర్పాటు చేసింది. అప్పటి నుంచి నిర్విరామంగా కార్యకలాపాలు కొనసాగిస్తూనేఉంది. అలా 120యేళ్లుగా సేవలందిస్తున్న సిటీ బ్యాంకు గత యేడాది భారత్‌లోని బ్యాంకింగ్, నాన్ బ్యాంకింగ్ సేవల నుంచి వైదొలగినట్లు

అధికారిక ప్రకటన చేసింది. సిటీబ్యాంకును యాక్సిస్‌బ్యాంకుకు అమ్ముతున్నట్లు తెలిపింది. బ్యాంకింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పులు, అవసరమైన భారీ పెట్టుబడుల విషయంలో విలీనానికి సిద్ధపడినట్లు సమాచారం. తాజాగా యాక్సిస్‌బ్యాంకులో కుదిరిన ఒప్పందంలో భాగంగా భారత్‌లో తన కార్యకలాపాలను సిటీ బ్యాంకు పూర్తిగా ఆపేసింది. ఒక నివేదిక ప్రకారం రూ.11,603 కోట్లకు యాక్సిస్ బ్యాంకు కొనుగోలు చేసింది. మార్చి 1 నుంచి ఇండియాలో బ్యాంకు సేవల నుంచి తప్పు కుంది. సిటిబ్యాంకు అకౌంట్ నంబర్లు, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డు నంబర్లు, చెక్ బుక్‌లు, ఐఎఫ్‌ఎస్‌సి కోడ్‌లలో ఎలాంటి మార్పు ఉండదు. ఎప్పటిలాగే కొనసాగుతాయి. సిటీ బ్యాంకు మొబైల్ యాప్, సిటీ బ్యాంకు ఆన్‌లైన్ బ్యాంకింగ్ సేవలు ఎప్పటిలాగే పనిచేస్తాయి. క్రెడిట్, డెబిట్ కార్డు రివార్డు పాయింట్లు కూడా ఎప్పటిలానే ఉంటాయి. సిటీ ఇండియా ద్వారా ఎవరైనా ఇన్సూరెన్స్‌పాలసీ తీసుకుని ఉంటే ఆ సేవలను ఇకపై యాక్సిస్ అందిస్తుంది. సిటీ బ్యాంకు వినియోగదారులు ఇకపై యాక్సిస్ బ్యాంకు ఎటిఎంలను వినియోగించు

కోవచ్చు. సిటీబ్యాంకు ఏటిఎంల్లో ఉన్న ఉచితలావాదేవీ పరిమితులు యాక్సిస్ బ్యాంకు ఎటిఎంల్లోనూ కొనసాగుతాయి. సిటీ బ్యాంకు ఎన్నారై డిపాజిట్లపై పాత వడ్డీ రేట్లే వర్తిసాయి. కొత్త డిపాజిట్లకు మాత్రం యాక్సిస్ బ్యాంకు వడ్డీ రేట్లు వర్తిస్తాయి.

## అదానీ షేర్ల ర్యాలీ

ముంబై, మార్చి 1: షార్ట్-సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అతలాకుతలమైన అదానీ గ్రూపునకు భారీ ఊరట లభించింది. బుధవారం నాటి మార్కెట్‌లో అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్ షేర్లు భారీగా పెరిగాయి. దీంతో అదానీ గ్రూప్ టర్నోవర్ ఏకంగా రూ.39వేల కోట్లు మేర పెరిగింది. అదానీకి చెందిన రెండో విలువైన స్టాక్ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్. ఇప్పటి వరకు మార్కెట్ కేపిటలైజేషన్‌లో రూ.4,277 కోట్లు జోడించింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు 10శాతం పెరిగి రూ.1,500 స్థాయికి చేరుకున్నాయి. వీటితోపాటు అదానీ గ్రీన్ ఎనర్జీ బుధవారం నాటి ట్రేడ్‌లో అదానీ గ్రూప్ మార్కెట్



విలువను రూ.39వేల కోట్ల నుంచి రూ.7.50 లక్షల కోట్ల మార్కుకు పెంచిన స్టాక్‌లలో ఉన్నాయి. బుధవారం ఉదయం ట్రేడింగ్ సమయానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరులన 10శాతం పెరిగింది. గత రెండు రోజుల్లో ఈ షేరు 29 శాతం పెరిగింది. అదానీ పోర్ట్స్ రూ.4,277 కోట్లు, అదానీ గ్రీన్ ఎనర్జీ రూ.3,841 కోట్లు, అదానీ పవర్, అదానీ విల్మార్, అంబుజా సిమెంట్స్ రూ.2-3 వేల కోట్లను గ్రూప్ మార్కెట్ విలువకు జోడించడం విశేషం. కాగా కంపెనీ అనుబంధ సంస్థ ముంద్రా అల్యూమినియం, ఒడిశాలోని కుట్రుమాలి బాక్సైట్ బ్లాక్ తవ్వకాలకు ప్రాధాన్య బిడ్డర్‌గా నిలిచింది. ఒడిషాలోని కలహండి, రాయగడ జిల్లాల్లో ఉన్న ఈ బ్లాక్‌లో మొత్తం 128 మిలియన్ టన్నుల భౌగోళిక వనరులు ఉన్నాయి. దీనికి సంబంధించిన ఒడిశా ప్రభుత్వం నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ పొందింది. మరోవైపు పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచేందుకు అదానీ గ్రూప్ సింగపూర్, హాంకాంగ్‌లలో ఫిక్స్‌డ్ ఇన్‌కం రోడ్‌షోను నిర్వహిస్తోంది. దీనికి తోడు అదానీ గ్రీన్ ఎనర్జీకి సంబంధించి 800 మిలియన్ల డాలర్లు రుణ సదుపాయాన్ని పొందనుందన్న నివేదికలు పాజిటివ్‌గా మారాయి.

## మళ్లీ పసిడి పరుగులు

ముంబై, మార్చి 1: అమెరికాలో ద్రవ్యోల్బణం పెరుగుతున్న కారణంగా మళ్లీ యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు పెరుగుతాయని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో గత రెండు వారాల్లో ఏకంగా 1400 రూపాయల మేర బంగారం ధర తగ్గింది. అయితే బుధవారం అంతర్జాతీయంగానూ, దేశీయంగానూ బంగారం ధర స్వల్పంగా పెరిగింది. ప్రస్తుతం స్పాట్ గోల్డ్ రేట్ ఔన్స్‌కు 1825 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఇదిలా ఉండగా, దేశీయ మార్కెట్లో బంగారం విషయానికి వస్తే బుధవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100, 24 క్యారెట్లు 10 గ్రాములకు రూ.100 మేర పెరిగింది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా నమోదైంది. అదేవిధంగా దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,600లుగా ఉండ గా, 24 క్యారెట్లు రూ.56,270గా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విజయవాడలో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్లు రూ.51,450గా ఉండగా, 24 క్యారెట్లు రూ.56,120గా ఉంది. బెంగళూరులో 10 గ్రాములు 22 క్యారెట్లకు రూ.51,500లుగా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాము లకు రూ.56,170గా ఉంది.



ఇక వెండి ధరలు కూడా కాస్త పెరిగాయి. బుధవారం వెండి ధర కిలోకి రూ.200 మేర పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.69,200లుగా ఉండగా, ఢిల్లీలో మాత్రం వెండి ధరల్లో ఎలాంటి మార్పు లేదు.

## నాలుగు నెలల కనిష్టానికి ఉత్పత్తి రంగం

న్యూఢిల్లీ, మార్చి 1: భారత తయారీ రంగ కార్యకలాపాలు ఈ యేడాది ఫిబ్రవరిలో నాలుగు నెలల కనిష్టానికి పడిపోయాయి. ముఖ్యంగా పెరుగుతున్న రుణ వ్యయం, తయారీలో ఇన్‌పుట్ ఖర్చులు మరింత పెరగడం, విదేశాల నుంచి కొత్త ఆర్డర్‌లు ఓ మోస్తరుగా మాత్రమే పెరగడంతో గత నెలలో ఐహెచ్‌ఎస్ మార్కెట్ ఇండియా మ్యాన్యుఫ్యాక్చరింగ్ పర్చేజింగ్ మేనేజర్స్ సూచి (పిఎంఐ) స్వల్పంగా 55.3 పాయింట్లుగా నమోదైంది. అంతకుముందు జనవరిలో పిఎంఐ సూచీ 55.4 పాయింట్లుగా నమోదైంది. ఇది వరుసగా 20వ నెలలో 50 మార్కు కంటే ఎక్కువగా నమోదైంది. సాధారణంగా పిఎంఐ సూచీ 50 పాయింట్ల కంటే ఎగువన ఉంటే వృద్ధిగానూ, దిగువన ఉంటే క్షీణతగానూ పరిగణిస్తారు. అయితే అధిక ద్రవ్యోల్బణం, దేశీయ డిమాండ్ మద్దతుతో తయారీ రంగం ఇంకా పటిష్టంగానే ఉంది. అంతకుముందు రోజు మంగళవారం భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి గణాంకాలను ప్రభుత్వం విడుదల చేసింది. అందులో జిడిపి వృద్ధి రేటు 4.4 శాతానికి పరిమితమైంది. సమీక్షించిన కాలానికి తయారీ రంగం ఎగుమతుల్లో బలహీనత కారణంగా 1.1 శాతం క్షీణించింది. కంపెనీలు డిమాండ్ పెరుగుదలపై సానుకూలంగా ఉన్నాఇయ. ముఖ్యంగా విదేశీ కొత్త ఆర్డర్లు పాక్షికంగా మాత్రమే పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ మార్కెట్ కొత్త వ్యాపార వృద్ధి కీలకం కానుందని ఎస్‌అండ్‌పి గ్లోబల్ మార్కెట్ ఇంటిలిజెన్స్ ఎకనమిక్స్ అసోసియేట్ డైరెక్టర్ పొలియన డి లిమా పేర్కొన్నారు.

## ట్విట్టర్‌కు పోటీగా బ్లూ స్కై

వాషింగ్టన్, మార్చి 1: ట్విట్టర్ వ్యవస్థాపకుడు జాక్ డోర్సే దానికి పోటీగా మరో సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ 'బ్లూ స్కై'ని తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్లూ స్కై యాప్‌ను ఇప్పటికే ఆపిల్ ఐఒఎస్‌పై పరీక్షిస్తున్నారు. ఆపిల్ యాప్ స్టోర్‌లో బ్లూ స్కైని గుర్తించొచ్చు. గతేడాది ట్విట్టర్‌లో తన వాటాలను టెస్లా అధినేత ఎలాన్‌మస్క్‌కు విక్రయించేసిన జాక్ డోర్సే అప్పటి నుంచి బ్లూ స్కై అభివృద్ధిపై దృష్టిపెట్టారు. ట్విట్టర్ మాదిరే దీనికీ బ్లూ రంగు అద్దారు జాక్ డోర్సేజ. ఇది కూడా మైక్రో బ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ కావడం గమనించాలి. యాప్ స్టోర్‌లో ఉన్నప్పటికీ, ఇన్విటేషన్ ఉన్నవారే దీన్ని ఇన్‌స్టాల్ చేసుకుని వాడుకోవడానికి వీలుంటుంది. బీటా టెస్ట్ తర్వాత బ్లూ స్కై త్వరలోనే అందరికీ అందుబాటులోకి రానుంది. డీసెంట్రలైజ్డ్ సోషల్ మీడియా ప్రోటోకాల్‌గా దీన్ని డిజైన్ చేశారు. ఫిబ్రవరి 17న యాప్ స్టోర్‌లోకి వచ్చిన బ్లూ స్కై యాప్‌ను 2వేల మంది ఇన్ స్టాల్ చేసుకుని పరీక్షిస్తున్నట్లు తెలిసింది.




## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబై, మార్చి 1: ఎనిమిది రోజుల వరుస నష్టాల నుంచి స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయమే సానుకూలంగా ట్రేడింగ్‌ను ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. టిసిఎస్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంకు, ఎస్‌బిఐ వంటి దిగ్గజ షేర్ల సూచీల లాభాలకు దోహదం చేశాయి. బ్యాంకింగ్, మెటల్ రంగాల షేర్లలో వచ్చిన కొనుగోళ్ల మద్దతు కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. చివరికి సెన్సెక్స్ 448.96 పాయింట్లు లాభపడి 59,411.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 146.95 పాయింట్లు పెరిగి 17,450.90 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మాత్రమే నష్టపోయాయి. ఎస్‌బిఐ, యాక్సిస్‌బ్యాంకు, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, మారుతి సుజుకి, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, విప్రో వంటి షేర్లు అత్యధికంగా లాభపడ్డాయి. తమ కంపెనీలో ఏడు రోజుల పాటు కొనసాగిన ఆదాయపన్ను విభాగ సోదాల్లో అధికారులు ఎలాంటి అవకతవకల్ని గుర్తించలేకపోయారని ప్యాకేజింగ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ యుఫ్లెక్స్ ప్రకటించింది. దీంతో సంస్థషేర్లు బుధవారం 7.96శాతం పెరిగి రూ.408.80 వద్ద నిలిచింది. సిటీ బ్యాంకుతో కుదిరిన డీల్ ముగిసిన నేపథ్యంలో యాక్సిస్ బ్యాంకు షేరు 2.40శాతం పెరిగి రూ.864.40 వద్ద నిలిచింది.




## ఆర్‌బిఐ వడ్డీరేట్లు మరింత పెంపు

### ఇండియా రేటింగ్స్ అంచనా

న్యూఢిల్లీ, మార్చి 1: ఇప్పటికే ఆర్‌బిఐ రెపోరేటును విపరీతంగా పెంచింది. దీంతో మార్కెట్లో లిక్విడిటీ తగ్గింది. అయితే ఇక రేట్ల తగ్గింపు చివరి అంకానికి చేరుకుంటుందని అందరూ అభిప్రాయపడుతున్నారు. అయితే ఈ ఆశలను అడియాశలు చేసే వార్త మార్కెట్లో చక్కర్లు కొడుతోంది. ఈ యేడాది ఫిబ్రవరిలో రికార్డు స్థాయికి వేడి చేరుకుంది. ఎండాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు, వేడి గాలులు భారీగా పెరగడం కారణంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మరిన్ని రేట్లపెంపుకు వెళ్లవచ్చని తెలుస్తోంది. ఈ విషయంపై దేశీయ రేటింగ్ ఏజెన్సీ హెచ్చరికలు జారీచేసింది. గడచిన 122 సంవత్సరాల్లో ఈ వేసవి అత్యంత వేడిగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అధిక ఉష్ణోగ్రతలు గోధుమ ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయని రేటింగ్ ఏజెన్సీ పేర్కొంది. గోధుమ ధరల పెరుగుదల డిసెంబర్, జనవరిలలో రిటైల్ ద్రవ్యోల్బణంలో పదవ వంతుకుపైగా కారణంగా నిలిచింది. ద్రవ్యోల్బణం లెక్కించే బాస్కెట్లో ఈ ధరల భారం పెరగడం కారణంగా రెపో రేటును ఆర్‌బిఐ పెంచవచ్చని రేటింగ్ సంస్థ హెచ్చరించింది. 2023లో తొలి ఎంపిసి సమావేశంలో రిజర్వ్ బ్యాంకు రేట్ల దూకుడు తగ్గించి కేవలం 0.25 శాతం రెపో రేటును పెంచింది. దీంతో రెపో రేటు 6.50 శాతానికి చేరుకుంది. ఇప్పుడు రేటింగ్ సంస్థ అందించిన వివరాలను చూస్తుంటే రానున్న సమావేశంలో పెంపు కొనసాగవచ్చని ఇండియా రేటింగ్ సంస్థ తెలిపింది. గోధుమలు, కూరగాయలు, పాల ధరలు పెరగడం ద్రవ్యోల్బణం పెరుగుదలకు దోహదపడనున్నట్లు అంచనా వేసింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.